11. 3. 2026

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

బుధవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 274 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి

2



# యుద్ధంతో చమురు, గ్యాస్ కొరత




- ఢిల్లీ, ముంబై, బెంగళూరులో మరింత తీవ్రతరం
- తెలంగాణలోనూ బంద్ దిశగా హోటళ్ళు
- సంక్షోభంలో మూతపడుతున్న హోటల్ ఇండస్ట్రీ

**న్యూఢిల్లీ,మార్చి10( వెలుతురు):** ఇరాన్-అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధ పరిణామాలను ప్రస్తుతం ప్రపంచం మొత్తం అనుభవిస్తోంది. దీని విస్తృత ప్రభావం ఇప్పటికే చాలా చోట్ల కనిపిస్తోంది. భారత్‌లో పెట్రోలియం, గ్యాస్ పరిస్థితి బాగానే ఉందని ప్రభుత్వం చెబుతోంది, కానీ వాణిజ్య

## వాణిజ్య సిలిండర్ సరఫరాకు అంతరాయం

## దేశవ్యాప్తంగా ఆగిపోయిన గ్యాస్ సరఫరా..

సిలిండర్లు అందుబాటులో లేకపోవడం , గృహ సిలిండర్లపై తప్పనిసరి 25 రోజుల వారంటీ కారణంగా ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. దీనిని సైడ్ ఎఫెక్ట్ లేదా పుకారు అని పిలిచినా, గ్యాస్ సిలిండర్ గిడ్డంగుల వెలుపల ఇప్పుడు ప్రజల పొడవైన క్యూలు కనిపిస్తున్నాయి. రాజధాని బెంగళూరు వాణిజ్య గ్యాస్ సిలిండర్ల కొరతను ఎదుర్కొంటోంది. నగరంలోని ఆహార పరిశ్రమతో పాటు, రోజూ బయట భోజనం చేసే వారు కూడా తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. బెంగళూరు హోటల్స్ అసోసియేషన్ నగరం అంతటా హోటళ్ళు రేపటి నుంచి మూసివేస్తున్నట్టు ప్రకటించింది. సిలిండర్లు ప్రస్తుతం స్టాక్‌లో ఉన్నందున కొన్ని హోటళ్ళు ఈరోజు తెరిచి ఉన్నాయి. స్టాక్ అయిపోయిన తర్వాత, గ్యాస్ సరఫరా లేకపోవడం వల్ల హోటళ్ళు మూసివేస్తున్నారు. చాలా ప్రధాన హోటళ్లలో కొన్ని గంటల సరఫరా మాత్రమే మిగిలి ఉంది. రాబోయే మూడు రోజులు గ్యాస్ కొరత కొనసాగితే, ముంబైలోని 50% హోటళ్ళు మూతపడే అవకాశం ఉందని



## బాసర నుంచి భద్రాచలం వరకు ఒక సర్క్యూట్ గా దేవాలయాల అభివృద్ధికి ప్రణాళికలు



**హైదరాబాద్ వెలుతురు మార్చి 10:** వచ్చే ఏడాది జరుగనున్న గోదావరి పుష్కరాల నేపధ్యంలో బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న అన్ని ప్రధాన ఆలయాలు, పురాతన ఆలయాలను అభివృద్ధి చేసేలా ప్రణాళికలు తయారు చేయాలని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. మంత్రి శ్రీధర్ బాబు అధ్యక్షతన మంగళవారం సచివాలయంలో జరిగిన గోదావరి పుష్కరాల కేబినెట్ సబ్ కమిటీ సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల అభివృద్ధికి సమగ్ర రోడ్ల అనుసంధానం కల్పించే విధంగా ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు.



## హైదరాబాద్ చేరుకున్న కొత్త గవర్నర్

- శివప్రతాప్ శుక్లాను స్వాగతించిన సిఎం

**హైదరాబాద్,మార్చి10 వెలుతురు:** తెలంగాణకు కొత్తగా నియమితులైన నూతన గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మంగళవారం ఉదయం శంషాబాద్ ఎయిర్ పోర్ట్ చేరుకున్నారు. ఎయిర్‌పోర్టుకు చేరుకున్న సిఎం రేవంత్ తదితరులున గవర్నర్‌కు స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు గవర్నర్‌కు స్వాగతం పలికి వారిలో ఉన్నారు. అనంతరం గవర్నర్ నేరుగా లోక్‌భవన్ చేరుకున్నారు.

# పారదర్శక సేవలే లక్ష్యం

- భూముల రీ-సర్వే కోసం ఆధునిక 'రోవర్ల' కొనుగోలు
- సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో బడ్జెట్ సన్నాహక సమావేశం





**హైదరాబాద్ వెలుతురు మార్చి 10:** రాష్ట్రంలో భూ లావాదేవీలను మరింత పారదర్శకంగా నిర్వహించి, ప్రజలకు ముఖ్యంగా రైతులకు అత్యుత్తమ సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన 2026-27 బడ్జెట్ సన్నాహక సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖలకు సంబంధించిన బడ్జెట్ ప్రతిపాదనలను సమర్పిస్తూ మంత్రి పలు కీలక అంశాలను వెల్లడించారు: భూ సమస్యల పరిష్కారంలో జాప్యాన్ని నివారించడానికి రెవెన్యూ, స్టాంప్స్ & రిజిస్ట్రేషన్, సర్వే విభాగాలను ఒకే గొడుగు కిందకు తీసుకువస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇందుకోసం ఒక ప్రత్యేక పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు వివరించారు.



## నూతన గవర్నర్ కు ఘన స్వాగతం పలికిన ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాలరావు

**హైదరాబాద్ వెలుతురు మార్చి 10:** హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో తెలంగాణ నూతన గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల కి ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి , మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారితో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు ఆత్మీయంగా స్వాగతం పలికారు.



## పర్యాటక అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

- పర్యాటక ప్రాంతాలకు ప్రచారం కల్పించాలి
- ప్రముఖ పర్యాటక ప్రాంతాలకు వెళ్లే దారుల్లో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి
- పర్యాటక శాఖ బస్సులను నిరుపయోగంగా ఉంచరాదు
- స్పెషల్ ప్యాకేజీలు, ప్రత్యామ్నాయ రూట్ల ద్వారా ఆదాయాన్ని పెంచాలి
- రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలి
- పర్యాటక కేంద్రాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలి
- పర్యాటక శాఖ సమీక్షలో మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, వెలుతురు మార్చి 10:** తెలంగాణ పర్యాటక రంగాన్ని దేశంలోనే మేటిగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. మంగళవారం హిమాయత్ నగర్ లోని తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ (టీజీటీడీసీ) కార్యాలయంలో సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ క్రాంతి వల్లూరి,ఇతర ఉన్నతాధికారులతో ఆయన సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల, పర్యాటక ఆస్తుల వినియోగం, ప్రాచుర్యం, ప్రచారం, ఆదాయ మార్గాలు, హరిత హోటళ్ల నిర్వహణ, పెండింగ్ పనులపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రధాన పర్యాటక ప్రాంతాలలో సూచిక



## త్వరలోనే ఇరాన్‌తో యుద్ధం ముగింపు

- పుతిన్‌తో గంటసేపు ఫోన్లో మాట్లాడిన ట్రంప్
- కీలక అంశాలపై చర్చించిన ట్రంప్, పుతిన్
- ఇరాన్ పూర్తిగా ఓడిపోయే వరకు కొనసాగుతోంది
- యుద్ధం ముగింపుపై ట్రంప్ విరుద్ధ ప్రకటన
- అమెరికా అన్నివిధాలా గెలిచిందని వెల్లడి
- ఇరాన్ పెద్ద తప్పు చేసిందని ట్రంప్ వ్యాఖ్యలు

2



## 13న పిఎం కిసాన్ నిధులు విడుల


- అసోం వేదికగా ప్రధాని పంపిణీ

**న్యూఢిల్లీ,మార్చి10 వెలుతురు:** దేశంలోని కోట్లాది మంది అన్నదాతలకు కేంద్ర ప్రభుత్వం చెప్పింది. పీఎం కిసాన్‌కు సంబంధించిన 22వ విడత నిధులు.. రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి. దేశ వ్యాప్తంగా రూ. 9. 32 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ. 2000 వేల చొప్పున జమ కానున్నాయి. రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కేంద్రం అమలు చేస్తున్న పీఎం కిసాన్ నిధులు మార్చి 13న

## తెలుగు వైభవం ఉట్టిపడేలా అమరావతి

- క్రీడలు, పర్యాటకానికి పెద్దపీట వేసేలా ప్రణాళికలు
- వివిధ సంస్థలకు భూ కేటాయింపులు
- సీఆర్‌డీఏ అథారిటీ 59వ సమావేశంలో చంద్రబాబు

**అమరావతి,మార్చి10 వెలుతురు:** తెలుగు వైభవం చాటేలా అమరావతి అభివృద్ధి జరగాలని సీఎం చంద్రబాబు అన్నారు. సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టులపై దృష్టి సారించాలన్నారు. క్రీడలు, పర్యాటకానికి పెద్దపీట వేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో సీఆర్‌డీఏ అథారిటీ 59వ



## లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లపై అవిశ్వాసం

- జగదంబికా పాల్ ప్రత్యేక స్పీకర్‌గా విధులు
- చర్చను ప్రారంభించిన కాంగ్రెస్ ఎంపి జావెద్
- విపక్ష నేతను అవమానిస్తూ మాట్లాడేందుకు నిరాకరించారని ఆరోపణ
- కాంగ్రెస్ సంప్రదాయాలు పాటించడం లేదన్న కిరణ్ రిజిజు
- నెహ్రూను తిట్టేవారు ఆయనను జపిస్తున్నారంటూ ప్రియాంక ఎదురుదాడి

## రంగానాయక్ సాగర్‌పై ఎందుకీ తాత్సారం

- ఆందోళన చేస్తున్న రైతుల అరెస్ట్ దుర్మార్గం
- మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్

**హైదరాబాద్,మార్చి10 వెలుతురు:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో రంగనాయక్ సాగర్ కెనాల్ పనులు పూర్తి చేయాలంటూ నిరసనకు దిగిన రైతులను అరెస్ట్ చేయడాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ ఖండించారు. సమస్యలపై ఆందోళన చేస్తే అరెస్ట్ చేస్తారా అని ప్రశ్నించారు. ఇదేనా ప్రజాప్రభుత్వం తీరు అంటూ విమర్శలు



## రంగానాయక్ సాగర్‌పై ఎందుకీ తాత్సారం

గుప్పించారు. మంగళవారం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని రైతులు నిరసన చేస్తే వారిని అరెస్ట్ చేస్తారా అంటూ మండిపడ్డారు. రంగనాయక్ సాగర్ నుంచి పెద్దలింగాపూర్, తంగళ్లపల్లి మండలానికి నీళ్లిచ్చే కాలువ పనులను ఎందుకు పూర్తి చేయడం లేదని కేంద్రమంత్రి ప్రశ్నించారు. రూ.3 కోట్ల నిధులు విడుదలయ్యాయని స్థానిక ఎమ్మెల్యే ప్రకటించి ఏడాది దాటినా పనులు ఎందుకు ప్రారంభించలేదని అడిగారు. కాలువ పనులు పూర్తి చేసి ఉంటే 9,500 ఎకరాలకు సాగునీరు అందేదని ఆయన స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నన్నాళ్లు రంగనాయక్ సాగర్ ద్వారా సిరిసిల్ల జిల్లాకు నీరివ్వని కేటీఆర్ రైతు ద్రోహి అని బండి సంజయ్ ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకుల వైఫల్యాల వల్ల రైతులు వరుసగా పంటలు నష్టపోతున్నారని కేంద్రమంత్రి అన్నారు. తక్షణమే పనులు ప్రారంభించకపోతే ఆయా ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. న్యాయం చేయాలని అడిగిన రైతులను అరెస్ట్ చేయడం అన్యాయమన్నారు. రైతులకు సంఘీభావం తెలిపిన బీజేపీ జిల్లా అధ్యక్షులు గోపీ సహా పార్టీ నాయకులను స్టేషన్‌కు తరలించడం అక్రమమని కేంద్రమంత్రి తీవ్రంగా మండిపడ్డారు. రైతులపై కేసులు నమోదు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. తక్షణమే రైతులను, బీజేపీ నేతలను బేషరతుగా విడుదల చేయాలన్నారు. రంగనాయక్ సాగర్ 11వ ప్యాకేజీ నుంచి ఎల్ఎం 4, ఎల్ఎం 6 ద్వారా కాలువ పనులను పూర్తి చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు.

## 13న పిఎం కిసాన్ నిధులు విడుల

విడుదల కానున్నాయి. ఈ పథకం కింద 22వ విడత నిధులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విడుదల చేయనున్నారు. దేశవ్యాప్తంగా 9.32 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.2 వేల చొప్పున జమ కానున్నాయి. ప్రధాని మోదీ.. అస్సాంలోని గువాహటి వేదికగా నిర్వహించే కార్యక్రమంలో పీఎం కిసాన్ నిధులను విడుదల చేయనున్నట్లు కేంద్ర వ్యవసాయశాఖ ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. పీఎం-కిసాన్ పథకాన్ని 2019లో మోదీ సర్కారు ప్రారంభించింది. ఏటా మూడు దఫాలుగా రూ.2 వేలు చొప్పున మొత్తం రూ.6 వేలు రైతుల ఖాతాల్లో వేస్తారు. ఈ దఫా కోసం మొత్తం రూ.19 వేల కోట్ల నిధులను కేటాయించారు. అస్సాంలోని గువాహటి వేదికగా నిర్వహించే కార్యక్రమంలో పీఎం-కిసాన్ నిధులను విడుదల చేయనున్నట్లు వ్యవసాయశాఖ ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. గత ఏడాది నవంబర్ 19వ తేదీన 21వ విడత పీఎం-కిసాన్ నిధులు విడుదల చేశారు. ఈ పథకం ద్వారా దేశంలో పదకొండు కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరనుంది. ఇప్పటి వరకు 21 విడతల్లో రూ.4 లక్షల కోట్లకు పైగా అన్నదాతలకు ఈ నిధులు అందించబడ్డాయి. కాగా, ఏపీ ప్రభుత్వం ఇదే సమయంలో పీఎం-కిసాన్‌తో కలిపి అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేస్తున్న విషయం తెలిసిందే.

## తెలుగు వైభవం ఉట్టిపడేలా అమరావతి

సమావేశం జరిగింది. భూ కేటాయింపులు సహా వివిధ ప్రతిపాదనలకు సీఆర్‌డీఏ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. పెట్టుబడులు పెట్టేందుకు వచ్చే సంస్థలతో నిరంతరం సంప్రదింపులు జరపాలన్నారు. మరోవైపు సీబీఎస్ఈ కార్యాలయ నిర్మాణానికి 80 సెంట్ల భూమి కేటాయింపునకు సీఆర్‌డీఏ ఆమోదం తెలిపింది. తుళ్లూరు ఎడ్యుకేషనల్ సొసైటీకి 3 ఎకరాలు, పంచాయతీరాజ్ విభాగంలోని ఏపీఎస్ఐఆర్‌డీకి 5 ఎకరాల భూ కేటాయింపునకు అనుమతిచ్చింది. సచివాలయం, హెచ్‌వోడీ టవర్ల పనులకు రూ.2,316 కోట్లకు పాలనా అనుమతులిచ్చింది. రూ.119 కోట్లతో తెలుగు కల్చరల్ సెంటర్ నిర్మాణానికి సీఆర్‌డీఏ ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులు, జీవోఎంల నిర్ణయాలు, సచివాలయం, హెచ్‌ఓడీ భవనాల్లో మౌలిక సదుపాయాల కల్పన వంటి ముఖ్య అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సమావేశంలో ఈపీసీ పద్ధతిలో తెలుగు కల్చరల్ సెంటర్ ఏర్పాటు చేయడంపై సమీక్ష జరిగింది. అలాగే రాజధాని పరిధిలో కన్వెన్షన్ సెంటర్ నిర్మాణంపై కూడా వివరంగా చర్చించారు. వివిధ సమావేశాలు, కార్యక్రమాలు నిర్వహించుకునేలా కన్వెన్షన్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈ సమావేశంలో పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, సీఎస్ సాయి ప్రసాద్‌తో పాటు పట్టణాభివృద్ధి, సీఆర్డీఏ, ఏపీడీసీఎల్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి

**హైదరాబాద్ వెలుతురు మార్చి 10:**

తాజాగా రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైన శ్రీ వేం నరేందర్ రెడ్డి మంగళవారం రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార & పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సేవలో ఆయనకు ఉన్న అనుభవం, నిబద్ధత మరియు అంకితభావం తెలంగాణ గళాన్ని దేశ రాజధానిలో బలంగా వినిపించడానికి ఎంతో దోహదపడతాయని మంత్రి ఆకాంక్షించారు. రాజ్యసభలో ఆయన పార్లమెంటరీ ప్రస్థానం విజయవంతంగా సాగుతూ, ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

## పారదర్శక సేవలే లక్ష్యం

పాత పద్ధతులకు స్వస్తి చెప్పి, అత్యాధునిక 'రోవర్' పరికరాలతో భూముల సర్వే నిర్వహించనున్నట్లు మంత్రి ప్రకటించారు. ఇప్పటికే మండలానికి ఒకటి చొప్పున 460 రోవర్లను కొనుగోలు చేశామని తెలిపారు. వచ్చే బడ్జెట్‌లో మరో 400 రోవర్ల కొనుగోలుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. రాష్ట్రంలో నక్షా (మ్యాప్) లేని 373 గ్రామాల్లో త్వరలోనే రీ-సర్వే చేపట్టబోతున్నామని, ఇందుకు సంబంధించి 2026-27 బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించాలని ఉప ముఖ్యమంత్రిని కోరారు. ప్రస్తుతం అద్దె భవనాల్లో కొనసాగుతున్న ఆర్డీవో (RDO), తహశీల్దార్ కార్యాలయాలకు శాశ్వత ప్రభుత్వ భవనాలను నిర్మించనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రజా పరిపాలన సౌలభ్యం కోసం వీటికి అవసరమైన బడ్జెట్ కేటాయింపులు జరపాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో రెవెన్యూ మరియు ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు పాల్గొని శాఖల వారీగా నిధుల అవసరాలపై చర్చించారు.

### బాసర నుంచి భద్రాచలం వరకు ఒక సర్క్యూట్ గా
## దేవాలయాల అభివృద్ధికి ప్రణాళికలు

రాష్ట్రంలో ఉన్న ప్రముఖ దేవాలయాలను ప్రధాన రహదారులతో అనుసంధానం చేసే విధంగా ఒక సమగ్ర మాస్టర్ ప్లాన్ రూపొందించాలని మంత్రి పేర్కొన్నారు. అవసరమైన చోట రోడ్ల నిర్మాణం, అభివృద్ధి కోసం ఎంత మేర నిధులు అవసరమో ఆర్థిక పరమైన అంశాలను కూడా పరిగణనలోకి తీసుకొని ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. బాసర, భద్రాచలం, కొండగట్టు ఆంజనేయ స్వామి దేవాలయం వంటి ప్రసిద్ధ క్షేత్రాలే కాకుండా మధ్యలో ఉన్న ఇతర ప్రముఖ దేవాలయాలకు కూడా సౌకర్యవంతమైన రోడ్ల కనెక్టివిటీ కల్పించాలనే ఉద్దేశంతో ఈ ప్రణాళిక రూపొందించాలని మంత్రి తెలిపారు. ప్రధాన రహదారులతో దేవాలయాలను అనుసంధానం చేస్తూ ఒకేసారి సమగ్ర ప్రణాళిక అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. బాసర దేవాలయానికి ఇప్పటికే మాస్టర్ ప్లాన్ ఆమోదం ఉన్నందున, భద్రాచలం దేవస్థానం మాస్టర్ ప్లాన్ ను కూడా ఈ కమిటీలో చర్చించి ముఖ్యమంత్రి గారి ఆమోదం తీసుకోవాలని అన్నారు.

## మిలియన్ మార్చ్‌కు 15 ఏళ్లు

- ఉద్యమ ప్రస్తానంలో కీలక ఘట్టం :కెటిఆర్ ట్వీట్

**హైదరాబాద్,మార్చి10 వెలుతురు:**

స్వరాష్ట్ర సాధన కోసం ట్యాంక్‌బండ్‌పై యావత్ తెలంగాణ ప్రజలు ఏకమై గర్జించి నేటికి 15 ఏళ్లు పూర్తయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గుర్తుచేశారు. స్వరాష్ట్ర సాధన కోసం నాడు ఉద్యమ ప్రస్థానం ఉవ్వెత్తున ఎగిసిందని, తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసిన కీలక ఘట్టాల్లో మిలియన్ మార్చ్ ఒకటని ఆయన పేర్కొన్నారు. 2011 మార్చి 10న మిలియన్ మార్చ్ సందర్భంగా నిర్బంధాలు, దిగ్బంధాలు, అడ్డంకులు, బ్యారికేడ్లు, ఇనుపకంచెలు ఇవేవీ తెలంగాణ ఉద్యమకారుల స్ఫూర్తిని దెబ్బతీయలేకపోయాయని కేటీఆర్ ఎక్స్ ఖాతాలో రాసుకొచ్చారు. లక్షల గొంతుకలు తెలంగాణ రాష్ట్రం కోసం ట్యాంక్‌బండ్‌పై నినదించిన అద్భుత పోరాట రూపానికి నేటితో 15 ఏళ్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు. తెలంగాణ అమరవీరులకు జోహార్లు, జై తెలంగాణ అంటూ తన పోస్టును ముగించారు. ఈ పోస్టుకు మిలియన్ మార్చి నాటి కొన్ని ఫొటోలను షేర్ చేశారు. కింది పోస్టులో ఆ ఫొటోలను మీరూ చూడవచ్చు..

## యుద్ధంతో చమురు, గ్యాస్ కొరత

హోటల్ నిర్వాహకులు చెబుతున్నారు. ముంబైలోని డోంగ్రి ప్రాంతంలోని అన్ని హోటళ్ళు మూసివేశారు. ఢిల్లీలోని ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలోని గిడ్డంగిలో ఖాళీ వాణిజ్య సిలిండర్లు పడి ఉన్నాయి. గత రెండు రోజులుగా వాణిజ్య సిలిండర్ల సరఫరా లేదు. వాణిజ్య సిలిండర్లు ప్రస్తుతం రావని పై వారికి సమాచారం ఇచ్చామని ఇన్‌ఛార్జ్, మేనేజర్ చెబుతున్నారు. "డొమస్టిక్ బుకింగ్‌లు మాత్రమే సరఫరా అవుతున్నాయి. హోటల్ యజమానులు వస్తున్నారు, కానీ వద్ద సిలిండర్లు లేవు. మేము ప్రతిరోజూ 60 నుంచి 70 వాణిజ్య సిలిండర్లను సరఫరా చేసేవాళ్ళం, కానీ గత రెండు రోజులుగా స్టాక్ లేదని మేనేజర్ చెబుతున్నారు. ఖాళీ వాణిజ్య సిలిండర్లు ఇక్కడ పడి ఉన్నాయి. నిండినవి రాకపోతే అవి ఇక్కడే ఖాళీగా పడి ఉంటాయి." గ్యాస్ కొరత లక్నోలో కూడా ఉంది. గ్యాస్ ఏజెన్సీల ముందు పెద్ద ఎత్తున జనం క్యూలు కడుతున్నారు, కానీ గ్యాస్ సరఫరాలు అందడం లేదు. కొత్త గ్యాస్ బుకింగ్‌లు ఇప్పుడు ఆగిపోయాయని ప్రజలు చెబుతున్నారు. కొంతమందికి ఒక నెల క్రితం గ్యాస్ బుకింగ్‌లు ఉన్నాయని, మరికొందరు రెండు నెలల క్రితం గ్యాస్ బుకింగ్‌లు చేశారని, ఇప్పుడు కొత్త గ్యాస్ బుకింగ్‌లు ణూాజ నంబర్‌ను చూపించడం లేదని చెబుతున్నారు. చండీగఢ్‌లోని ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ గిడ్డంగిలో పెద్ద సంఖ్యలో వాణిజ్య గ్యాస్ సిలిండర్లు కనిపిస్తున్నాయి. సిబ్బంది చెప్పిన వివరాలు చూస్తే, గత నాలుగు రోజులుగా వాణిజ్య సిలిండర్ల సరఫరా లేదు, దీని కారణంగా వస్తున్న సిలిండర్లను ఇక్కడ ఉంచున్నారు. ఉద్యోగి సోను ప్రకారం, హోటల్, రెస్టారెంట్ యజమానులు సిలిండర్ల గురించి అడుగుతున్నారు. కానీ మా దగ్గర సిలిండర్లు అందుబాటులో లేవు. అతని ప్రకారం, దేశీయ గ్యాస్ సరఫరా కూడా సగానికి తగ్గించారు. మధ్యప్రదేశ్‌లో కూడా వాణిజ్య గ్యాస్ సిలిండర్లను నిషేధించారు. రాజధాని భోపాల్‌లోని హోటళ్ల యజమానులు వాటిని పొందలేకపోతున్నారు. నిన్న సాయంత్రం నుంచి, భోపాల్‌లోని రెస్టారెంట్లు, హోటళ్లు, దుకాణాలకు సామాగ్రి అందలేదు. పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధ మేఘాలు భారతీయ వంటగదిపై, ముఖ్యంగా హోటల్ రంగంపై పెను ప్రభావాన్ని చూపుతున్నాయి. ఇరాన్ వివాదం కారణంగా అంతర్జాతీయ సరఫరా గొలుసు దెబ్బతినడంతో దేశవ్యాప్తంగా ఎల్‌పీజీ కొరత మొదలైంది. దేశవ్యాప్తంగా హోటల్స్ మూతపడుతున్నాయి. నిత్యం కస్టమర్లతో కిటకిటలాడే హోటల్స్ తయారీని పరిమితం చేసుకుంటున్నాయి. గ్యాస్ లేకపోవడంతో వంటలు చేయలేక, హోటల్ యాజమాన్యాలు తమ కస్టమర్లకు కేవలం కుర్మా, సాంబార్ వంటి ముందే సిద్ధం చేసిన పదార్థాలను మాత్రమే వడ్డిస్తున్నాయి. నేటికి ఎలాగోలా సర్దుబాటు చేశాం కానీ, రేపటి నుంచి గ్యాస్ లేకపోతే హోటల్ నడపడం అసాధ్యం అని హోటల్ యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది ఒక్క హోటల్ పరిస్థితి మాత్రమే కాదు దేశవ్యాప్తంగా వందలాది హోటళ్లు ఇదే కారణంతో మూతపడే దిశగా వెళ్తున్నాయి. గల్ఫ్ దేశాల నుండి రావాల్సిన గ్యాస్ నిలిచిపోవడంతో బల్క్ సరఫరాపై ఆధారపడే కమర్షియల్ హోటల్ రంగం కుప్పకూలుతోంది. భారతదేశం తన ఎల్‌పీజీ అవసరాలలో దాదాపు 40 నుంచి 45 శాతం వరకు దిగుమతులపైనే ఆధారపడుతోంది. ఇందులో సింహభాగం ఇరాన్, యూఏఈ, కతార్ వంటి దేశాల నుంచే వస్తుంది. హార్ముజ్ జలసంధిలో ఉద్రిక్తతల వల్ల సరఫరా నిలిచిపోవడంతో, కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల కోటాపై తీవ్రమైన ఆంక్షలు విధించారు. హోటల్ అసోసియేషన్లు వెల్లడిస్తున్న సమాచారం ప్రకారం, మెట్రో నగరాల్లోని చిన్న, మధ్యతరహా హోటళ్లు గ్యాస్ అందక సగానికి పైగా మెనూని తగ్గించేశాయి. మరికొన్ని చోట్ల కట్టెల పొయ్యిలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ సంక్షోభం కేవలం వంట గ్యాస్ కొరతకే పరిమితం కాకుండా, ధరల పెరుగుదలకు కూడా దారితీస్తోంది. అందుబాటులో ఉన్న కొద్దిపాటి గ్యాస్‌ను బ్లాక్ మార్కెట్‌లో భారీ ధరలకు విక్రయిస్తుండటంతో హోటల్ నిర్వాహకులపై ఆర్థిక భారం పెరుగుతోంది. ఇది చివరకు సామాన్యుడి కంచంపై ప్రభావం చూపుతోంది. హోటళ్లలో టిఫిన్, భోజనాల ధరలు ఇప్పటికే 20% వరకు పెరిగాయి. యుద్ధం గనుక సుదీర్ఘకాలం కొనసాగితే, విమానయాన, రవాణా రంగాల తర్వాత అత్యంత దెబ్బతినేది హోటల్, క్యాటరింగ్ రంగమేనని ఆర్థిక విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతానికి ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా గ్యాస్ నిల్వలను సమకూర్చుకునే ప్రయత్నం చేస్తున్నప్పటికీ, డిమాండ్‌కు సరిపడా సరఫరా లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. చెన్నై నుంచి ఢిల్లీ వరకు ప్రతి వీధిలోని హోటల్ యజమాని ఇప్పుడు యుద్ధం ఎప్పుడు ఆగుతుందా అని ఆకాశం వైపు చూస్తున్నారు.

గ్యాస్ సిలిండర్ రాక ఆగిపోతే, వేలమంది కార్మికుల ఉపాధి దెబ్బతినడమే కాకుండా, దేశీయ ఆహార రంగం సంక్షోభంలో కూరుకుపోయే ప్రమాదం ఉంది. తెలంగాణ రాష్ట్రంలో గ్యాస్ కొరతపై డిస్ట్రిబ్యూటర్ల అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి స్పందించారు. మన రాష్ట్రంలో ఇప్పటికిప్పుడు ఎల్పీజీ కొరత వచ్చే అవకాశం లేదని, పరిస్థితులు ఇలాగే కొనసాగితే ఇబ్బందులు ఎదురవకుండా మాత్రమే కేంద్రం అప్రమత్తమైందని తెలిపారు. గృహ వినియోగదారులకు సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా కేంద్రం ముందస్తు చర్యలు చేపట్టిందని స్పష్టం చేశారు. కాగా ఇప్పటికే వ్యాపార, హోటల్స్‌కు సిలిండర్లను నిలుపుదల చేస్తూ చమురు సంస్థలు నిర్ణయం తీసుకున్నాయి. డిస్ట్రిబ్యూటర్ల నుంచి 19 కిలోల వాణిజ్య సిలిండర్ల సరఫరా దాదాపు ఆగిపోయింది. హాస్టళ్లకు, ఆస్పత్రులు లాంటి అత్యవసర విభాగాలకు ఎస్మా నుంచి మినహాయింపును ఇచ్చారు. గ్యాస్ సరఫరా విషయంలో కొన్ని విభాగాలకు పరిమితులు విధించారు. యుద్ధం కారణంగా సరిపడినంత గ్యాస్ సరఫరా లేకపోవడంపై ఉన్నత స్థాయిలో కమిటీ ఏర్పాటు చేశారు. అందుబాటులో ఉన్న గ్యాస్ ఏయే రంగాలకు సరఫరా చేయాలన్న దానిపై అధ్యయనం చేస్తున్నారు. కమిటీ సిఫారసుల మేరకు ఆయిల్ కంపెనీలు గ్యాస్ సరఫరాను కొనసాగించనున్నాయి. గృహ వినియోగదారులు గ్యాస్‌ను పొదుపుగా వాడుకోవాలని, అవకాశం ఉన్నంత వరకు ఇండక్షన్ స్టవ్ లాంటి వాటిని వాడుకోవాలని అధికారులు సూచించారు.

# త్వరలోనే ఇరాన్ యుద్ధం ముగింపు

**వాషింగ్టన్, మార్చి10( వెలుతురు):**

పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో మాట్లాడారు. వారిద్దరూ దాదాపు గంటసేపు ఫోన్‌లో కీలక అంశాలపై చర్చించారు. అమెరికా-ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధాన్ని త్వరగా ముగించేందుకు పుతిన్ కొన్ని ప్రతిపాదనలు చేసినట్లు క్రెమ్లిన్ వెల్లడించింది. వాషింగ్టన్ చొరవతో జరిగిన ఈ చర్చల్లో యుద్ధాన్ని దౌత్యమార్గాల ద్వారా పరిష్కరించుకోటంపై ఇరువురు నేతలు తమ అభిప్రాయాలను పంచుకున్నట్లు తెలిపింది. ఉక్రెయిన్ యుద్ధం, వెనెజువెలా అంశాలు కూడా ఈ సందర్భంగా ప్రస్తావనకు వచ్చినట్లు క్రెమ్లిన్ తెలిపింది. ఈ చర్చలు యుద్ధ వాతావరణాన్ని తగ్గించేందుకు ఉపయోగపడతాయని భావిస్తున్నట్లు రష్యా తెలిపింది. మరోవైపు ఇరాన్‌పై యుద్ధం చాలా వరకు పూర్తైందని, గతంలో అంచనా వేసిన నాలుగైదు వారాల కన్నా ముందే ముగిసిపోతుందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అన్నారు. ఇరాన్‌కు ఇప్పుడు నేవీ, ఎయిర్‌ఫోర్స్, కమ్యూనికేషన్లు లేవని, వారి క్షిపణులు చెల్లాచెదురుగా పడుతున్నాయని తెలిపారు. ఆసియాకప్‌లో పాల్గొన్న ఇరాన్ మహిళా ఫుట్‌బాల్ జట్టును స్వదేశానికి పంపవద్దని ఆస్ట్రేలియాను కోరారు. వారికి అక్కడే ఆశ్రయం కల్పించాలని సూచించారు. లేకుంటే అమెరికా వారిని చేరదీస్తుందని ట్రంప్ అన్నారు. ఇరాన్ సుప్రీం లీడర్‌గా మొజ్తబా ఖమేనీని ఎంపిక చేయడంపై ట్రంప్ విమర్శలు గుప్పించారు. ఈ విషయంలో ఇరాన్ పెద్ద తప్పు చేసిందన్నారు. మొజ్తబా ఎంతకాలం పదవిలో కొనసాగుతారో తెలియదని, ఐతే ఆయన ఎంపిక సరైన నిర్ణయం కాదని తాను భావిస్తున్నట్లు ట్రంప్ తెలిపారు. తన మనసులో మొజ్తబా ఖమేనీకి బదులుగా మరొకరు ఉన్నారని వివరించారు.

అణు కార్యక్రమాలు, క్షిపణి పరీక్షలు ఆపాలన్న అమెరికా డిమాండ్‌ను అంగీకరించకుంటే మొజ్తబాను లక్ష్యంగా చేసుకోవడానికి వెనుకాడబోమని ట్రంప్ తన సన్నిహితుల్తో అన్నట్లు అమెరికా మీడియా తెలిపింది. అటు ఇరాన్ చమురు క్షేత్రాలను ఆధీనంలోకి తీసుకోవడం గురించి ఇప్పుడే మాట్లాడితే తొందరపాటు అవుతుందన్నారు. మరోవైపు ఇంధన ధరలు నియంత్రించే క్రమంలో భాగంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. కొన్ని రకాల చమురు ఆంక్షలను తొలగించనున్నట్లు వెల్లడించారు. యుద్ధం నేపథ్యంలో ముడి చమురు ధరలు పెరగకుండా, నిరంతర సరఫరా కొనసాగడానికి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు ట్రంప్ వివరించారు. 'మేము కొన్ని దేశాలపై ఆంక్షలు విధించాం. పరిస్థితి సాధారణ స్థితికి వస్తే మేము ఆ ఆంక్షలు తొలగిస్తాం' అని చెప్పారు. అయితే, దీనికి సంబంధించి పూర్తి వివరాలను మాత్రం ఆయన వెల్లడించలేదు. ఈ సందర్భంగా హార్మూజ్ జలసంధి మీదుగా వెళ్లే చమురు ట్యాంకర్లకు తమ నౌకాదళాలు, భాగస్వాములు కలిసి రక్షణ కల్పిస్తాయని ట్రంప్? పేర్కొన్నారు.

సైనిక చర్య చేపడితే చమురు ధరలు పెరుగుతాయని తనకు ముందే తెలుసని, అయితే, ఇరాన్ అణు క్షిపణులు సమకూర్చుకోకూడదనే తాను ఈ చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఇక, చమురు సరఫరాను అడ్డుకునేందుకు ఇరాన్ ప్రయత్నిస్తే దానిపై భీకర దాడి చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. 'ఇరాన్ ప్రభుత్వం ప్రపంచాన్ని ఇబ్బందిపెట్టేందుకు చమురు రవాణాను అడ్డుకోవడానికి ప్రయత్నించడాన్ని నేను అస్సలు సహించను. ఒకవేళ వారు అలా చేస్తే వారిపై కఠిన చర్యలు తప్పవు' అని ట్రంప్ వెల్లడించారు. మరోవైపు ఇరాన్‌తో కొనసాగుతున్న యుద్ధం ముగింపు విషయంపై ట్రంప్ విరుద్ధ ప్రకటనలు చేశారు. యుద్ధం చివరిదశకు చేరుకుందని, అమెరికా- ఇజ్రాయెల్ సంయుక్తంగా చేపట్టిన ఈ సైనిక చర్య చాలావరకు పూర్తయ్యిందని చెప్పారు. కానీ, కొన్ని గంటల తర్వాత జరిగిన మరో కార్యక్రమంలో ఇదే విషయంపై ట్రంప్ మరోరకంగా స్పందించారు. ఇరాన్‌తో యుద్ధంలో అమెరికా అన్నివిధాలా గెలిచిందని, కానీ ఇంకా తగినంత గెలవలేదని చెప్పుకొచ్చారు. ఇరాన్ పూర్తిగా ఓడిపోయే వరకు యుద్ధం కొనసాగుతోందని స్పష్టం చేశారు.

# లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లపై అవిశ్వాసం

**న్యూఢిల్లీ,మార్చి10 వెలుతురు:**

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం గురించి లోక్‌సభలో చర్చ ప్రారంభమైంది. ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానాన్ని కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావెద్ లోక్‌సభలో మంగళవారం ప్రవేశపెట్టారు. అనంతరం దీనిపై చర్చ ప్రారంభమైంది. ఈ చర్చ కోసం పది గంటల సమయం కేటాయించారు. అనంతరం తీర్మానంపై ఓటింగ్ నిర్వహించనున్నారు. స్పీకర్ ఓం బిర్లా నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదని, ఆయన అధికార పార్టీ భాష మాట్లాడుతున్నారని తీర్మానాన్ని ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావెద్ ఆరోపించారు. అనంతరం అవిశ్వాస తీర్మానంపై కేంద్రమంత్రి కిరణ్ రిజిజు చర్చను ప్రారంభించారు. స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం గురించి చర్చ జరుగుతున్న సమయంలో సభను నడిపేందుకు ప్రత్యేక సభాపతిని నియమించాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ డిమాండ్‌కు కేంద్రం అంగీకరించింది. సీనియర్ ఎంపీ, చైర్ పర్సన్స్ ప్యానెల్ సభ్యుడు జగదాంబికా పాల్‌ను నియమించింది. ఆయన నేతృత్వంలో ప్రస్తుతం స్పీకర్ ఓం బిర్లా అవిశ్వాస తీర్మానంపై చర్చ చేపట్టారు. ప్రతిపక్షాల తరపున కాంగ్రెస్ ఎంపి గౌరవ్ గొగోయ్ మాట్లాడుతూ.. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం సహా పలు అంశాలపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీకి మాట్లాడేందుకు యత్నించారని, కానీ స్పీకర్ అనుమతినివ్వలేదని అన్నారు. ప్రతిపక్ష ఇండియా కూటమికి లోక్‌సభలో సుమారు 200మంది సభ్యులున్నప్పటికీ.. డిప్యూటీ స్పీకర్ లేరని అన్నారు. డిప్యూటీ స్పీకర్ లేకుండా సభ ఎలా నడుస్తుందో దేశ ప్రజలు చూడాలని అన్నారు. మైక్‌ని కూడా ఆయుధంగా వినియోగి స్తున్నారని అన్నారు. ఎన్‌డిఏ సభ్యులకు మాట్లాడేందుకు అనుమతినిస్తున్నారని, కానీ ప్రతిపక్షాలకు మాట్లాడేందుకు మైక్‌ని ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారని అన్నారు. అయితే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సభలో హుందాగా మెలగడం లేదని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజుఆరోపించారు. ఈ క్రమంలో గతంలో ప్రధాని మోదీని రాహుల్ ఆలింగనం చేసుకున్న ఘటనను ప్రస్తావించారు. ప్రధాని మోదీ దగ్గరకు వచ్చిన రాహుల్.. ఆలింగనం చేసుకొని వెళ్లి తన సీట్లో కూర్చున్నారు. అనంతరం తోటి ఎంపీలను చూసుకుంటూ కళ్లు ఎగరవేశారు. అటువంటి నేతను ఎప్పుడూ చూడలేదు' అని కిరణ్ రిజిజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గతంలో నెహ్రూ చెప్పిన నాటి స్పీకర్ జీవీ మావలాంకర్‌ను సమర్థిస్తూ మాటలను గుర్తుంచుకోవాలని కాంగ్రెస్ నేతలకు సూచించారు. దీనిపై దీటుగా స్పందించిన ప్రియాంకా గాంధీ.. ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. రిజిజు విమర్శలను ఎంపీ ప్రియాంకా గాంధీ తిప్పికొట్టారు. విపక్ష నేత రాహుల్ గాంధీ చెప్పే విషయాలను అధికార పక్షం జీర్ణించుకోలేక పోతోందన్నారు. గడిచిన 12 ఏళ్లలో ప్రభుత్వానికి దీటుగా నిలిచిన వ్యక్తి రాహుల్ ఒక్కరేనని అన్నారు. నెహ్రూను ఎప్పుడూ విమర్శించే వాళ్లు అకస్మాత్తుగా ఆయన్ను ప్రశంసించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అందుకే తనకు నవ్వు వస్తోందన్నారు. నిరంతరం నెహ్రూను ఆడిపోసుకుంటున్న వారు ఆయన గురించి మాట్లాడంతో నవ్వు ఆపుకోలేక పోయానని అన్నారు. అయితే, ప్రధాని మోదీ, రాహుల్ గాంధీ సభలో లేని సమయంలో ఈ చర్చ జరిగింది. ఆ సమయంలో స్పీకర్ స్థానంలో టిడిపికి చెందిన తెన్నేటి కృష్ణప్రసాద్ ఉన్నారు.

### పర్యాటక అభివృద్ధి పనులను
## వేగవంతం చేయాలి

బోర్డులు, ఫుడ్ కోర్టులు, టూరిజం సమాచార కేంద్రాలు వంటి ప్రాథమిక సౌకర్యాల స్థితిగతులపై మంత్రి సమీక్షించారు. బోటింగ్ సౌకర్యాలు, కాటేజీలు, వ్యూ పాయింట్లు, హరితహోటళ్ల నిర్వహణను మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, పర్యాటకుల సంఖ్య పెరిగేలా, వారికి మరింత సౌకర్యాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. ప్రపంచ పర్యాటక ముఖ చిత్రంలో తెలంగాణ కీలక స్థానంలో ఉండాలనే సీయం రేవంత్ రెడ్డి అకాంక్షలకు అనుగుణంగా పర్యాటక రంగ అభివృద్ధి, బ్రాండింగ్, ప్రమోషన్, ప్రచారం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేసి తెలంగాణను ఆకర్షణీయమైన టూరిజం గమ్యస్థానంగా తీర్చిద్దేందుకు అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని చెప్పారు. పర్యాటక ప్రచారంపై ఆయా రాష్ట్రాలు అవలంభిస్తున్న విధానాలను అధ్యయనం చేసి వాటికి ధీటుగా మన పర్యాటక ప్రాంతాలకు ప్రచారం కల్పించాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రముఖ పర్యాటక ప్రదేశాలకు పర్యాటకులు సులభంగా చేరుకునేలా సూచిక బోర్డులను (డైరెక్షన్ సైనేజ్) ఏర్పాటు చేయాలని, సాధ్యమైనంత త్వరగా వీటిని పూర్తి చేయాలన్నారు. కేవలం దారి చూపడమే కాకుండా, ఆయా ప్రాంతాల చరిత్ర, ప్రాధాన్యతను బోర్డులపై క్లుప్తంగా వివరించాలని తెలిపారు. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటంతో పాటు, కళాకారులను ప్రోత్సహించేందుకు పర్యాటక కేంద్రాల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలి. మన కళలు, మన భాష, మన సంస్కృతి మన అస్తిత్వానికి ప్రతీకలు. వాటిని పరిరక్షించుకుంటూ భావితరాలకు అందించేందుకు కృషి చేయాలి. కళాకారులకు తగిన గుర్తింపు, ఆర్థిక చేయూత అందించే దిశగా చర్యలు ఉంటాడాలి. ప్రసిద్ధ ప్రదేశాల్లో హంపి థియేటర్లు నిర్మించాలని మంత్రి జూపల్లి పేర్కొన్నారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అధికారులు ఈ సందర్భంగా మంత్రికి వివరించారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఆయా రూట్లలో నడుస్తున్న బస్సుల వివరాలను, ఆదాయంపై మంత్రి ఆరా తీశారు. తిరుమల శ్రీవారి దర్శనం కోసం పర్యాటక ప్యాకేజీలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రద్దు చేయడంతో గణనీయంగా ఆదాయం తగ్గిందని మంత్రికి అధికారులు సర్ది చెప్పే ప్రయత్నం చెప్పగా మంత్రి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి బస్సులను కొనుగోలు చేశామని, వాటిని నిరుపయోగంగా ఉంచడం వల్ల ఆదాయం కొల్పోవాల్సి వస్తుందని, స్పెషల్ ప్యాకేజీలు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించి, ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా చేపట్టిన సుమారు 84 పనుల పురోగతిపై ప్రాజెక్ట్ ల వారీగా సమీక్ష నిర్వహించారు. పరిపాలనాపరమైన అనుమతులు మంజూరై... ఇంకా టెండర్ల దశలో ఉన్న, పనులు ప్రారంభం కాని వాటిపై ఆరా తీశారు. ప్రభుత్వ అనుమతుల వచ్చిన వెంటనే టెండర్లు పిలచి, త్వరితగతిన పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని, పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రధాన కార్యాలయం నుంచి రోజువారీ నివేదిక (ఋఉఅశ్రీఎ క్ష్ఓబం =వజూశీతీ) తెప్పించుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పనులను మరింత వేగవంతం చేయాలని అన్నారు. నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతేకాకుండా నిరర్థకంగా ఉన్న పర్యాటక స్థలాలను వినియోగంలోకి తెచ్చి ఆదాయాన్ని సమకూర్చుకునే మార్గాలను అన్వేషించాలని, దీనికి సంబంధించి ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. ఆ స్థలాల్లో పర్యాటకులకు హోటల్స్ నిర్మాణం, ఆతిథ్యం, వెల్నెస్ సెంటర్, అమ్యూస్మెంట్ పార్క్ వంటి ఏర్పాటుకు ఉన్న అవకాశాలు, సాధ్యసాధ్యాలను పరిశీలించాలని సూచించారు.

## వంటగదిలో మంట పెట్టిన
# మోదీ సర్కార్..

- సామాన్యుడికి శాపంగా పెరిగిన ధరలు
- సిలిండర్ ధరను తక్షణమే తగ్గించాలి
- కాంగ్రెస్ సీనియర్ నేత ఇందిరాశోభన్ డిమాండ్



**హైదరాబాద్ వెలుతురు మార్చి 10:** దేశంలో నిత్యం పెరిగే ధరలతో సామాన్యుడి బతుకు నానాటికీ భారమైపోతోందని కాంగ్రెస్ సీనియర్ నేత ఇందిరాశోభన్ ఆవేదన వ్యక్తం చేశారు. తాజాగా డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధరపై రూ.60 పెంచుతూ మోదీ సర్కార్ తీసుకున్న నిర్ణయం పేదవాడి కడుపు కొట్టడమేనని ధ్వజమెత్తారు. దీంతో మధ్యతరగతి ప్రజలు వంటగదిలోకి వెళ్లాలంటేనే భయపడే పరిస్థితి తలెత్తిందన్నారు. గత కొంతకాలంగా స్థిరంగా ఉన్న గ్యాస్ ధరలను అమాంతం పెంచడం దారుణమన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు తగ్గినప్పుడు ఆ ప్రయోజనాన్ని ప్రజలకు అందించని మోదీ సర్కార్, ఇప్పుడు పశ్చిమ ఆసియాలో యుద్ధ మేఘాల సాకుతో ఆ భారాన్ని ప్రజలపై మోపడం సిగ్గుచేటన్నారు. ఈ పెంపుతో హైదరాబాద్‌లో సిలిండర్ ధర రూ.965 కి చేరిందని, గృహిణులను వంటగదికి దూరం చేసిందన్నారు. 2014లో అధికారంలోకి రాకముందు రూ.400 ఉన్న సిలిండర్ ధరను చూసి విమర్శలు చేసిన బీజేపీ నాయకులు, ఇప్పుడు ఏం సమాధానం చెబుతారు?“ అని ఇందిరా శోభన్ ప్రశ్నించారు. ‘నారీ శక్తి‘ అని నినాదాలు ఇచ్చే కేంద్ర ప్రభుత్వం, వంటగదిలో మంట పెట్టి మహిళల కళ్లలో నీళ్లు తెప్పిస్తోందని ఇందిరాశోభన్ విమర్శించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం సామాన్యుడిపై భారం పడకుండా సబ్సిడీలు ఇస్తే, మోదీ సర్కార్ ఆ సబ్సిడీలను క్రమంగా ఎత్తివేసి కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తోందని ఆరోపించారు. ఉజ్వల పథకం ద్వారా పేదలకు గ్యాస్ కనెక్షన్లు ఇచ్చామని గొప్పలు చెప్పుకుంటున్న కేంద్రం.. ఆ సిలిండర్ నింపుకోవడానికి రూ.965 ఎక్కడ్నుంచి తేవాలో సమాధానం చెప్పాలన్నారు. పెరిగిన ధరలతో గ్యాస్ కొనలేక పేదలు మళ్లీ కట్టెల పొయ్యి వైపు మళ్లే పరిస్థితి దాపురించిందన్నారు. అధికారంలోకి రాకముందు ధరల నియంత్రణ గురించి మాట్లాడిన బీజేపీ నాయకులు, ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని ప్రజల ముందుకు వస్తారని ఆమె ప్రశ్నించారు. వెంటనే పెంచిన గ్యాస్ ధరను ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ మహిళలతో కలిసి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ఇందిరా శోభన్ హెచ్చరించారు.

## ఈ బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల్లోనే ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి

- కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఇష్టానుసారంగా ఫీజులు పెంచుకుంటున్న విద్యాసంస్థలను నిషేధించాలి
- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ డిమాండ్



**హైదరాబాద్ వెలుతురు మార్చి 10:** ప్రైవేట్ విద్యాసంస్థలు రోజు రోజుకూ అధిక ఫీజులు వసూలు చేస్తూ మరియు అకాడమిక్ చివరిలో వచ్చే సంవత్సరానికి ఇష్టానుసారంగా ఫీజులను పెంచుతూ సాధారణ ప్రజలు, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే విధంగా, తమ ఫీజులు పెంచుకుంటున్నాయి, కావున విద్య వ్యాపారంగా మారకుండా ఉండేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు, ప్రస్తుతం ప్రైవేట్ పాఠశాలలు, కాలేజీలు తమ ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతూ తల్లిదండ్రులపై భారీ ఆర్థిక భారం మోపుతున్నాయి. కాలేజీ లనియంత్రించడానికి ఫీజుల నియంత్రణ చట్టం (ఖీవవ =వస్త్రబశ్రీఖ్‌ఱశీఅ •ాఔ) ఈ బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల్లోనే ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకువచ్చి అమలు చేయాలి అని డిమాండ్ చేస్తున్నాను. దీనివల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు ఆర్థిక భారం తగ్గుతుందని, విద్య అందరికీ అందుబాటులో ఉండాలన్నారు.

## మా భూములు మాకివ్వాలి

- కూల్చినందకు నష్టపరిహారం చెల్లించాలి
- వెలుగమట్ల బాధితుల ఆవేదన




**హైదరాబాద్,మార్చి10 వెలుతురు:**
ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూదాన్ భూముల్లో పేదలు ఎంతో కష్టపడి రూపాయి రూపాయి కూడ బెట్టుకుని కట్టుకున్నఇళ్లను రేవంత్ సర్కార్ బుల్డోజర్లతో నేలమట్టం చేయడంపై విమర్వలు వెల్లువెత్తుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం కనికరం లేకుండా వ్యవహరించిన తీరుతో పేదలకు నిలువ నీడ లేకుండా పోయింది. కాంగ్రెస్ సర్కార్ పేదలను వారి ఇళ్లలో నుంచి బలవంతంగా ఖాళీ చేయించి ఇళ్లను కూల్చేసింది. ప్రభుత్వ చర్యలతో భూదాన్ భూముల్లో ఇండ్లను కోల్పోయిన పేదలు నిర్దాక్షిణ్యంగా రోడ్డున పడ్డారు. కాంగ్రెస్ సర్కార్ దౌర్జన్యంపై వెలుగుమట్ల బాధితురాలు తీవ్రంగా మండిపడ్డది. ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ.. ఇల్లు కోల్పోయిన వాళ్ల ఆవేదనను పంచుకుంది. మా భూములు మాకివ్వాలి.. మీరిచ్చేది కాదు.. మిమ్మల్ని ఇవ్వమని మేం అడగడం లేదు. ముందు రండి. లా అండ్ ఆర్డర్ ప్రకారంగా వెళ్దామని అడుగుతున్నాం. ఒక్కొక్కరికి నష్టపరిహారాలు చెల్లించాలి. మీ సొమ్ము తీసుకుని మేం ఇళ్లు కట్టుకోలేదు. మా సొమ్ము మీద ఇలా చేయడానికి మీకే మాత్రం అర్హత లేదు. అక్కడున్న ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేసింది. కట్టుబట్టలతో ఇండ్లలో నుంచి బయటకు వచ్చి నిరాశ్రయులైన బాధితులు సామాగ్రితో చెట్ల కింద, వాహనాల్లో తలదాచుకుంటున్న దృశ్యాలు ఇప్పటికే అందరినీ కలిచి వేస్తున్నాయి. వెలుగుమట్ల బాధితుల దయనీయ పరిస్థితి ఎలా ఉందో కళ్లకు కట్టినట్టు చూపించే దృశ్యాలు ఇప్పటికే సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయని తెలిసిందే.

# చమురు సంక్షోభం - 1973 vs 2026 భారతదేశంపై ప్రభావం

## చరిత్ర పునరావృతమవుతోందా? ‘హార్ముజ్’ ఉద్రిక్తతలతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ముప్పు



**ప్రసన్న కుమార్ శర్మ**
ప్రధాన కార్యదర్శి
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ

ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ‘నల్ల బంగారం’గా పిలిచే చమురు కీలక ఆధారం. 1973లో అరబ్ దేశాల చమురు ఆంక్షలతో ప్రపంచం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంది. దాదాపు యాభై సంవత్సరాల తర్వాత, 2026లో మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న ఉద్రిక్తతలు మరోసారి ప్రపంచ ఇంధన మార్కెట్‌ను కుదిపే పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా హార్ముజ్ జలసంధి మూసివేత భయం ప్రపంచ చమురు సరఫరా వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది.

ఈ పరిస్థితుల్లో భారతదేశం వంటి చమురు దిగుమతులపై ఆధారపడే దేశాలకు ఆర్థిక పరమైన సవాళ్లు మరింత పెరుగుతున్నాయి. అయితే గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు వేసిన ఇంధన భద్రత పునాదులు భారతదేశానికి కొంత రక్షణగా నిలుస్తున్నాయని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

### 1973 vs 2026 సంక్షోభాల స్వభావం

1973లో యోమ్ కిప్పూర్ యుద్ధం అనంతరం న్రాజుజ దేశాలు అమెరికా మరియు పశ్చిమ దేశాలపై చమురు ఎంబార్గో విధించాయి. ఫలితంగా చమురు ధరలు బ్యారెల్‌కు వి3 నుండి వి12 వరకు పెరిగి దాదాపు 400 శాతం పెరుగుదల నమోదైంది. ప్రస్తుతం 2026లో మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న ఉద్రిక్తతల కారణంగా హార్ముజ్ జలసంధి మూసివేత భయం నెలకొంది. ప్రపంచ చమురు సరఫరాలో దాదాపు 20 శాతం ఈ మార్గం ద్వారానే జరుగుతుంది. ఈ మార్గం నిలిచిపోతే ప్రపంచ మార్కెట్లపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది.

### కాంగ్రెస్ ప్రభుత్వాల చారిత్రక పాత్ర

**భారతదేశ ఇంధన భద్రతకు కాంగ్రెస్ ప్రభుత్వాలు గతంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నాయి.**

**ONGC స్థాపన:** జవహర్‌లాల్ నెహ్రూ దూరదృష్టితో 1956లో ONGC స్థాపించబడింది. దీని ద్వారా దేశంలో చమురు అన్వేషణకు బాటలు వేసాయి.

**బాంబే హై కనుగొనడం:** 1974లో ఇందిరా గాంధీ నాయకత్వంలో బాంబే హై చమురు క్షేత్రం కనుగొనబడింది. ఇది భారతదేశ దేశీయ చమురు ఉత్పత్తికి పెద్ద మద్దతుగా నిలిచింది.

**ఐదవ పంచవర్ష ప్రణాళిక:** 197479 కాలంలో ఇంధన భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి స్వయం సమృద్ధి లక్ష్యాలను నిర్ణయించారు.

**PCRA ఏర్పాటు:** ఇంధన పొదుపు మరియు అవగాహన కోసం 1978లో పెట్రోలియం కన్జర్వేషన్ రీసెర్చ్ అసోసియేషన్ ఏర్పాటు చేశారు.

### భారత వాణిజ్యంపై ప్రభావం

**భారతదేశం తన చమురు అవసరాల్లో సుమారు 8889 శాతం దిగుమతులపై ఆధారపడుతోంది. ఈ పరిస్థితిలో అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు పెరిగితే ప్రభావం తీవ్రంగా ఉంటుంది.**

- చమురు ధరలో ప్రతి వి1 పెరుగుదల వల్ల భారతదేశ దిగుమతి బిల్లు సుమారు వి1.5 నుండి వి2 బిలియన్ వరకు పెరుగుతుంది.
- ధరలు వి115 దాటితే దిగుమతి బిల్లు అదనంగా వి60 బిలియన్‌కు పైగా పెరిగే ప్రమాదం ఉంది.
- ఎగుమతులపై కూడా ప్రభావం పడే అవకాశం ఉంది.
- కరెంట్ అకౌంట్ లోటు (CAD) కూడా పెరగవచ్చు.

### జిడిపి వృద్ధిపై ప్రభావం

- చమురు ధరలు పెరిగితే దేశ ఆర్థిక వృద్ధి కూడా ప్రభావితమవుతుంది.
- ధరలు 10 శాతం పెరిగితే జిడిపి వృద్ధి రేటు 0.6 నుండి 0.9 శాతం వరకు తగ్గే అవకాశం ఉంది.
- తయారీ, రవాణా, విమానయాన రంగాలపై ఖర్చులు పెరిగి పారిశ్రామిక వృద్ధి మందగించవచ్చు.

### ప్రస్తుత పరిస్థితి

- ప్రస్తుతం భారత ఆర్థిక వ్యవస్థపై పలు ఒత్తిడులు కనిపిస్తున్నాయి.
- ముడి చమురు ధరల ప్రభావంతో రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే ̄92 దాటింది.
- గృహావసర LPG మరియు కమర్షియల్ గ్యాస్ ధరలు పెరిగాయి.
- రవాణా మరియు ఆహార ఖర్చులు పెరిగి సామాన్య ప్రజలపై భారం పడుతోంది.

ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే పార్లమెంటులో ఇంధన భద్రత అంశంపై తక్షణ చర్చ జరపాలని డిమాండ్ చేశారు. గల్ఫ్ దేశాల్లో ఉన్న భారతీయుల భద్రత మరియు పెరిగిన గ్యాస్ ధరలపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

### భారత్ వద్ద ఉన్న రక్షణ చర్యలు

**భారతదేశం ప్రస్తుతం కొన్ని రక్షణ చర్యలతో ఈ సంక్షోభాన్ని ఎదుర్కొనే స్థితిలో ఉంది.**

- సుమారు 74 రోజుల చమురు దిగుమతులకు సరిపడా నిల్వలు ఉన్నాయి.
- వ్యూహాత్మక నిల్వలు సుమారు 9.5 రోజుల అవసరాలను తీర్చగలవు.
- మధ్యప్రాచ్యం కాకుండా ఇతర దేశాల నుండి కూడా చమురు దిగుమతులు పెంచే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

### ముగింపు

1973 సంక్షోభ సమయంలో ఇందిరా గాంధీ నాయకత్వంలో తీసుకున్న దూరదృష్టి నిర్ణయాలు భారతదేశ ఇంధన భద్రతకు బలమైన పునాదులు వేశాయి. ప్రస్తుత పరిస్థితుల్లో కూడా ప్రభుత్వం సామాన్య ప్రజలపై భారం తగ్గిస్తూ, దేశీయ ఉత్పత్తిని పెంచే విధానాలను అవలంబించడం అవసరం. పార్లమెంటులో పారదర్శక చర్చలు జరిపి ముందస్తు చర్యలు తీసుకోవడం ద్వారా ఈ ఇంధన సంక్షోభాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవచ్చు.

# వరంగల్ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు

- త్వరలో ఎంజిఎం హాస్పిటల్ ప్రారంభం
- అండర్ గ్రౌండ్ పనులకు శంకుస్థాపన
- యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనులు
- వరంగల్ నగరాభివృద్ధిపై జిల్లా ప్రజాప్రతినిధులు
- అధికారులతో మంత్రి పొంగులేటి సుదీర్ఘ సమీక్ష






**హైదరాబాద్ వెలుతురు మార్చి 10:**
వరంగల్ నగర సమగ్రాభివృద్ధికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగాపని చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో వరంగల్ జిల్లా అభివృద్ధిపై దేవాదాయ, అటవీ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ హైదరాబాద్ నగరానికి ధీటుగా వరంగల్‌ను అభివృద్ధి పరచాలన్న కృత నిశ్చయంతో వరంగల్ నగర అభివృద్ధిపై గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. వరంగల్ నగర అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల అమలులో వేగం పెంచాలని ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. హైదరాబాద్ తర్వాత అత్యంత ప్రాధాన్యత కలిగిన ఉమ్మడి వరంగల్ జిల్లాలో చేపట్టిన వివిధ ప్రగతి పనులు వచ్చే జూన్ 2వ తేదీ కల్లా పూర్తి కావాలని, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభించేందుకు నిర్విరామంగా పనిచేయాలని సూచించారు. భద్రకాళి ఆలయ అభివృద్ధి పనులు, భద్రకాళి చెరువు డీ సిల్టేషన్ అంశాలకు సంబంధించి ఆలయ మాడవీధులలో కృష్ణశిలతో నిర్మాణం చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. భద్రకాళి చెరువు హెడ్ రెగ్యులేటర్ వద్ద ఇన్ ఫాల్ అవుట్ ఫాల్ విషయంలో భూ సేకరణను వేగవంతం చేయాలన్నారు.గత ప్రభుత్వం ఆర్భాటంగా శంకుస్థాపన చేసి గాలికి వదిలేసిన వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనులను పూర్తి చేశామని జూన్ నాటికి ప్రజలకు అందుబాటులోకి తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు ఈ ఆసుపత్రి నిర్మాణ పనులు, ఆసుపత్రి సామగ్రి ఏర్పాటు, డాక్టర్ల నుంచి మొత్తం సిబ్బంది నియామకానికి సత్వరమే కార్యాచరణను పూర్తి చేయాలని ఆదేశించారు. ఇన్నర్ రింగ్ రోడ్డు, అవుటర్ రింగ్ రోడ్డుకు అదేవిధంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భూసేకరణను వేగవంతం చేయాలన్నారు వరంగల్ పట్టణంలో 5,257 కోట్ల రూపాయిలతో చేపట్టే భూ గర్భ డ్రైనేజీ పనులకు సంబంధించి వెంటనే టెండర్ ప్రక్రియను పూర్తి చేసి వచ్చేనెలలో పనులను ప్రారంభించేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న 2 బిహెచ్‌కే ఇండ్లకు ఈనెల 31లోగా లబ్దిదారులను ఎంపిక చేసి కేటాయించాలని సూచించారు. 2బిహెచ్‌కే కాలనీల్లో కరెంట్, డ్రైనేజ్, తాగునీరు, రోడ్లు వంటి కనీస సౌకర్యాలను ఆనాటి ప్రభుత్వం విస్మరించిందని తక్షణమే ఆయా కాలనీల్లో కనీస వసతుల ఏర్పాటు చేయాలని ఇందుకు అవసరమైన బడ్జెట్ ప్రతపాదనలు పంపిస్తే నిధుల మంజూరు చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో శాసనసభ్యులు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, నాగరాజు, నాయిని రాజేందర్, శాసనమండలి సభ్యులు బస్వరాజు సారయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, వరంగల్, హన్మకొండ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# మూడేళ్లలో పంచాయితీలకు శాశ్వత భవనాలు

- హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధికి నిధుల మంజూరు
- వివిధ శాఖల అధికారులతో డిప్యూటి సిఎం భట్టి సమీక్ష



**హైదరాబాద్,మార్చి10 వెలుతురు:**
రాబోయే మూడేళ్లలో శాశ్వత భవనాలు లేని అన్ని గ్రామ పంచాయతీలకు కొత్త భవనాలు నిర్మిస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. బడ్జెట్‌ను పురస్కరించుకుని మంగళవారం వివిధ శాఖల అధికారులు, మంత్రులతో డిప్యూటీ సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ అధికారులతో సమావేశమై, హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధికి నిధుల మంజూరుపై సమీక్షించారు. ’తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలు కలిపి నిర్మించే అవకాశాలు పరిశీలించాలని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. అదే విధంగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో ఉపాధి కల్పించే కోర్సులు ప్రవేశపెట్టాలి. గ్లోబల్ సమ్మిట్‌లో ఒప్పందం కుదుర్చుకున్న కంపెనీలతో ఏటీసీ కోర్సులు ప్రారంభిస్తాము. ఏజెన్సీ ప్రాంతాల్లో ఇసుక మైనింగ్ ట్రైబల్ ఏజెన్సీల ద్వారానే జరగాలని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఐటీడీఏల సహకారంతో గిరిజనులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలి. తెలంగాణ పర్యాటక రంగాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలి. కవ్వాల్, శ్రీశైలం టైగర్ జోన్ల అభివృద్ధిపై ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలి. ప్రభుత్వం ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం అభివృద్ధిపై చర్యలు తీసుకుంటుంది.డ్రగ్స్ మహమ్మారి నివారణకు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. డ్రగ్స్ దుష్ప్రభావాలపై కళారూపాల ద్వారా యువతకు అవగాహన కల్పించాలి’ అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఇదిలావుంటే రాష్ట్రంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గ్రామాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం, గ్రామస్థాయిలో ప్రజాప్రతినిధుల పాత్రను బలోపేతం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బ్జడెట్ వినియోగం, వచ్చే ఏడాది బ్జడెట్ ప్రతిపాదనలపై విస్తృతంగా చర్చించారు. విభాగాల వారీగా అధికారులు బ్జడెట్ ప్రతిపాదనలు సమర్పించగా వాటిలో పలు మార్పులు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే లోపు కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులను పూర్తి స్థాయిలో విడుదల చేయించుకోవాలని అధికారులను ఆదేశించారు. ఒక్క రూపాయి కూడా. పెండింగ్ పడకుండా, వెనక్కి పోకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని నిర్దేశిరచారు. గత ప్రభుత్వ నిర్ణయాల కారణంగా గ్రామాలకు కేంద్ర నిధులు చాలా వరకు పెండింగ్లో ఉన్నాయని, ఈనేపథ్యంలో రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన వాటాను సాధించాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. కేంద్రానికి రాష్ట్రం భారీగా పన్నులు చెల్లిస్తున్న నేపథ్యంలో రాష్ట్రానికి రావాల్సిన నిధులను సమర్థంగా సాధించుకోవాలని మంత్రి పేర్కొన్నారు. ప్రతి రూపాయిని జాగ్రత్తగా ఖర్చు చేస్తే అభివృద్ధికి ఎలాంటి ఆటంకాలు ఉండవన్నారు. ముఖ్యంగా కేంద్రం నుంచి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు పెండింగ్లో ఉన్నాయని, అవసరమైన యుటిలిటీ సర్టిఫికెట్లు సమర్పించి వాటిని త్వరగా విడుదల చేయించు కోవాలన్నారు. 99 రోజుల ప్రణాళికల్లో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ నంబర్ వన్ స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. జిల్లాల వారీగా నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవనాలను త్వరితగతిన పూర్తి వేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 నాటికి ఈ భవ నాలను ప్రారం భించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆనంతరం వాటర్ షెడ్ డెవలప్మెంట్ కార్యక్రమంపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఆదివాసి, ఏజన్సి, గిరిజన ప్రాంతాల్లో అనేక వాగులు ఉన్నప్పటికీ వేసవికాలంలో సాగు, తాగునీటి సమస్యలు తలెత్తుతున్నాయని మంత్రి పేర్కొన్నారు.

# సంపాదకీయం..

# యువ క్రికెటర్లకు ప్రేరణ

తొలిసారిగా కపిల్ దేవ్ సార్థ్యంలోని క్రికెట్ టీమ్ ప్రపంచ కప్ గెలిచిన **1983** నుంచి ఇప్పటి వరకు అనేక మార్పులు వచ్చాయి. క్రికెట్‌లో రూల్స్ మారాయి. అనేక నిబంధనలు వచ్చి పడ్డాయి. ట్వంటీ ట్వంటీ వచ్చింది. కొత్తగా ఐపిఎల్ మ్యాచ్‌లు వచ్చాయి. ఇవన్నీ కూడా యువ క్రెటర్లను ఆకర్షిస్తున్నాయి. ఇలా ఎన్ని మార్పులు వస్తున్నా..భారత్ క్రికెట్ వన్నె తగ్గకుండా పోరాడుతున్న స్ఫూర్తి అభినందనీయం. అంతేకాదు.. భారత్ క్రికెట్‌లో కొత్త నీరు నిరంతరంగా ప్రవహిస్తూనే ఉంది. సచిన్ టెండూల్కర్, గంగూలీ, యువరాజ్ సింగ్, జడేజా, వీరేంద్ర సెహ్వాగ్ ఇలా ఎందరో క్రికెటర్లు మన టీమ్ పనితనాన్ని మెరుగు పర్చారు. ధోనీ, విరట్ కోహ్లీ, రోహిత్ శర్మ లాంటి వారు క్రికెట్ స్వరూపాన్నే మార్చేశారు. ఇక మొన్న జరిగిన టీ ట్వంటీ వరల్డ్ కప్ పోటీల్లో భారత్ మరోమారు సత్తా చాటింది. ఇందులో గమనించాల్సిన విషయం ఏమంటే సంజూ శంసన్ విశ్వరూపం. అతడి ఆటతీరు చూడగానే సమయాను కూలంగా ధోనీలా, విరాట్‌లా, రోహిత్ శర్మలా విజృంభించగల నైపుణ్యం కనిపించింది. అన్నింటికి మించి అతను చేసిన ఓ చిన్న పని భారత ఔన్నత్యాన్ని, క్రికెట్ గొప్పతనాన్ని చాటింది. ఇంగ్లడ్తో జరిగిన సెమిస్‌లో సెంచరీ మిస్ అయిన సంజూ శాంసన్ మ్యాన్ ఆఫ్‌ది మ్యా,÷-÷-గా ఎన్నికయ్యాడు. కానీ భారత్ విసిరిన **250** పైన పరుగుల ఛాలెంజ్‌లో ఇంగ్లడ్ యువ కిశోరం బెథెల్ అద్భుతంగా రాణించాడు. ఒంటరి పోరుతో సెంచరీతో భారత్‌కు వణుకు పుట్టించాడు. అతను ఔట్ కాకుండా ఉంటే...భారత్ వెనుదిరుగేదే. సంజూ శాంసన్ తనకు దక్కిన మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును బెథెల్‌కు అందించారు. అతనే నిజమైన హీరో అని పొగిడారు. సంజూ చేసిన ఈ ఒక్క పనితో భారత్ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటింది. అయితే అదే సంజూను మనం గుర్తించి, జట్టులోకి తీసుకోవడం లో రాజకీయాలు ఆడామని ఒప్పుకోవాల్సిందే. ప్రతిభకు ఏదీ అడ్డం కాదని, క్రీడల్లో రాజకీయాలు ఉండరాదని మనం గుర్తించాలి. అందులే ఇలాంటి వారందరినీ స్ఫూర్తిగా యువతలో కొత్త ఆశలు చిగురింప చేశారు. క్రికెట్‌లోచోటు దక్కేది 11 మందికే అని తెలిసినా భారత యువరక్తం ఇప్పుడు లక్షల్లో శిక్షణ తీసుకుంటున్నారు. తాము క్రికెటర్లుగా ఎదగాలనుకుంటున్నారు. ఇలాంటి వారు జాతీయ జట్టులో చోటు దక్కించుకోకున్నా, క్రికెట్‌ను నిలబడెతున్నారని తెలుసుకోవాలి. అందుకే ఇప్పుడు ఎక్కడ చూసినా క్రికెట్ కోచింగ్ సెటర్లు వెలిశాయి. ప్రతి ఇంట్లో ఒకరు క్రికెట్ బ్యాట్ పట్టుకుని మైదానంలోకి పరుగెడుతున్నాడు. ఇది ఓ రకంగా ప్రేరణ. యువతకు స్ఫూర్తి. అటు విమెన్ క్రికెట్ అయినా, ఇటు మెన్ క్రికెట్ అయినా ప్రతి ఒక్కరూ శిక్షణకు దిగుతున్నారు. మొత్తంగా టీమిండియా వరుసగా రెండోసారి, మొత్తంగా మూడో పర్యాయం టీ20 ప్రపంచకప్‌లో చాంపియన్‌గా నిలిచింది.



అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, ఇషాన్ కిషన్, తిలక్ వర్మ వంటి యోధులు ఇప్పుడున్న జట్టుకు వెన్నముక గా నిలిచారు. జస్‌ప్రీత్ బుమ్రా బౌలింగ్‌ను ముందుండి నడిపించాడు. అవసరమనుకున్న ప్రతిసారీ వికెట్ పడగొట్టి ప్రస్తుత తరంలో ప్రపంచ అత్యుత్తమ బౌలర్‌గా తనపేరును సార్థకం చేసుకున్నాడు. హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్ ఆల్‌రౌండ్ మెరుపులతో టీమిండియా ఆధిపత్యానికి ఎదురులేక పోయింది. జట్టులోని ఆటగాళ్లంతా కలిసికట్టుగా కదంతొక్కి ప్రపంచకప్ సంగ్రామంలో భారత్ మరోమారు విశ్వవిజేతగా ఆవిర్భవించడంలో విశేషంగా దోహదపడ్డారు. సమర్థ నాయకుడిగా ముందుండి నడిపించిన సూర్యకుమార్ జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. ఈ విజయంతో భారత్‌కు ఐసీసీ ట్రోఫీలు అందించిన దిగ్గజాలు కపిల్ దేవ్, ఎంఎస్ ధోనీ, రోహిత్ శర్మ సరసన నిలిచాడు. ప్రపంచ క్రికెట్‌లో ఆధిపత్యాన్ని చాటుకుంటున్న భారత జట్టు సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. కపిల్ డెవిల్స్, ధోనీ సేన, రోహిత్ బృందం అద్భుత విజయాలను మరిపిస్తూ.. మరో విశ్వకప్పును ఒడిసి పట్టుకుంది. న్యూజిలాండ్‌ను ఏకపక్షంగా నిలువరించిన సూర్యకుమార్ సేన యావద్భారతావని గర్వించే ప్రదర్శన కనబరచింది. రెండేళ్ల క్రితం జరిగిన టోర్నీలో టైటిల్ గెలిచిన భారత జట్టు ఈసారి ట్రోఫీ నిలబెట్టుకొని సరికొత్త చరిత్ర సృష్టించింది. మొత్తంగా మూడోసారి ఈ కప్పును దక్కించుకొని మరే జట్టుకూ సాధ్యమవని అరుదైన ఘనతను అందుకొంది. ఈ అద్భుతానికి సాక్షిగా నిలిచిన అహ్మదాబాద్ స్టేడియంలో మూడేళ్లక్రితం వన్డే ప్రపంచకప్ ఫైల్లో ఎదురైన పరాజయ భారాన్ని దించేసుకుంది. ఆతిథ్య జట్టుకు కప్పు దక్కదన్న సెంటిమెంట్‌ను పటాపంచలు చేసింది. ఇలా ఎన్నో రికార్డుల పరంపరలు, మధురస్మృతులను క్రికెట్ అభిమానులకు అందించిన భారత జట్టు విజయం చిరస్మరణీయం. అహ్మదాబాద్ స్టేడియంలో పరుగులను రాబట్టడం కష్టమే అయినా, **255** పరుగుఉల కొట్టి, పటిష్టమైన న్యూజిలాండ్ జట్టును ఢీకొటటిన తీరు యువ క్రికెటర్లకు స్ఫూర్తాదాయకం. క్రికెట్ అభిమానలకు విమెన్స్ డే ఆదివారం పండ గనింపింది. రెండేళ్ల క్రితం టీ20 ప్రపంచకప్ గెలిచిన టీమిండియాలోని రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజాలాంటి కీలక ఆటగాళ్లు ఇప్పుడు జట్టులో లేరు. అయినా, ఆ సీనియర్లు లేరన్న లోటు లేకుండా యువ క్రికెటర్లు అద్భుతంగా రాణించారు. ఇదే టీమిండియా బలం అని నిరూపించారు. కొత్త రక్తం వస్తూనే ఉంటుందని నిఊపించారు. టీమిండియా ఈసారి టోర్నీ ఆసాంతం అద్భుమైన ప్రదర్శనతో ఆకట్టుకుంది. టోర్నమెంట్ మొత్తంగా సూపర్-8 దశలో దక్షిణాఫ్రికాతో పరాజయం మినహా అన్ని మ్యాచుల్లోనూ విజయదుందుభి మోగించి సత్తా చాటుకుంది. మూడుసార్లు 250కి పైగా స్కోర్లు నమోదు చేయడం మన జట్టు యువ బ్యాటర్ల సత్తాకు నిదర్శనం. ఛేదన అయినా, లక్ష్యాన్ని నిర్దేశించడంలో అయినా జట్టు రాటుదేలిందనే చెప్పాలి. ఇలాగే కొనసాగితే రేపు జరిగే అనేక పోటీల్లో విజయం మనదే అవుతుంది. ఈ చిరస్మరణీయ గెలుపులో ఆటగాళ్ల పట్టుదల, ప్రతిభకు తోడు కోచ్ గౌతమ్ గంభీర్ పాత్ర ఎనలేనిది.

## న్యాయవ్యవస్థ అవినీతి పాఠ్యాంశం తొలగించాం

**- పుస్తకాన్ని అందుబాటులో లేకుండా చేశాం**

**- సుప్రీం కోర్టుకు ఎన్‌సిఇఆర్‌టి బహిరంగ క్షమాపణలు**




**న్యూఢిల్లీ, మార్చి10( వెలుతురు):**

8వ తరగతి సోషల్ పాఠ్యపుస్తకంలో వివాదాస్పద అధ్యాయంపై 'నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ఎన్‌సిఇఆర్‌టి మంగళవారం సుప్రీంకోర్టుకి బహిరంగ క్షమాపణలు తెలిపింది. న్యాయవ్యవస్థలో 'అవినీతి'గురించి పాఠ్యపుస్తకంలో ప్రస్తావించడంపై సుప్రీంకోర్టు రెండు వారాల క్రితం ఎన్‌సిఇఆర్‌టిని మందలించిన సంగతి తెలిసిందే. ఈ అధ్యాయంపై సుమోటోగా కేసు నమోదు చేసిన సుప్రీంకోర్టు.. పాఠ్యపుస్తకాన్ని ఉపసంహరించుకోవాలని ఆదేశించింది. దీంతో ఎన్‌సిఇఆర్‌టి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఎన్‌సిఇఆర్‌టి డైరెక్టర్ , సభ్యులు పుస్తకంలో ప్రకటించిన అద్యాయానికి బేషరతుగా, తగిన అర్హతతో కూడిన క్షమాపణలు చెబుతున్నాం. మొత్తం పుస్తకం ఉపసంహ రించబడింది. అందుబాటులో లేదని పేర్కొంది. ఈ కారణంగా కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నాం. సభ్యుల అవగాహనకు అభినందిస్తున్నాం అని పేర్కొంది. విద్యా సమాచారంలో ఖచ్చితత్వం, సున్నితత్వం మరియు బాధ్యతతో కూడిన అత్యున్నత ప్రమాణాలను నిర్వహించడానికి ఎన్‌సిఇఆర్‌టి కట్టుబడి ఉందని పేర్కొంది. వివరాల్లోకి వెళితే.. జాతీయ విద్యా పరిశోధన శిక్షణ మండలి ఎన్‌సీఈఆర్‌టీ 8వ తరగతి సాంఘిక శాస్త్రం పాఠ్యపుస్తకంలో 'న్యాయవ్యవస్థలో అవినీతి'ని పాఠ్యాంశంగా చేర్చటం దేశ వ్యాప్తంగా తీవ్ర చర్చకు దారి తీసిన సంగతి తెలిసిందే. ఆ పుస్తకంపై దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు బ్లాంకెట్ బ్యాన్ విధించిన రెండు వారాల తర్వాత ఈ వివాదంపై ఎన్‌సీఈఆర్‌టీ స్పందించింది. సోమవారం బహిరంగ క్షమాపణలు చెప్పింది. పుస్తకం మొత్తాన్ని ఉపసంహరించుకున్నామని వెల్లడించింది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. ప్రస్తుతం ఆ పుస్తకాన్ని పూర్తిగా ఉపసంహరించుకోవడం జరిగింది. అది ఇప్పుడు అందుబాటులో లేదు' అని స్పష్టం చేసింది. పాఠ్యాంశంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఆ పాఠ్యాంశాన్ని న్యాయ వ్యవస్థపై ప్రణాళికాబద్ధమైన, లోతైన దాడిగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అభివర్ణించారు. న్యాయవ్యవస్థ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు ఈ భూమ్మీద ఎవరినీ అనుమతించ నని తేల్చి చెప్పారు. బుక్‌పై నిషేధం విధించారు. అన్ని కాపీలను సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. అంతేకాదు.. ఆన్‌లైన్ ద్వారా పుస్తకం మొత్తం లేదా దాని భాగాలను షేర్ చేయటంపై కూడా చీఫ్ జస్టిస్ నిషేధం విధించారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి, ఎన్‌సీఈఆర్‌టీ ఛైర్మన్‌కు నోటీసులు జారీ చేశారు.

## తిరుపతిలో భారీగా గంజాయి పట్టివేత

**- 20 కిలో గంజాయితో ..నలుగురు వ్యక్తుల అరెస్ట్**

**తిరుపతి, మార్చి10( వెలుతురు):**

తిరుపతిలో భారీగా గంజాయి పట్టుబడింది. కృష్ణా జిల్లా నుంచి నగరి నియోజకవర్గంలోని ఓజి కుప్పంకు అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గంజాయిని తరలిస్తున్నట్లు పక్కా సమాచారంతో వడమాలపేట పోలీసులు తనిఖీలు నిర్వహించి దాదాపు 20 కేజీల గంజాయిని పట్టుకున్నారు. ఈ కేసులో నలుగురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిలో కృష్ణా జిల్లాకు చెందిన కృష్ణారావు, భవాని.. నగరిలోని ఓజికుప్పం ప్రాంతానికి చెందిన శాంసన్, ఊర్విల్ ఉన్నారు. పోలీసులు వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇటీవలి కాలంలో తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో తరచుగా గంజాయి పట్టుబడటం కలకలం రేపుతోంది. మదనపల్లి ప్రాంతంలో 179 కేజీలు పట్టుబడగా.. మరికొన్ని ప్రాంతాల్లో చిన్న, పెద్ద మొత్తాల్లో గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గంజాయి రవాణా, విక్రయాలపై పోలీసులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

# దేశీయంగా 10శాతం ఎల్పిజి ఉత్పత్తి పెంపు

- **గ్యాస్ కంపెనీలకు కేంద్రం ఆదేశం**
- **పెట్రో కంపెనీలతో కమిటీ ఏర్పాటు**
- **కృత్రిమ కొరత సృష్టిస్తే అత్యవసర చట్టం ప్రయోగం**
- **కేంద్రమంత్రులతో ప్రధాని మోదీ అత్యవసర భేటీ**
- **పెట్రో, గ్యాస్ నిల్వలు, సరఫరాలపై సమీక్ష**





**న్యూఢిల్లీ, మార్చి10 వెలుతురు:**

దేశవ్యాప్తంగా ఎల్పీజీ గ్యాస్ కొరత పెరుగుతున్న నేపథ్యంలో, కేంద్ర పెట్రోలియం శాఖ రంగంలోకి దిగింది. గ్యాస్ ఉత్పత్తిని తక్షణమే పెంచాలని ప్రభుత్వ, ప్రైవేట్ రంగ ఇంధన కంపెనీలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కనీసం 10శాతం గ్యాస్ ఉ త్పత్తిని పెంచాలని కేంద్రం ఆదేశించింది. ముఖ్యంగా అంతర్జాతీయ పరిణామాల వల్ల సరఫరాలో ఏర్పడిన ఆటంకాలను అధిగమించి, దేశీయ అవసరాలకు తగినంత స్టాక్ అందుబాటులో ఉంచాలని ప్రభుత్వం సూచించింది. సామాన్య ప్రజలకు వంట గ్యాస్ ఇబ్బందులు కలగకుండా చూడటమే ఈ నిర్ణయం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం. ఇరాన్ యుద్ధం భారత్‌లో చమురు ఆందోళనలు రేకెత్తిస్తోంది. దేశ ప్రజలకు ఇంధన, గ్యాస్ కొరత ఏర్పడకుండా కేంద్రం చర్యలు తీసుకుంటుంది. ఈ క్రమంలోనే మంగళవారం ప్రధాని నరేంద్రమోదీ కీలక భేటీ నిర్వహించారు. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురితో చర్చలు జరిపారు. ఎల్పీజీ ఉత్పత్తులు, సరఫరాపై సమీక్ష జరిపారు. ఇరాన్ యుద్ధం సామాన్యులపై ప్రభావం చూపకూడదని ప్రధాని మోదీ మంత్రులకు తెలిపారు. అలాగే యుద్ధంతో ఉత్పన్నమయ్యే అంతరాయాల గురించి చర్చించారని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. మరోవైపు పరిశ్రమల నుంచి గ్యాస్‌ను మళ్లించడం ద్వారా ప్రజలకు గ్యాస్ కొరత ఏర్పడకుండా చర్యలు తీసుకుంటున్నారు. గతంలో ఇరవై ఒక్క రోజుల తర్వాత బుకింగ్‌లు జరిగేవి, ఇప్పుడు25 రోజులకు పొడిగిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలానే ఎల్పీజీ ఉత్పత్తిని 10 శాతం పెరిగిందని కేంద్ర వర్గాలు తెలిపాయి. ఇజ్రాయెల్-అమెరికా, ఇరాన్ యుద్ధంతో హర్మూజ్ జలసంధి నుంచి నౌకల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో పెట్రోల్, డీజిల్, గ్యాస్‌కు కృత్రిమ కొరత కలగకుండా కేంద్రం ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ ప్రయోగించింది. బ్లాక్ మార్కెటింగ్, నిల్వలను నియంత్రించే ఉద్దేశంతో పెట్రోలియం శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. గతంలో దాదాపు రెండున్నర లేదా మూడు రోజుల్లో వినియోగదారులకు గ్యాస్ సరఫరా జరిగేది, ప్రస్తుత పరిస్థితుల్లో కూడా అదే సమయం పడుతుందని వర్గాలు తెలిపాయి. అన్ని శుద్ధి కర్మాగారాలు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయి, దేశవ్యాప్తంగా ప్రతిరోజూ దాదాపు 60 లక్షల సిలిండర్లు సరఫరా అవుతున్నాయని కేంద్ర వర్గాలు చెబుతున్నాయి. దేశంలో ఎల్పీజీ కొరత లేదని, సరఫరాను స్థిరీకరించామని కేంద్ర ప్రభుత్వవర్గాలు వెల్లడించాయి. వాణిజ్య సిలిండర్ల కొరత కారణంగా దేశంలో పలు హోటళ్లు, రెస్టారంట్లు మూతపడినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ ఆందోళనల నేపథ్యంలో కేంద్రం నుంచి స్పందన వచ్చింది. ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి రిఫైనరీలు ఎల్పీజీ ఉత్పత్తిని 10శాతం మేర పెంచాయని పేర్కొన్నాయి. కృత్రిమ కొరతను నిరోధించేందుకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపాయి. ఎల్పీజీ సరఫరా విషయంలో సమస్యలను అర్థం చేసుకునేందుకు చమురు మార్కెటింగ్ కంపెనీలు వివిధ రెస్టారంట్ అసోసియేషన్లతో మాట్లాడుతాయి. ఇందుకోసం ఐఓసీ, హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్‌కు చెందిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లతో ఓ కమిటీ ఇప్పటికే ఏర్పాటైంది. హోటళ్లు, రెస్టారంట్ల అవసరాలకు తగ్గట్టుగా కమిటీ సరఫరాకు ప్రాధాన్యత ఇస్తుంది. అలాగే కొన్నిరోజుల వ్యవధిలోనే దేశీయ ఎల్పీజీ ఉత్పత్తి 10 శాతం మేర పెరిగింది. ఎల్పీజీ, ఎల్ఎన్‌జీ కన్‌సైన్‌మెంట్ వివిధ వనరుల నుంచి వస్తోంది. కొత్త కన్‌సైన్‌మెంట్ కూడా వచ్చే అవకాశం ఉంది. పెట్రోలియం ఉత్పత్తుల విషయంలో మనం గతంలో సంక్షోభ పరిస్థితులు ఎదుర్కొన్నాం కానీ.. ఇప్పుడు అలాంటివి ఏమీ లేవు. ఇరాన్-ఇజ్రాయెల్ ఘర్షణకు ముందువలే భారత రిఫనరీలు పూర్తి సామర్థ్యంతో నడుస్తున్నాయి. మన ముడిచమురు దిగుమతుల్లో 70 శాతం హర్మూజ్ జలసంధి నుంచి కాకుండా ఇతర వనరుల నుంచి సమకూరుతున్నాయి. ఇక సంక్షోభం తర్వాత ఇతర దేశాల కంటే మనమే మెరుగ్గా మనం కోలుకుంటాం. అంతేగాకుండా శుద్ధిచేసిన చమురు ఎగుమతులను నియంత్రించడంపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని కేంద్ర ప్రభుత్వ వర్గాలు

## పిఠాపురంలో జనసేన ఆవిర్భావ వేడుకలు రద్దు

- **ఉమ్మడి జిల్లా, నగరం, మండల, పంచాయితీల్లోనే నిర్వహణ**
- **మార్పులను ప్రకటించిన జనసేనాని పవన్ కళ్యాణ్**

**అమరావతి,మార్చి10 వెలుతురు:**

జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మార్పులు చేపట్టినట్లు పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రకటించారు. ఈ నెల 14వ తేదీన పిఠాపురంలో జరగప తలపెట్టిన రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఎండల తీవ్రత కారణంగా పిఠాపురం ఆవిర్భావ సభను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు పవన్ కళ్యాణ్ వివరించారు. ఈసారి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఉమ్మడి జిల్లా, నగరం, మండల కేంద్రం, పంచాయతీల్లో ఘనంగా నిర్వహించాలని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. మార్చి 14 జనసైనికులకు, వీర మహిళలకు, పార్టీ నాయకులకు పండగ లాంటి రోజని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం అన్నారు. పార్టీ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని జనసైనికులు, వీర మహిళలు, నాయకులు, ఉద్యమ సభ్యత్వం పొందినవారి సమక్షంలో ఎగురవేయాలని సూచించారు. పార్టీ సైద్ధాంతిక బలం, రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఏ విధంగా ముందుకు వెళ్తుందో పార్టీ శ్రేణులకు, ప్రజలకు వివరించాలన్నారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని జనసేన అధినేత పిలుపునిచ్చారు. రక్తదాన శిబిరాలు, ఆహార వితరణ, పర్యావరణ



సంబంధిత కార్యక్రమాలు నిర్వహించాలని పవన్ సూచించారు. ఎండల తీవ్రత నేపథ్యంలో రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని మార్చినట్లు జనసేన అధినేత తెలిపారు. ఈ దఫా జనసేన పార్టీ ఆవిర్భావ వేడుకలను రాష్ట్ర స్థాయిలో పిఠాపురంలో నిర్వహించాలని తొలుత నిర్ణయించామని.. వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా ఉంటాయనే రిపోర్టులను పరిగణనలోకి తీసుకుని.. అందుకు అనుగుణంగా వేడుకల నిర్వహణ స్వరూపాన్ని మార్చామని వివరించారు. ఆవిర్భావ వేడుకలను రాష్ట్ర స్థాయి కార్యక్రమంగా కాకుండా జిల్లా, సిటీ, మండల కేంద్రాల్లో నిర్వహిస్తున్నామన్నారు. కార్యకర్తల్లో ఉన్న ఉత్సాహాన్ని కొనసాగించేలా ఎక్కడికక్కడ స్థానికంగా వేడుకలను ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశించారు.

# చెరువుల సంరక్షణ తోనే నగర భవిష్యత్

**- కూకట్ పల్లి సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన సత్యం శ్రీరంగం..**



**కూకట్ పల్లి మార్చి 10 వెలుతురు:**

నగర అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణలో చెరువుల సంరక్షణ కీలకమని పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. హైడ్రా పునరుద్ధరించిన కూకట్ పల్లి నల్లచెరువు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూకట్‌పల్లి నియోజకవర్గానికి సంబంధించిన పలు స్థానిక సమస్యలపై ఆయన వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీరంగం మాట్లాడుతూ చెరువులను కాపాడితేనే నగరానికి భవిష్యత్తు ఉంటుందని, ఈ దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. కూకట్‌పల్లి హైదరాబాద్ లో అత్యంత ప్రాధాన్యత కలిగిన నియోజకవర్గాలలో ఒకటిగా నిలిచిందన్నారు. విద్యార్థులు, ఉద్యోగులు అధికంగా నివసించే ప్రధాన విద్యా, నివాస కేంద్రంగా ఇది విస్తృతంగా అభివృద్ధి చెందిందని వివరించారు. అదేవిధంగా ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులు కూకట్ పల్లి నుంచి హైటెక్ సిటీ ఐటీ కారిడార్ కి ప్రయాణిస్తున్న నేపథ్యంలో మెరుగైన మౌలిక సదుపాయాలు, రవాణా కనెక్టివిటీ అవసరం అత్యంత కీలకమైందని అన్నారు. కూకట్ పల్లిలో విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో నివసిస్తున్న నేపథ్యంలో అథ్లెటిక్స్, క్రికెట్, వాలీబాల్, త్రోబాల్, ఇండోర్ బ్యాడ్మింటన్ కోర్టులు, ఫిట్‌నెస్ సదుపాయాలతో కూడిన సమగ్ర క్రీడా సముదాయం ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. దీని ద్వారా యువతలో క్రీడా ప్రతిభను ప్రోత్సహించవచ్చని అన్నారు. భారీ వర్షాలు పడినప్పుడు కూకట్ పల్లి, బాలానగర్ ప్రాంతాల్లో అనేక నాలాలు పొంగిపొర్లి సమీప నివాసితులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. శాశ్వత ఆర్‌సీసీ రిటైనింగ్ గోడలు నిర్మించడం, చెత్త నివారణ వ్యవస్థలు ఏర్పాటు చేయడం ద్వారా పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచి వరద ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. నాలా డ్రైనేజీ వ్యవస్థను బలోపేతం చేసి, హుస్సేన్ సాగర్ వరకు సజావుగా నీటి ప్రవాహం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇది భారీ వర్షాల సమయంలో వరదలను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. కూకట్ పల్లిహైటెక్ సిటీ మార్గంలో రోజువారీగా ప్రయాణించే ప్రజలు తీవ్ర ట్రాఫిక్ సమస్యలను ఎదుర్కొంటున్నారని, సిగ్నల్ రహిత కారిడార్‌లు, మెరుగైన రోడ్డు మౌలిక సదుపాయాలు, ఆధునిక ప్రజా రవాణా వ్యవస్థలను అభివృద్ధి చేయడం ద్వారా ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుందని సూచించారు. పర్యావరణ స్థిరత్వాన్ని పెంపొందించేందుకు పట్టణ గ్రీన్ పార్కులు, ఎకో పార్కులు, వాకింగ్ ట్రాక్‌లు, సరస్సుల చుట్టూ వినోద ప్రదేశాలను అభివృద్ధి చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు, యువత, వృద్ధులకు ఇవి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. అలాగే ఉడాసిన్ ముట్‌కు చెందిన భూమిని ప్రజల ప్రయోజనం కోసం పెద్ద ఎకో పార్క్‌గా అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కూకట్ పల్లిలో అధికంగా ఉన్న విద్యార్థుల దృష్ట్యా ఆధునిక సాంకేతికత, ఉపాధి ఆధారిత శిక్షణ, వ్యవస్థాపకతపై దృష్టి సారించే ప్రభుత్వ మద్దతుతో కూడిన నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కూడా ఆయన సూచించారు. దీనివల్ల యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. హైదరాబాద్ అభివృద్ధిలో కూకట్ పల్లి ఎల్లప్పుడూ ముఖ్యమైన పాత్ర పోషించిందని, ముఖ్యమంత్రి దార్శనిక నాయకత్వంలో ఈ కార్యక్రమాలు అమలైతే మౌలిక సదుపాయాలు బలోపేతం అవడంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. ఇదే సమయంలో నల్లచెరువు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, మహిళా సోదరీమణులకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## సావిత్రి భాయి పూలే స్ఫూర్తితో మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు సబ్ కోటా కోసం పోరాడుదాం

**- మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 129 వ వర్ధంతి కార్యక్రమంలో బిసి జేపీసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు మార్చి 10:**

భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి సందర్భంగా బీసీ మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తారకేశ్వరి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళ విద్యకు ముఖ్యంగా దళిత అనగారిన వర్గాల వారికి పునాది వేసిన గొప్ప మహానీయురాలని విద్య ద్వారానే సమాజంలో సమాన హక్కులు పొందగలమని మహిళల చదువుతూనే ఈ దేశ భవిష్యత్తు ను మార్చగలమని తెలుసుకొని స్వయంగా ఈమె పాఠాలు నేర్చుకొని అణగారిన వర్గాల కోసం పాఠశాలలు నెలకొల్పిన గొప్ప మహానుభావురాలని అన్నారు. సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు సబ్ కోటా సాధించుకోవాలని అన్నారు. అందరికీ విద్య సామాజిక న్యాయం కోసం ఆమె చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో సంధ్య గూడూరు భాస్కర్ గోదా రవీందర్ రేణుక విజయలక్ష్మి ఇంద్ర ం అధికారులు పాల్గొన్నారు

## సావిత్రి భాయి పూలే స్ఫూర్తితో మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు సబ్ కోటా కోసం పోరాడుదాం

**- మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 129 వ వర్ధంతి కార్యక్రమంలో బిసి జేపీసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు మార్చి 10:**

భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళ విద్యకు ముఖ్యంగా దళిత అనగారిన వర్గాల వారికి పునాది వేసిన గొప్ప మహానీయురాలని విద్య ద్వారానే సమాజంలో సమాన హక్కులు పొందగలమని మహిళల చదువుతూనే ఈ దేశ భవిష్యత్తు ను మార్చగలమని తెలుసుకొని స్వయంగా ఈమె పాఠాలు నేర్చుకొని అణగారిన వర్గాల కోసం పాఠశాలలు నెలకొల్పిన గొప్ప మహానుభావురాలని అన్నారు. సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు సబ్ కోటా సాధించుకోవాలని అన్నారు. అందరికీ విద్య సామాజిక న్యాయం కోసం ఆమె చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు

## చూసేయ్ జాగా.... వేసేయ్ పాగా..

**- పాపిరెడ్డి నగర్ లో కులసంఘం పేరుతో రోడ్డు కబ్జా చేసి అక్రమ నిర్మాణం..**

**- అడ్డుకోవాలంటూ డీసీ కి వెల్ఫేర్ సభ్యుల ఫిర్యాదు...**



**కూకట్ పల్లి మార్చి 10 వెలుతురు:**



భూముల ధరలు విపరీతంగా పెరుగడంతో ఆక్రమణలకు హద్దూ అదుపు లేకుండా పోతుంది. ప్రభుత్వ స్థలాలను తమ సొంత స్థలాలుగా భావిస్తూ పాగా వేస్తున్న ఆక్రమణదారులు రోడ్డు ను సైతం వదలడం లేదు. ఆల్విన్ కాలనీ సర్కిల్ , వెంకటేశ్వర నగర్ డివిజన్ లోని పాపిరెడ్డి నగర్ 5వ, రోడ్ బ్లాక్. సి లో రోడ్డు ను యదేచ్ఛగా కబ్జా చేస్తూ కుల సంఘం పేరుతో భవనాన్ని నిర్మించడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయితే ఆ భవనం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారడం తో బస్తీ వాసులు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. గతంలో అధికారులకు వినతులు అందించడంతో నిర్మాణం పనులు నిలిచిపోయాయి. ఇటీవల భవన నిర్మాణం పూర్తి చేసుకుని మళ్ళీ మందుబాబులకు అడ్డాగా మారడంతో విషయం తెలుసుకున్న చంద్రారెడ్డి మంగళవారం బస్తీ నేతలు, కాలనీ వాసులతో కలిసి ఉప..కమిషనర్ చాముండేశ్వరి కి వినతి పత్రాన్ని అందిస్తూ అక్రమ నిర్మాణాన్ని కూల్చి వేసి బస్తీ ప్రజలకు రోడ్డు సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బస్తీ నేతలు భగవంత రెడ్డి , కె. వెంకటేష్, ఏ.ప్రభాకర్, పి.శంకర్ రెడ్డి, డి.తిరుపతి రెడ్డి, ఏం.కనకా రెడ్డి, జి.శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుషాయిగూడలో హనుమాన్ విగ్రహ నిర్మాణానికి రూ.1,11,111 విరాళం

**కాప్రా, మార్చి 10 (వెలుతురు):**



మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా కుషాయిగూడలో నిర్మాణం లో ఉన్న హనుమాన్ స్వామి విగ్రహ నిర్మాణానికి సామాజిక సేవకులు ముందుకు వస్తున్నారు. ఈ నేపథ్యంలో కాప్రా కాపు కులాల ఐక్యవేదిక అధ్యక్షుడు, బీజేపీ సీనియర్ నాయకుడు జి.వి.ఎన్. రావు తమ వంతు సహాయంగా రూ.1,11,111 విరాళాన్ని అందజేశారు. ఈ మొత్తాన్ని మంగళవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధి చల్లా ప్రభాకర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా జి.వి.ఎన్. రావు మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. దేవాలయాలు కేవలం భక్తి భావాన్ని మాత్రమే కాకుండా సమాజంలో సత్సంకల్పాలు, సేవా భావాన్ని పెంపొందించే కేంద్రాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. కుషాయిగూడలో నిర్మాణంలో ఉన్న హనుమాన్ స్వామి విగ్రహం భక్తులకు ఆధ్యాత్మిక శక్తిని అందించే పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. దేవాలయాల అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణలో ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు. సమాజంలోని దాతలు, భక్తులు ముందుకు వచ్చి విగ్రహ నిర్మాణానికి సహకరించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ ముదిరాజు, కృష్ణవేణి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య సాగింది.

## బెర్లిన్‌లో తెలంగాణ పర్యాటక వైభవం

**- ఐ టీ బీ బెర్లిన్2026లో తెలంగాణ టూరిజం స్టాల్ ఆకర్షణ**





**హైదరాబాద్ వెలుతురు మార్చి 10:**

జర్మనీలోని బెర్లిన్ నగరంలో నిర్వహించిన ప్రతిష్టాత్మక ఐ టీ బీ బెర్లిన్2026 అంతర్జాతీయ పర్యాటక ప్రదర్శనలో తెలంగాణ టూరిజం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ప్రదర్శనలో తెలంగాణ పర్యాటక శాఖ తరఫున టీజీటీడీసీ జీఎం మాన్వి జగన్, టూరిజం కన్సల్టెంట్ డిల్లీశ్వరి ఆల్యాన పాల్గొని రాష్ట్ర పర్యాటక అవకాశాలను ప్రపంచానికి పరిచయం చేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద ట్రావెల్ ట్రేడ్ షోగా గుర్తింపు పొందిన ఈ ప్రదర్శనలో తెలంగాణ టూరిజం ఏర్పాటు చేసిన స్టాల్‌ను కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, జర్మనీలో భారత రాయబారి అజిత్ గుప్తే లాంఛనంగా ప్రారంభించారు. అంతర్జాతీయ పర్యాటకులను, పెట్టుబడిదారులను ఆకర్షించే లక్ష్యంతో స్టాల్‌ను వినూత్నంగా రూపొందించారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకలైన బతుకమ్మ, బోనాలు పండుగలతో పాటు గిరిజన కళారూపాలను డిజిటల్ స్క్రీన్ల ద్వారా ప్రదర్శించారు. ముఖ్యంగా విదేశీ యువతులు స్టాల్ వద్ద బతుకమ్మ ఆడటం సందర్శకులను ఆకట్టుకుంది. ప్రపంచ ప్రఖ్యాత హైదరాబాద్ బిర్యానీతో పాటు నగరంలోని ఇతర వంటకాల గురించి సందర్శకులకు వివరించారు. అలాగే రాష్ట్రంలోని అటవీ ప్రాంతాలు, జలపాతాలు, పర్యాటక కేంద్రాలు, అభివృద్ధి చెందుతున్న మెడికల్ టూరిజం, వెల్నెస్ టూరిజం అవకాశాలపై సమాచారం అందించారు. ఈ సందర్భంగా తెలంగాణను ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దే లక్ష్యంతో సుమారు 20 మంది అంతర్జాతీయ పర్యాటక సంస్థల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. వీరిలో ఫ్రాంకీ సిల్వియా (కోంటా కాంగ్రెస్), థామస్ బోమ్కేస్ (మైస్, డైవర్సిటీ టూరిజం) తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ పర్యాటక అవకాశాలను వారు ప్రశంసిస్తూ తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. టీజీటీడీసీ ఎండీ వల్లూరు క్రాంతి వర్చువల్ మాధ్యమం ద్వారా సమావేశాలకు హాజరయ్యారు.

## మేమెంతో మాకంతా - మీరిచ్చిన హామీ 42% అమలు చేయాలి

ఉస్మానియా యూనివర్సిటీ, వెలుతురు ప్రతినిధి మార్చి 10: ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ కొండా నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో బీసీ లకు రిజర్వేషన్లు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన 42% రిజర్వేషన్ బిల్లులను రాజ్యాంగ రక్షణ కొరకు 9వ షెడ్యూల్లో చేర్చాలని కోరారు అందరిని ఐక్యం చేసి సాధించడమే 42% రిజర్వేషన్ కో-ఆర్డినేషన్ కమిటీ" ముఖ్య ఉద్దేశం అన్నారు . జాతీయ జనాభా లెక్కలలో కులాల వారీగా లెక్కలు సేకరించాలి జుఔా రిజర్వేషన్లను తీసివేయాలి కోరారు అనంతరం ప్రొఫెసర్ రాములు సార్ మాట్లాడుతూ భారతీయ విశ్వవిద్యాలయాల్లో యు జి సి సమానత్వ చట్టం- 2026 అమలు చేయాలని . మహిళా రిజర్వేషన్ల లో బీసీలకు సబ్ కోటా కేటాయించాలి ! రాష్ట్రంలో బీసీ లకు సబ్ ప్లాన్ అమలు చేయాలి బీసీ లకు ప్రత్యేక రక్షణ చట్టం చేసి అమలు చేయాలి మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్లను ఉప కులాల వారీగా ా, దీ, జ, ఐ ల ప్రకారం అమలు చేయాలి . అత్యంత వెనుకబడిన కులాల వారికి ప్రత్యేక కేటాయింపులు చేసి అభివృద్ధి చేయాలని అన్నారు ఆర్ ఎల్ మూర్తి మాట్లాడుతూ బీసీ సంక్షేమ హాస్టళ్ల సౌకర్యాలను పెంచాలి స్కాలర్షిప్ లు, మెస్ బిల్లులు, కాస్మొటిక్ ఛార్జీలు పెంచాలని భూమిలేని ప్రతి బి.సి.కుటుంబానికి రెండు ఎకరాల భూమి పంచాలి .బి.సి.విద్యార్థులకు జనాభా దామాషా ప్రకారం విదేశీ విద్యకు స్కాలర్ షిప్స్ మంజూరు చేయాలి అని అన్నారు. ,డాక్టర్ అవ్వారు వేణు కుమార్‌లి మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ సాధించుటకు రాజకీయ పార్టీల నిర్దిష్టమైన వైఖరి, సామాజిక ప్రజా సంఘాల వైఖరి మరియు విద్యార్థి నిరుద్యోగ యువతరం తో ఎప్పటికప్పటికీ చర్చించడం. "సవాళ్లు ఎదుర్కొంటూ






ముందు అడుగు వేయడం" ద్వారా మన వాటా కోసం, ఆత్మగౌరవం కోసం, అధికారం కోసం ఐక్యమవుదాం భావ సారుప్యత గల వ్యక్తులతో , సంస్థలతో చర్చించుకుందాం! సమన్వయంతో ఇంటింటికి ఉద్యమ కార్యాచరణ తో పోదాం అన్ని రాజకీయ పునరేకీకరణ ఆలోచనతో ప్రత్యామ్నాయ రాజకీయ వేదిక నిర్మిద్దాం! భవిష్యత్ తరం కొరకు పాటుపడదామని అన్నారు... ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ,భూషణ్ , ప్రియా,స్వాతి, విద్యార్థి మల్లేశ్వరి తదితర విద్యార్థి నాయకులు తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## మేడ్చల్ లోని శ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్.

**కుత్బుల్లాపూర్ మార్చి 10 (వెలుతురు ప్రతినిధి):**



మేడ్చల్ శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు మంగళవారం ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు శ్రీశైలం గౌడ్ హాజరయ్యి ఆ రెణుక ఎల్లమ్మ తల్లి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు కృపా కటాక్షాలు,ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ ని శాలువాతో సత్కరించి ఆ అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు స్థానిక గౌడ సంఘం సభ్యులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు భక్తులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి ఆలయ ప్రత్యేక పూజలో పాల్గొన్న మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి.



**కుత్బుల్లాపూర్ మార్చి 10 (వెలుతురు ప్రతినిధి):**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ లో మంగళవారం జరిగిన శ్రీ శ్రీ శ్రీ గొల్ల కేతమ్మ బలిజ మేడలమ్మ సమేత మల్లికార్జున స్వామి దేవాలయ కమిటీ ఆహ్వానం మేరకు ప్రత్యేక పూజలో పాల్గొన మాజీ పార్లమెంట్ సభ్యులు అంజన్ కుమార్ యాదవ్ మరియు మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణ యాదవ్, జక్కుల మల్లేష్, సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి, బోట్ల విజయకుమార్ మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ రామాంజనేయులు మరణం బాధాకరం

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.**



**కుత్బుల్లాపూర్ మార్చి 10 (వెలుతురు ప్రతినిధి):**

జగతగిరిగుట్ట శాఖ సిపిఐ నాయకులు కామ్రేడ్ రామాంజనేయులు గుండెపోటుతో మరణించడం వల్ల నేడు వారి మృతదేహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి,వారి కుటుంబానికి సానుభూతి ని ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామాంజనేయులు సిపిఐ పార్టీ ఇచ్చే అన్ని పిలుపులో స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం కొరకు పనిచేసాడని,దుర్గయ్య మరణం రోజున చాలా బాధపడి ఇలాంటివి భవిష్యత్తులో జరుగోద్దని అభిప్రాయం వ్యక్తం చేసిన కొద్దిరోజుల్లోనే తమ నుండి దూరం కావడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి స్వామి, సహాయ కార్యదర్శులు రాములు,హరినాథ్ రావ్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్,ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబు,సిపిఐ నాయకులు బక్కరి మల్లేష్, ఇమామ్,నర్సింహా, చారి,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గాలికుంటు టీకాల కార్యక్రమం ప్రారంభం



**నార్కట్ పల్లి వెలుతురు మార్చి 10:** తెలంగాణ ప్రభుత్వము చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 8వ విడత ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం 10.03.2026 నుండి 09.04.2026 వరకు నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమాన్ని ఈ రోజు 10.03.2026 న నార్కెట్‌పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ రోజు మొత్తం 97 పశువులకు ఉచితంగా గాలికుంటు టీకాలు వేయడం జరిగింది. అందులో 9 గొ జాతి, 88 గేదె జాతి పశువులు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో నార్కెట్‌పల్లి గ్రామ పాలకవర్గ సభ్యులు, మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎ. రవి, అమ్మనబోలు పశువైద్యుడు డాక్టర్ భార్గవ సంతోష్, ఎ.వా.వా. చింతా యాదయ్య, వా.వా.వా. రియాజ్, అటెండర్ రియాజ్ మరియు పశుపోషకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎ. రవి మాట్లాడుతూ మండలంలోని అన్ని పశుపోషకులు తమ పశువులకు తప్పనిసరిగా గాలికుంటు టీకాలు వేయించుకుని పశువులను గాలికుంటు వ్యాధి నుంచి రక్షించుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## పారిశుద్ధ్య వారోత్సవాల్లో మురికి కాల్వల శుభ్రపరిచే కార్యక్రమం



**నార్కట్ పల్లి వెలుతురు మార్చి 10:** ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న పారిశుద్ధ్య వారోత్సవాల సందర్భంగా చెరువుగట్టు గ్రామంలో మురికి కాల్వలను పారిశుద్ధ కార్మికులచే శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నేతకానీ కృష్ణయ్య, ఉప సర్పంచ్ ఆమనగంటి జలంధర్ రెడ్డి మరియు గ్రామ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నస్నూరు రవీందర్ రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ నేతకానీ కృష్ణయ్య గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురికి కాల్వల్లో చెత్త వేయకుండా జాగ్రత్తలు పాటించాలని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**నార్కట్ పల్లి వెలుతురు మార్చి 10:** నార్కెట్‌పల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 200506 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆనందంగా జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ చదువుకున్న రోజుల జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ సంతోషంగా పంచుకున్నారు. పాఠశాలలో గడిపిన మధుర క్షణాలను, గురువుల మార్గదర్శకతను స్మరించుకుంటూ పరస్పరం అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాణి, శంకరమ్మ, ప్రసన్న, సరిత, వనజాత, శారద, ప్రదీప్, సురేష్, నర్సింహ, సైదులు, స్వామినందన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వాఔూచీ ఫౌండర్ సత్తి రెడ్డి సార్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగింది.

## రామన్నపేట పద్మశాలి కాలనీలో వాటర్ ట్యాంక్ నిర్మించాలి.



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 10:** ఇంటింటా సిపిఎం కార్యక్రమాన్ని మంగళవారం రోజున పద్మశాలి కాలనీలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు మాట్లాడుతూ వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని నీటి కొరతను నివారించేందుకు, పద్మశాలి కాలనీలో నూతన వాటర్ ట్యాంక్ ను నిర్మించాలి. జియో ట్యాగ్ తో సంబంధం లేకుండా చేనేత కార్మికులకు పెన్షన్ ఇవ్వాలి. నీ వారు డిమాండ్ చేశారు. ఈనెల 16.వ తేదీన ప్రభుత్వ ఆసుపత్రి 100 పడకల స్థాయి పెంచాలని నీ రవధిక నిరాహార దీక్షలు చేపడుతున్నామని దీనికి ప్రజలంతా మద్దతు ఇవ్వాలని దీక్షలో పాల్గొనాలని .40 కోట్లు నిధులు కేటాయించి .హాస్పటల్ పక్క భవనాలు నిర్మించాలని వైద్య సేవలు మెరుగుపరచాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం పట్టణ కార్యదర్శి లెనిన్ మండల కమిటీ సభ్యులు భావడ్లపెల్లి బాలరాజు, గోరిగే సోములు, కార్మిక సంఘ నాయకులు పల్లె సత్యం సబ్ శాఖ కార్యదర్శి గంజి అశోక్, కడారి రాములు, అప్పం సంతోష్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జున స్కూల్ లో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 10:** మండల కేంద్రంలోని నాగార్జున స్కూల్ లో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అగ్నిప్రమాదాల నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ఆందోళన చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు,పెట్రోల్ పంపులలో మంటలు చెలరేగినప్పుడు వాటర్ కాకుండా ఇసుక,కార్బన్ డై ఆక్సైడ్,ఫోమ్ ద్వారా అదుపుచేస్తారన్నారు.భవనాల్లో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు వెలువడే దట్టమైన పొగ కారణంగా ఆక్సిజన్ అందక ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఈ సమయంలో చేతి రుమాలు మన ముఖానికి చుట్టుకొని నేలపై ప్రాకుతూ ప్రమాదం నుండి భయపడాలని సూచించారు. ఫైర్ ఇంజన్ లో వాటర్ ఫిల్లింగ్ ఇతర ఉపకరణాలు ఎలా ఉపయోగిస్తారో విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరెస్పాండెంట్ డాక్టర్ నాగరాజు.ఎన్,ఫైర్ స్టేషన్ ఆఫీసర్ మధుసూధన్ రెడ్డి,లీడింగ్ ఫైర్ ఫైటర్ ఆర్.భీకు, డ్రైవర్ కాశీరాం, ఫైర్ ఫైటర్స్ జే.వెంకటేశ్వర్లు, సిచ్.మధు, పాఠశాల బోధన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరిమణులకు దుస్తుల పంపిణీ నిర్వహించిన పావని రవీందర్

### ముఖ్య అతిథిగా పాల్గొన్న - కాట సుధా శ్రీనివాస్ గౌడ్



**భారతి నగర్ వెలుతురు మార్చి 10:** పవిత్రమైన రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఎల్ఐజి ప్రాంతంలో మాజీ కౌన్సిలర్ శ్రీమతి పావని రవీందర్ గారి ఆధ్వర్యంలో ముస్లిం సోదరిమణులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కాట సుధా శ్రీనివాస్ గౌడ్ గారు హాజరై దుస్తులు పంపిణీ చేశారు. రంజాన్ మాసం సేవా భావానికి, దాతృత్వానికి ప్రతీకగా నిలుస్తుందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ప్రజల మధ్య సోదర భావం పెంపొందించడానికి ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు, నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులు ప్రారంభం

- గంగాపురం గ్రామ సర్పంచ్ కాళీ మంజుల ఆంజనేయులు





**గుండాల మార్చి 10,(వెలుతురు):** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం గంగాపురం గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన గ్రామ సర్పంచ్ కాళీ మంజుల ఆంజనేయులు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాన్ని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరియు భువనగిరి పార్లమెంట్ శాసనసభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి సహకారంతో గంగాపురం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేస్తానని తెలియజేశారు ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా ప్రభుత్వం ఎల్లవేళలా గ్రామాల అభివృద్ధి పథంలో అన్ని రంగాలలో ముందంజ ఉంచడంలో ప్రజా ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చంద్రగిరి వెంకన్న, వార్డు సభ్యులు గౌసియా,భూష శేఖర్,అంజయ్య,కృష్ణయ్య,గొల్లపల్లి సురేష్,అల్వాల రమ,కాళీ సుమలత, మాజీ సర్పంచులు గార్లపాటి సోమిరెడ్డి, దార సైదులు, గ్రామ పెద్దలు యువకులు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మునుగోడు జిల్లా పరిషత్ పాఠశాలకు 3 బీరువాలు 6 కార్పెట్లు అందజేసిన సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్

- పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తా
- సర్పంచ్ రమాదేవి నరసింహ గౌడ్







**మునుగోడు వెలుతురు మార్చి 10 :** చదువుకున్న పాఠశాల పై ప్రేమతో పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తూ .. సమాజంలో అసమానతలు మీద అలుపెరగని పోరాటం చేసి మహిళల హక్కుల కోసం విశేష కృషి చేసిన గొప్ప మహనీయురాలు భారతదేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా మునుగోడు జిల్లా పరిషత్ పాఠశాలకు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ పాఠశాలలో సౌకర్యార్థం పాఠశాలకు మూడు బీరువాలు మరియు విద్యార్థులు స్టడీ అవర్ లో మైదానంలో కూర్చొని చదువుకోవడానికి ఆరు కార్పెట్లు తమ సొంత వ్యయంతో అందజేశారు.. అడగకముందే పాఠశాలపై ఉన్న ప్రేమతో విద్యార్థులకు సౌకర్యార్థం బీరువాలు,కార్పెట్లు అందజేయడం పట్ల పాఠశాల సిబ్బంది అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.. సర్పంచ్ ను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు పాఠశాల అభివృద్ధికి ముందుకు రావాలని కోరారు.. పాఠశాలలో సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి మహిళా ఉపాధ్యాయులు విద్యార్థినిలతో కలిసి సర్పంచ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.పాఠశాల తరుపున సర్పంచ్ దంపతులను ఘనంగా సన్మానించారు. .మహిళ టీచర్లను,సిబ్బందిని సర్పంచ్ శాలువాలతో సన్మానించారు... పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల ప్రసాద్, ఉపాధ్యాయులు కే సత్తిరెడ్డి, రత్నయ్య, అన్నపురెడ్డి, వెంకటేశ్వర్లు, బాబురావు, రాజేశ్వర్,మహిళ ఉపాధ్యాయులు విద్యార్ధిని విద్యార్థులు పాల్గొన్నారు..

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మృతదేహాలను సందర్శించి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

- లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే





**భువనగిరి మార్చి, 10 (వెలుతురు న్యూస్ ):** లిభువనగిరి మండలం బిఎన్ తిమ్మాపురం గ్రామస్తులు నిన్న సాయంత్రం వడపర్తి క్రాస్ రోడ్డు వద్ద ప్రమాదానికి గురై ఒకే కుటుంబానికి చెందిన తల్లి ఇద్దరు కుమారులు మృతి చెందడంతో గ్రామమంతా విషాద ఛాయలు అమ్ములు కోవడం జరుగుతుంది గ్రామ సర్పంచ్ ఎడ్ల వెంకటరెడ్డి గారి నేతృతంలో మృతి చెందిన మృతదేహాలకు పోస్టుమార్టం చేయించి దహన సంస్కారాల కొరకు ఏర్పాట్లు చేయడం జరిగింది భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మృతి చెందిన మృతదేహాలను సందర్శించి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది ఒకే కుటుంబంలో ముగ్గురు చనిపోవడంతో చిన్న కుమారుడిని వారి తండ్రిని ఓదార్చే ధైర్యంగా ఉండాలని అన్ని విధాలుగా మేము సర్పంచ్ అండగా ఉంటామని మనోధైర్యం చెబుతూ ఒక లక్ష రూపాయలు వెంటనే ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎడ్ల సత్తిరెడ్డి గారు భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ మాజీబిఎంపిటిసి ఉడుత శారదా ఆంజనేయులు,రావుల నందు,మల్లేష్,వార్డు మెంబర్ జిన్న నర్సింహ,మాజీ సర్పంచ్ పిన్నం రాజు, నకిరేకంటి నర్సింహ,దొంకేన శేఖర్,హరిశంకర్, రాందాస్ మోర నర్షి రెడ్డి, రాం రెడ్డి, గ్రామ నాయకులు పాల్గొన్నారు


## సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

- మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన మహనీయురాలు...
- ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై. నరోత్తం...



**జహీరాబాద్ వెలుతురు మార్చ్ 10:** సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై. నరోత్తం ఆధ్వర్యంలో మంగళవారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లోని వారి కార్యాలయంలో ఘనంగా నివాళుల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వై. నరోత్తం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వై. నరోత్తం మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళల విద్యకు పునాది వేసిన గొప్ప సామాజిక సంస్కర్త అని పేర్కొన్నారు. ఆడబిడ్డల చదువు కోసం, మహిళల అభ్యున్నతి కోసం ఆమె చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని అన్నారు. ఆ కాలంలో ఎన్నో అవరోధాలు, సామాజిక అడ్డంకులు ఉన్నప్పటికీ మహిళలకు విద్యను అందించాలనే సంకల్పంతో ఆమె పోరాటం సాగించారని తెలిపారు. మహిళలు చదువుకుంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని నమ్మి సావిత్రిబాయి పూలే తన జీవితాన్ని విద్యా సేవకు అంకితం చేశారని చెప్పారు. మహిళల సాధికారత, సమాన హక్కుల కోసం ఆమె చేసిన సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని మహిళల విద్య, సమానత్వం కోసం కృషి చేయాలని వై. నరోత్తం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు స్వామి దాస్, రాచన్న, శివ కుమార్, ఎస్. గోపాల్, జి. మల్లేశం, భూమ్ రెడ్డి, ఎస్. వెంకట్, చెంగల్ జైపాల్, సంగన్న, ఎం. జైపాల్, శ్రీనివాస్, లాజర్ తదితరులు పాల్గొని సావిత్రిబాయి పూలేకు నివాళులు అర్పించారు.

## మనస్థాపానికి గురై మిర్యాల బాలరాజు మృతి



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 10:** వెల్లంకి గ్రామానికి చెందినా మిర్యాల అంజలి తన భర్త మిర్యాల బాలరాజు వయస్సు 39 సంవత్సరాలు అను అతను చేనేత పని చేసుకుంటూ జీవిస్తున్నాడు. చేనేత పని గురించి ఐదు సంవత్సరాల క్రితం భువనగిరి లోని ఫైవ్ స్టార్ ఫైనాన్స్ కంపని లో మూడు లక్షల యాభై వేల రూపాయలను డబ్బులు అప్పు తీసుకున్నాడు. అట్టి అప్పుకు ప్రతి నెల ఈఎంఐ లు కట్టినాడు. గత రెండు నెలల నుండి నేత పని నడవక పోవడం తో ఈఎంఐ లు కట్టలేక పోయినాడు. దాంతో మనస్తాపానికి గురై ఈ రోజు ఉదయం ఇంట్లో ఎవరు లేని సమయం లో గుర్తు తెలియని పురుగుల మందు త్రాగి చని పోయినాడు. అని పిర్యాదు రాగా కేసు నమూదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నాము.

# మున్సిపల్ నూతన పాలకవర్గాలకు ఘన సన్మానం

- సేవా దృక్పథంతో పనిచేసేవారికి పార్టీ అండ...
- టీఎస్ఐడీసీ మాజీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్...





**జహీరాబాద్ వెలుతురు మార్చి 10:** పార్టీని నమ్ముకుని సేవా దృక్పథంతో రాజకీయాలు చేసే వారికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉండి ఆదుకుంటుందని టీఎస్ఐడీసీ మాజీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్ అన్నారు. సోమవారం రాత్రి మొయినాబాద్‌లోని తన ఫామ్ హౌస్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు అనంతరం సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా. ఉజ్వల్ రెడ్డిలతో కలిసి జహీరాబాద్, కోహిర్ మున్సిపాలిటీల నూతన పాలకవర్గాలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహమ్మద్ తన్వీర్ మాట్లాడుతూ తన తండ్రి, మాజీ మంత్రి మహమ్మద్ ఫరీదోద్దీన్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. ఆయన బాటలోనే ప్రజాసేవలో ముందుకు సాగుతూ ఆయన ఆశయ సాధన కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. రంజాన్ పవిత్ర మాసంలో జహీరాబాద్ నియోజకవర్గంలోని ప్రముఖ నాయకులు, కార్యకర్తలతో కలిసి తన ఫామ్ హౌస్‌లో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తన తండ్రి అభిమానులు, శ్రేయోభిలాషులు దూర ప్రాంతాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో హాజరవడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని తెలిపారు. ఈ సందర్భంగా జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్, కోహిర్ మున్సిపల్ వైస్ చైర్మన్ హన్నాన్ జావిద్ లతో పాటు గెలుపొందిన కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు. అనంతరం రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రవక్త సయ్యద్ నిజాముద్దీన్ ఖాద్రి అల్ జిలాని సాకీబ్, మిర్జా ఇండస్ట్రీస్ నిర్వాహకులు మీర్జా నిసార్ అలీ బేగ్, సోయబ్ మీర్జా, సోహెల్, జహీరాబాద్ నియోజకవర్గంలోని వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు మహమ్మద్ అయూబ్, షాకీర్ వస్తాద్, మహమ్మద్ నసీర్, శ్రీకాంత్ రెడ్డి, బీజీ సందీప్, ప్రసాద్ రెడ్డి, రామ్‌లింగా రెడ్డి, జర్నలిస్టు సంఘాల నాయకులు సయ్యద్ మహబూబ్ అలీ, ఎజాస్ పాషా, పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి శుక్లవర్ధన్ రెడ్డి, నరసింహారెడ్డి, నాగిరెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, అబ్దుల్ బాసిత్, మాజీ ఎంపీటీసీ సంతు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ భక్తాంజనేయ స్వామి వార్షికోత్సవాలు



**మోత్కూర్, మార్చి 10,(వెలుతురు న్యూస్ ):**
రాగిభావి శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం 14వ వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలను మంగళవారం పురోహితులు భాస్కరభట్ల శివానంద శర్మ ఆలయ ప్రతినిధి పసునూరి చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా మంగళ వాయిద్యాలు మామిడి తోరణాలతో గుడిని అలంకరించి అనంతరం గణపతి పూజ, స్వస్తివాచనం, ఆంజనేయ స్వామికి సింధూరం అలంకరించారు. అనంతరం గణపతి, నవగ్రహాల, మృత్యుంజయ, రుద్ర హనుమాన్, గాయత్రీ రామ, దుర్గా హోమాలు, పూర్ణాహుతి, శిఖర పూజ, గుడి ప్రదక్షణం, మంగళహారతులను ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకుతీర్థప్రసాదాలను పంచిపెట్టారు. మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం సాయంత్రం పెద్ద సంఖ్యలో భక్తి శ్రద్ధలతో బొడ్రాయికి బోనాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మెండు శ్రీవాణి చంద్రశేఖర్ రెడ్డి, ఏసిపి కడారు వెంకటరెడ్డి, ఉప సర్పంచ్ పానుగుళ్ల లక్ష్మీ రమేష్, వార్డు మెంబర్లు, పులగం దామోదర్ రెడ్డి, ఎన్నంశ్రీనివాస్ రెడ్డి, పెసరు సోమిరెడ్డి, కక్కిరేణి చంద్రయ్య, పానుగుల్ల విష్ణు, రాంపాక నర్సింగరావు, పసునూరి నర్సిరెడ్డి, బిల్ల రాంరెడ్డి, గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిభాయి పూలే కృషి మరువలేనిది

**- బిబిబి బి.ఆర్.ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షుల శ్రీనివాస్ గౌడ్.**




**మోత్కూరు, మార్చి 10 (వెలుతురు న్యూస్ ):**
బాలికల విద్యా కోసం, వింతంతు మహిళల అభ్యున్నతి కొరకై నిరంతరం కృషి చేసిన బలహీనవర్గాల ఆశాజ్యోతి సావిత్రిబాయి పూలే ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి (బి.ఆర్.ఎస్.ఎస్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం సావిత్రిబాయి పూలే 129వ, వర్ధంతి సందర్భంగా స్థానిక శ్రీకాంతాచారి చౌరస్తా వద్ద ఆమె చిత్రపటానికి బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా పని చేశారని, ఆమె ఒక గొప్ప సంఘ సంస్కర్త అని పేర్కొన్నారు. బాలికల, మహిళ కోసం నిరంతరం పాటుపడిన ఆమె మహిళా లోకానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా కార్యదర్శి. పోతగాని మల్లేశం, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నోముల రమేష్ నేత ,పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్యగిరి , మాజీ సర్పంచ్. బయ్యని పిచ్చయ్య, నాయకులు సంగిశెట్టి రూబెన్, తీగల నర్సింహ్మ ,అల్లే యాదయ్య, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

# మురుగునీటి కాలువ దుర్వాసన సమస్యలకు శాశ్వత పరిష్కారం

**- అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్**





**అమీన్పూర్ వెలుతురు మార్చి 10:**
బీరంగూడ డివిజన్ పరిధిలోని జయలక్ష్మి నగర్, లక్ష్మి సాయి మెడోస్ కాలనీ మీరుగా వెళ్తున్న ప్రధాన మురుగు నీటి కాలువ మూలంగా వెలబడుతున్న దుర్వాసన సమస్యకు శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ తెలిపారు. ఇటీవల రెండు కాలనీల ప్రజలు నందారం నరసింహ గౌడ్ గారిని కలిసి కాలువను శుభ్రపరచకపోవడం ప్రతిరోజు భరించలేని దుర్వాసనతో పాటు దోమల సమస్యను ఎదుర్కొంటున్నామని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన నందారం నరసింహా గౌడ్ గారు అమీన్పూర్ మున్సిపాలిటీ డి ఈ వెంకటరమణకు సమస్యను వివరించారు. మంగళవారం సంబంధిత అధికారులతో కలిసి స్వయంగా రెండు కాలనీలలో నరసింహ గౌడ్ గారు పర్యటించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను అధికారులకు స్వయంగా చూపించారు. కాలువలను వెంటనే శుభ్రపరిచేలా చర్యలు చేపట్టాలని అధికారులకు విన్నవించారు. అతి త్వరలో సమస్యను పరిష్కరించి.. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామని నరసింహ గౌడ్ గారు ప్రజలకు హామీ ఇచ్చారు. తాము ఎదుర్కొంటున్న సమస్యను విన్నవించిన వెంటనే స్పందించి.. పరిష్కారం దిశగా కృషి చేసిన నందవరం నరసింహ గౌడ్ గారికి కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యా నిర్విఘ్న ఫౌండేషన్ లోగోను ఆవిష్కరించిన మాజీ కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్

**మునుగోడు వెలుతురు మార్చి 10:**
మునుగోడు నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో విద్యా నిర్విఘ్న ఫౌండేషన్ లోగో ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ గారు ఫౌండేషన్ లోగోను ఆవిష్కరించారు. ఫౌండేషన్ లోగోను ఆవిష్కరించిన అనంతరం పల్లె రవికుమార్ గౌడ్ మాట్లాడుతూ, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం, పేద విద్యార్థులకు అండగా నిలవడానికి ఈ ఫౌండేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని వ్యవస్థాపక అధ్యక్షులు బోల్లగి ముకేష్ ని కొనియాడారు.

**సావిత్రిబాయి పూలే వర్ధంతి:**

ఇదే వేదికపై భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక విప్లవకారిణి జ్ఞానజ్యోతి సావిత్రిబాయి పూలే



వర్ధంతిని నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పల్లె రవికుమార్ గౌడ్ మాట్లాడుతూ "సమాజంలో మార్పు రావాలంటే అది చదువుతోనే సాధ్యమని నమ్మిన వ్యక్తి సావిత్రిబాయి పూలే. ఆమె ఆశయ సాధన కోసం విద్యా నిర్విఘ్న ఫౌండేషన్ కృషి చేయాలి" అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఫౌండేషన్ ద్వారా భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని నిర్వాహకులు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునుగోడు గ్రామపంచాయతీ సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్, మాజీ ఎంపీటీసీ పందుల భాస్కర్,మాదగోని రాజేష్,మాజీ ఎంపీటీసీ జిట్టగోని యాదయ్య, జీూజ చైర్మన్ తోట నరసింహ చారి, పట్టణ అధ్యక్షులు అరెళ్ల సైదులు, అయితగోని విజయ్,పందుల మల్లేష్, పందుల సంపత్ కుమార్,రాజేష్,బొజ్జ అంజి, లింగస్వామి, గోపి,గాదె రాజు,రాకేష్ నర్సింహా,శివరాజ్, బి.రాజు,హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకలుగా మార్చాలి

**- 16 నుండి సిపిఎం నిరవధిక నిరహార దీక్షలు.**

**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 10:**
ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మార్చి రాబోయే రాష్ట్ర బడ్జెట్లో 40 కోట్ల రూపాయల కేటాయించి నూతన భవనం నిర్మించాలని సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 16 నుండి జరిగే నిరవధిక నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి.సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య పిలుపునిచ్చారు. స్థానిక రావనపేట రహదారి బంగ్లాలో నిరాహార దీక్షల కరపత్రాన్ని అఖిలపక్ష పార్టీలు ప్రజా సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 60 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఆసుపత్రి పరిసర మండల గ్రామాల ప్రజలకు వైద్య సౌకర్యాలు అందిస్తూ నేడు సమస్యల వలయంలో ఉన్నదని అన్నారు. పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందకపోవడంతో సుదూర ప్రాంతాలకు వెళ్లి ప్రైవేటు ఆసుపత్రులని ఆశ్రయించాల్సి వస్తుందని. రోజుకు 400 మంది అవుట్ పేషెంట్లు వస్తున్న కనీసం రోగులకు తగ్గ



డాక్టర్లు లేకపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో ప్రజల ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనేకసార్లు ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ యంత్రాంగం, అధికారుల దృష్టికి తీసుకెళ్లిన, ప్రజలు అనేక దశాబ్దాలుగా పోరాటం చేస్తున్న పాలకులు చొరవ చూపడం లేదని అన్నారు. ఎన్నికల అప్పుడు ప్రజలను మాయమాటలు చెప్పి మధ్య పెట్టడం తప్ప అడుగు ముందుకు పడడం లేదని. ఏరియా ఆసుపత్రి బోర్డు పెట్టి 15 సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికీ 30 పడకలకే పరిమితమైందని అన్నారు.వెంటనే బడ్జెట్ సమావేశల్లో వంద పడకల ఆసుపత్రికి ప్రత్యేక నిధులు కేటాయించాలని లేని పక్షంలో మండల వ్యాప్త ప్రజలను సమీకరించి ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అధ్యక్షతన జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో టీడీపీ మండల నాయకులు ఫజల్ బేగ్, సిపిఐ మండల నాయకులు రచ్చ యాదగిరి,ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు నోముల చిరంజీవి, సిపిఎం జిల్లా కమిటి సభ్యులు వనం ఉపేందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్, కందుల హనుమతు, మండల కమిటి సభ్యులు గొరిగె సోములు,గన్నేబోయిన విజయభాస్కర్, ఎండీ రషీద్, బావండ్లపల్లి బాలరాజు, బోడిగె రజిత,పట్టణ శాఖ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు ఆవనగంటి స్వామి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివ కుమార్, దుబ్బాక సర్పంచ్ గట్టు నర్సింహా, పల్లె సత్యం,మేడి గణేష్,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్, డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు శానగొండ రామచంద్రం, శాఖ కార్యదర్శులు గోగు లింగస్వామి, శానగొండ వెంకటేశ్వర్లు,పెండెం బ్రహ్మయ్య,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా విద్యకు మార్గదర్శి సావిత్రిబాయి పూలే

**- ఆమె ఆశయాలను కొనసాగిద్దాం...**

**- జహీరాబాద్‌లో ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి నిర్వహణ...**

**జహీరాబాద్ వెలుతురు మార్చి 10:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో ఆత్మనిర్భర్ మహిళా యోజన మరియు విశ్వ మాంగళ్య మహాసభ ఆధ్వర్యంలో మహనీయ సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని జహీరాబాద్ కోఆర్డినేటర్ హస్బి పూర్ణిమ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా హస్బి పూర్ణిమ మాట్లాడుతూ భారతదేశంలో మహిళా విద్యకు పునాది వేసిన గొప్ప వ్యక్తిత్వం సావిత్రిబాయి పూలే అని పేర్కొన్నారు. సమాజంలో మహిళలు చదువుకోవడం కూడా కష్టమైన కాలంలో ఆమె ధైర్యంగా ముందుకు వచ్చి బాలికల కోసం పాఠశాలలను ప్రారంభించి మహిళలకు విద్యను



అందించేందుకు విశేషంగా కృషి చేశారని తెలిపారు. భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా నిలిచిన ఆమె మహిళల హక్కులు, సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహనీయురాలని కొనియాడారు. సమాజంలో ఉన్న కుల వివక్ష, లింగ వివక్ష వంటి సామాజిక సమస్యలకు వ్యతిరేకంగా పోరాడుతూ సమానత్వం కోసం ఆమె చేసిన సేవలు ఎంతో గొప్పవని పేర్కొన్నారు. మహిళలు చదువుకుంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని భావించి తన జీవితాన్ని మహిళా విద్య కోసం అంకితం చేసిన మహోన్నత నాయకురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. 1897 మార్చి 10న ప్లేగు వ్యాధి బాధితులకు సేవలు అందిస్తూ ప్రాణాలు అర్పించిన ఆమె త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని తెలిపారు. సమాజ సేవ కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన ఆమె సేవలు తరతరాలకు స్ఫూర్తిదాయకమని చెప్పారు. మహిళలు విద్యావంతులై సమాజంలో ముందుకు రావాలనే లక్ష్యంతో పనిచేసిన సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగిస్తూ మహిళా సాధికారత కోసం కృషి చేయడమే ఆమెకు ఇచ్చే నిజమైన నివాళి అని హస్బి పూర్ణిమ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మహిళా విద్య, సమానత్వం మరియు సామాజిక న్యాయం కోసం ఆమె చేసిన సేవలను స్మరించుకున్నారు.

# ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ 50 లక్షలు మోసం

**- నిందితుల్లో ఒకరి అరెస్ట్**

**- 137 మంది బాధితులు.**

**కుత్బుల్లాపూర్ మార్చి 10 (వెలుతురు ప్రతినిధి):**
ఆకర్షణీయమైన ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ముగ్గురు వ్యక్తులు గ్యాంగ్ 50 లక్షల రూపాయలు డబ్బును నిరుద్యోగుల నుండి వసూలు చేసి బురిడీ కొట్టించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న బాచుపల్లి పోలీసులు ముగ్గురు నిందితుల్లో ఒకరిని మంగళవారం అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. బాచుపల్లి డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ , కేసు దర్యాప్తు అధికారి ఎన్ సురేష్ కథనం ప్రకారం... మల్టీనేషన్ పరిశ్రమలలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ జక్కుల అజయ్, కొండాజి శ్రావణి, సాదుల సద్గుణ అను ముగ్గురు వ్యక్తులు ఒక ముఠాగా ఏర్పడి నిరుద్యోగుల నుండి మంచి వేతనంతో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ప్రచారం కొనసాగించారు. దీనిని నమ్మిన నిజాంపేట్ నివాసి కాసుల జగదీష్ ఫిబ్రవరి 14న బాచుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ కేసు విషయమై పోలీసులు తమ దర్యాప్తును వేగవంతం చేశారు. మొత్తం బాధితులు 137 మంది ఉన్నారని పోలీసులు తెలిపారు. ఫిర్యాదుదారుడు కాసుల జగదీష్ ఈ ముఠా మాటల్ని నమ్మి పదవిని బట్టి ఒక్కొక్కరి నుండి 20వేల నుండి 90 వేల వరకు ప్లేస్మెంట్ చార్జీల రూపంగా వసూలు చేసి నిందితుల ఖాతాకు జమ చేశాడు. ఫిర్యాదుదారుడు తన ఖాతా నుండి మరియు అతని సహచరుల ఖాతా నుండి మొత్తం 47 లక్షల 20వేల రూపాయలను నిందితులకు బదిలీ చేశాడు. మొత్తం ఈ కేసులో 137 మంది నిరుద్యోగులు మోసపోయారు.



బాధితులకు" హక్సిన్స్"అనే కంపెనీ నుండి నకిలీ ఆఫర్ లెటర్ లను కూడా అందించాడు. ఉద్యోగాలు రాకపోవడంతో బాధితులు తమ డబ్బును తిరిగి డిమాండ్ చేసినప్పుడు నిందితులు ఫిర్యాదుకు స్పందించడం మానేశారు. దీంతో మోసపోయినట్లు గ్రహించిన బాధితులు బాచుపల్లి పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు నిందితుల ఇద్దరు బ్యాంకు ఖాతా స్టేట్మెంట్లను, ఆర్థికపరమైన లావాదేవీలను నిర్ధారించుకొని ముగ్గురు నిందితులపై కేసును నమోదు చేశారు. జగిత్యాల జిల్లాలోని కోరుట్ల గ్రామానికి ఈ నెల 9న పోలీసుల బృందాన్ని పంపి ప్రధాన నిందితుడు జక్కుల అజయ్ను పట్టుకున్నారు. విచారణలో అజయ్ తన నేరాన్ని అంగీకరించారు. కొండా జి శ్రావణి తో కలిసి కుట్ర పన్నినట్లు అతడు వెల్లడించాడు. శ్రావణి గతంలో ఒక పరిశ్రమలో హెచ్ఆర్ డిపార్ట్మెంట్లో పనిచేసేది. నిరుద్యోగులను మోసం చేసే సందర్భంలో తాను హెచ్ఆర్ నంటూ బిల్డప్పులు ఇచ్చేది. ఆమెనే నిరుద్యోగుల నుండి డబ్బులు వసూళ్లకు ప్రతిపాదన చేసినట్లు ఏ వన్ నిందితుడు జక్కుల అజయ్ పోలీసులకు తెలిపాడు. హ్యాపీ బర్డ్ ప్రధాన నిందితుడు జక్కుల అజయ్ను పోలీసులు అరెస్టు చేసి మంగళవారం రిమాండ్ కు తరలించారు. నిందితుల్లో ఏ టు కొండాజీ శ్రావణి, ఖ3 సాదుల సద్గున్ ఫరారి లో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# గ్రేటర్ లో పట్టు సాధ్యమేనా

**హైదరాబాద్, మార్చి10( వెలుతురు):**
తెలంగాణ రాజకీయాలకు గుండెకాయ వంటి హైదరాబాద్‌లో ఇప్పుడు ముందస్తు రాజకీయ వేడి రాజుకుంది. మొన్నటి వరకు ఒకే గొడుగు కింద ఉన్న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఇప్పుడు మూడు ముక్కలు (హైదరాబాద్, మల్కాజిగిరి, సైబరాబాద్) కావడంతో, పాత సమీకరణాలు చెదిరి కొత్త పొత్తులు, ఎత్తుగడలకు తెరలేచింది. ముఖ్యంగా అధికార కాంగ్రెస్, దూకుడు మీదున్న బీజేపీల మధ్య నలిగిపోతున్న భారత్ రాష్ట్ర సమితి నేతలు ఇప్పుడు తమ రాజకీయ భవిష్యత్తు కోసం పక్కచూపులు చూస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ని మూడు వేర్వేరు కార్పొరేషన్లుగా విభజించాలని నిర్ణయించడం ఈ మొత్తం గందరగోళానికి ప్రధాన కారణం. 150 డివిజన్లతో హైదరాబాద్, 74 డివిజన్లతో మాల్కాజిగిరి, 76 డివిజన్లతో సైబరాబాద్ కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నిర్ణయించింది. మొత్తం డివిజన్ల సంఖ్య 150 నుంచి 300కి పెరగడం, సరిహద్దుల పునర్విభజన జరగడంతో చాలామంది సిట్టింగ్ కార్పొరేటర్లకు తమ పట్టున్న ప్రాంతాలు చేజారుతాయనే భయం పట్టుకుంది. ఈ రీ-ఆర్గనైజేషన్ వల్ల గ్రామీణ ప్రాంతాలు పట్టణ కార్పొరేషన్లలో కలవడంతో ఓటు బ్యాంకు సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి.2016 జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ 99 సీట్లు, 2020లో 56 సీట్లకు పరిమితమైంది. ఒకప్పుడు జీహెచ్ఎంసీపై తిరుగులేని ఆధిపత్యం చలాయించిన బిఆర్ఎస్ పరిస్థితి రోజురోజుకూ దిగజారుతూ వస్తోంది. 2024 అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత ఆ పార్టీలో నైతిక స్థైర్యం దెబ్బతింది.ఈ తరుణంలో కాంగ్రెస్, బీజేపీలు కలిసి 'ఆపరేషన్ ఆకర్ష్'కు పదును పెట్టాయి. అధికారంలో ఉండటం వల్ల నిధుల కేటాయింపు, అభివృద్ధి పనుల ఆశ చూపి నేతలను ఆకర్షిస్తోంది. ఇప్పటికే మేయర్, డిప్యూటీ మేయర్ వంటి కీలక నేతలు కాంగ్రెస్ కండువా కప్పుకోవడం పార్టీకి పెద్ద దెబ్బ. పట్టణ ప్రాంతాల్లో తమకున్న పట్టును మరింత పెంచుకోవాలని బీజేపీ చూస్తోంది. సికింద్రాబాద్, మల్కాజిగిరి, చేవెళ్ల లోక్‌సభ స్థానాలను కైవసం చేసుకోవడం ఆ పార్టీకి కొండంత బలాన్నిచ్చింది. గులాబీ పార్టీ నుండి అసంతృప్త నేతలను చేర్చుకుని, 300 డివిజన్లలో బలమైన అభ్యర్థులను నిలబెట్టాలని కమలనాథులు భావిస్తున్నారు.ప్రస్తుతం ఉన్న కార్పొరేటర్లు, టికెట్ ఆశావహులు తమ అనుచరులతో మంతనాలు జరుపుతున్నారు. "గులాబీ పార్టీలో ఉంటే భవిష్యత్తు ఉంటుందా? లేక కాంగ్రెస్, బీజేపీలలో చేరి టికెట్ హామీ పొందాలా?" అనే సందిగ్ధంలో వారున్నారు. మార్చి చివరి వారం లేదా ఏప్రిల్ మొదటి వారం నాటికి మెజారిటీ నేతలు తమ పార్టీ మార్పుపై ఒక స్పష్టమైన నిర్ణయానికి వచ్చే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు బీఆర్ఎస్ కేడర్‌ను కాపాడుకోవడం ఆ పార్టీకి ఇప్పుడు కత్తిమీద సామేనని చెప్పొచ్చు. కొత్త అభ్యర్థులను వెతుక్కోవడం, ఉన్నవారిని బుజ్జగించడం నాయకత్వానికి సవాలుగా మారింది. ప్రభుత్వం ఉన్నప్పటికీ, హైదరాబాద్ నగర పరిధిలో క్షేత్రస్థాయిలో పార్టీ యంత్రాంగం బలహీనంగా ఉంది. వచ్చే 'రెడీమేడ్' నేతలే వీరికి ఆధారం. ఇక పట్టణ ఓటర్లు బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నా, 300 మంది సమర్థవంతమైన అభ్యర్థులను వెతకడం వారికి పెద్ద టాస్క్.మొత్తానికి గ్రేటర్ హైదరాబాద్ ఇప్పుడు రాజకీయ చదరంగంగా మారింది. మూడు కార్పొరేషన్ల ఏర్పాటు కేవలం పాలనా సౌలభ్యం కోసమేనా లేక రాజకీయంగా గులాబీ పార్టీకిను దెబ్బతీయడానికా అన్నది పక్కన పెడితే.. ఈ వలసల పర్వం మాత్రం తెలంగాణ రాజకీయాల్లో కొత్త ప్రకంపనలు సృష్టిస్తోంది. రాబోయే కార్పొరేషన్ ఎన్నికలే వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు రిహార్సల్స్‌గా మారనున్నాయి.

# అమ్మకానికి పాత వాహనాలు

**హైదరబాద్, మార్చి10( వెలుతురు):**
తెలంగాణలో పాతబడిన వాహనాలపై ప్రభుత్వం కఠిన చర్యలకు సిద్ధమవుతోంది. కాలుష్యం పెరగడం, రోడ్లపై ప్రమాదాలు ఎక్కువవడం వంటి సమస్యలకు పాత వాహనాలు ఒక కారణంగా మారుతున్నాయని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలో వాహనాలకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ జారీ చేసే విధానాన్ని పూర్తిగా మార్చాలని నిర్ణయించింది. ఇప్పటి వరకు మాన్యువల్‌గా జరిగే తనిఖీలకు బదులుగా పూర్తిగా సాంకేతిక ఆధారిత వ్యవస్థను తీసుకురావాలని తెలంగాణ రవాణాశాఖ ముందుకు వచ్చింది.ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని ప్రణాళికలు సిద్ధం అయ్యాయి. మొత్తం 37 కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రతి జిల్లా కేంద్రంలో ఒక స్టేషన్ ఉండేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ పరిధిలో అదనంగా మరికొన్ని కేంద్రాలను ఏర్పాటు చేసే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. త్వరలోనే టెండర్ ప్రక్రియను పూర్తి చేసి పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.ఈ కొత్త వ్యవస్థ అమల్లోకి వచ్చిన తర్వాత వాహనాలకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ తప్పనిసరి కానుంది. ఇప్పటివరకు మోటారు వాహనాల ఇన్‌స్పెక్టర్లు చేసే తనిఖీలపై అనేక విమర్శలు ఉన్నాయి. కొన్నిసార్లు పూర్తిస్థాయి పరీక్షలు లేకుండానే ఫిట్‌నెస్ పత్రాలు జారీ అయ్యేవని ఆరోపణలు వచ్చాయి. దీంతో రోడ్లపై సరిగా పనిచేయని వాహనాలు తిరుగుతున్నాయని అధికారులు గుర్తించారు. ఈ సమస్యను పూర్తిగా నివారించేందుకు ఆటోమేటెడ్ టెస్టింగ్ విధానాన్ని తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది.కొత్త విధానంలో వాహనదారులు ముందుగా ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించి సమయాన్ని బుక్ చేసుకోవాలి. ఆ తర్వాత వాహనాన్ని టెస్టింగ్ స్టేషన్‌కు తీసుకెళ్లాలి. అక్కడ అత్యాధునిక పరికరాలతో వాహనాన్ని పరీక్షిస్తారు. అన్ని పరీక్షల్లో వాహనం సరైన ప్రమాణాలు కలిగి ఉందని తేలితే కంప్యూటర్ వ్యవస్థే ఫిట్‌నెస్ సర్టిఫికెట్ జారీ చేస్తుంది. మొత్తం ప్రక్రియ చాలా తక్కువ సమయంలో పూర్తయ్యేలా వ్యవస్థను రూపొందిస్తున్నారు.ఈ స్టేషన్ల ఏర్పాటు కోసం ప్రభుత్వం ఇప్పటికే భారీ నిధులను మంజూరు చేసింది. రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో సుమారు రూ.296 కోట్లతో ఈ ప్రాజెక్టును అమలు చేయాలని నిర్ణయించింది. టెండర్ ప్రక్రియ పూర్తి అయిన వెంటనే నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. ఈ విధానం అమల్లోకి వస్తే వాహనాల తనిఖీల్లో పారదర్శకత పెరగడంతో పాటు రోడ్లపై తిరిగే వాహనాల స్థితి కూడా మెరుగుపడుతుందని అధికారులు భావిస్తున్నారు. ముఖ్యంగా కాలుష్యాన్ని నియంత్రించడం, ప్రమాదాలను తగ్గించడం వంటి లక్ష్యాలతో ఈ కొత్త వ్యవస్థను తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది.

# 40 డిగ్రీలు దాటేసిన ఎండలు

**ఖమ్మం, మార్చి10( వెలుతురు):**
తెలంగాణలో భానుడు నిప్పుల వర్షం కురిపిస్తున్నాడు. చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటుతున్నాయి. నేడు కూడా పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు గరిష్ఠ స్థాయికి చేరుకుంటాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ అధికారులు సూచిస్తున్నారు. ఈ ఏడాది ఎండలు మండిపోతాయని.. వడ గాలులు వీచే అవకాశం ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అంటున్నారు.తెలంగాణలో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. మార్చి మె?దటి వారంలోనే నిప్పుల వర్షం కురిపిస్తున్నాడు. భానుడి భగభగలు, తీవ్ర ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఉదయం 8 గంటల నుంచే సూర్యుడు సుర్రుమంటున్నాడు. పది తర్వాత రోడ్లపైకి రావాలంటేనే భయపడే పరిస్థితి ఏర్పడింది. ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుండి 3 డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. నేడు (మార్చి 8) హైదరాబాద్ నగరంలో పాటు చాలా జిల్లాల్లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటుతాయని చెప్పారు.ఖమ్మం, మహబూబ్‌నగర్, నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గరిష్ట ఉష్ణోగ్రతలు 33 డిగ్రీల సెంటిగ్రేడ్ నుంచి 40 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు నమోదయ్యే ఛాన్స్ ఉందని జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. ఆకాశం పూర్తిగా నిర్మలంగా ఉండటం వల్ల సూర్యరశ్మి నేరుగా భూమిని తాకుతుందని.. మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు తీవ్రమైన ఉక్కపోత, వేడి ఎక్కువగా ఉంటుందన్నారు. ఆ సమయంలో బయటకు రాకుండా ఉంటేనే మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.తెలంగాణలోని ఉత్తర, తూర్పు జిల్లాల్లో ఎండ ప్రభావం మరీ ఎక్కువగా ఉండనుందని చెప్పారు. నిజామాబాద్, ఆదిలాబాద్, రామగుండం ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు ఇప్పటికే 36 డిగ్రీల మార్కును దాటాయని చెబుతున్నారు. నేడు ఈ జిల్లాల్లో పొడి గాలులు వీచే అవకాశం ఉందని.. ఇక్కడ కనిష్ట ఉష్ణోగ్రతలు కూడా సాధారణం కంటే ఎక్కువగా నమోదవుతాయని చెబుతున్నారు. ఈ మేరకు ఎండ తీవ్రత నుంచి రక్షణ చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణిలు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తగా ఉండాలంటున్నారు.ఆహారం విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని తేలికపాటి త్వరగా జీర్ణమయ్యే ఆహారం తీసుకోవాలని పండ్ల రసాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వలంటున్నారు. దాహం వేయకపోయినా తరుచూ నీళ్లు తాగాలని తద్వారా శరీరం డీహైడ్రేషన్‌కు గురి కాదని అంటున్నారు. మసాలా ఫుడ్స్, మద్యం, సిగరెట్లకు దూరంగా ఉండాలని చెబుతున్నారు.

# బెంగాల్లో ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ

**- ఇసి ఆదేవాల మేరకే ఉద్యోగులు పనిచేయాలి**

**- అర్హులైన ఏ ఒక్కరి పేరూ తొలగించం చలేదు**

**- ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్**




**కోల్‌కతా, మార్చి10( వెలుతురు):**
ఓటర్ల జాబితా నుంచి అర్హులైన ఏ ఒక్క ఓటరును తొలగించేది లేదని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. పశ్చిమబెంగాల్‌లో స్వేచ్ఛగా, సజావుగా, ప్రశాంతంగా ఎన్నికలు జరపడానికే ఎన్నికల సంఘం మొదటి ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. ఎన్నికల పక్రియలో ప్రభుత్వ ఉద్యోగులందరూ ఈసీ ఆదేశాల మేరకు పనిచేయాల్సి ఉంటుందని, ఎలాంటి లోటుపాట్లను సహించేది లేదని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి వివిధ రాజకీయ పార్టీలు, అధికారులతో వరుస సమావేశాల అనంతరం మీడియాతో సీఈసీ మంగళవారంనాడు మాట్లాడారు.పశ్చిమబెంగాల్‌లో 80,000 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, వీటిలో 61,000 బూత్‌లు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయని సీఈసీ చెప్పారు. ఓటింగ్ పక్రియలో పారదర్శకత, అవకతవకల నిరోధానికి అన్ని పోలింగ్ బూత్‌లలో వెబ్‌కాస్టింగ్ పక్రియ అమలు చేస్తామని తెలిపారు. రాజ్యంగం ప్రకారమే ఎస్ఐఆర్ పక్రియ నిర్వహించామని, పూర్తిగా పారదర్శకతంగా జరిగిందని తెలిపారు. ఢిల్లీ వెళ్లిన తర్వాత ఎన్నికల కమిషన్ సమీక్షా సమావేశం జరుపుతుందని చెప్పారు. పశ్చిమబెంగాల్‌లో హింస మరియు బెదిరింపులకు తావు లేకుండా ఎన్నికలు జరిగేలా చూడటమే తమ ప్రధాన లక్ష్యమని జ్ఞానేష్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణపై ఇసి రెండు రోజుల పాటు సమీక్ష సమావేశాలు నిర్వహించిన సంగతి తెలిసిందే. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని చట్ట అమలు సంస్థలు భయం లేదా పక్షపాతం లేకుండా వ్యవహరించాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఓటింగ్ శాతం అధికంగా ఉందని, ఓటర్లు మరియు ప్రజలు రాజ్యాంగాన్ని గౌరవిస్తారని అన్నారు. శాంతియుతంగా, స్వేచ్ఛాయుతమైన వాతవారణంలో పోలింగ్ జరిగేలా చూడాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కాగా, ఎన్నికల ఏర్పాట్లను సమీక్షించేందుకు వచ్చిన సీఈసీకి మంగళవారంనాడు కూడా నిరసనల సెగ తప్పలేదు. మంగళవారం ఉదయం దక్షిణెళిశ్వర్ కాళి ఆలయాన్ని సందర్శించేందుకు ఆయన వచ్చినప్పుడు కొందరు నల్లజెండాలతో నిరసన తెలుపుతూ 'గో బ్యాక్' నినాదాలు చేశారు. ఆదివారం రాత్రి సీఈసీ రాక సందర్భంగా నేతాజి సుభాష్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయం బయట కూడా ఇలాంటి నిరసన ప్రదర్శనలు చేటుచేసుకున్నాయి. ఎస్ఐఆర్ పక్రియ అనంతరం విడుదల చేసిన ఓటర్ల తుదిజాబితా నుంచి పక్షపాత ధోరణితో పెద్దఎత్తున పేర్లు తొలగించారని నిరసన ప్రదర్శకులు ఆరోపిస్తున్నారు.

## కోపపు సుడిగుండంలో ఆధునిక సమాజం

# మనల్ని మనం కోల్పోతున్నామా?



డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

*నేటి సమాజంలో ఒక అసాధారణమైన, ఆందోళనకరమైన మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. వీధుల్లో, కార్యాలయాల్లో, ఇంట్లో, సోషల్ మీడియాలో ప్రతిచోటా కోపం, చిరాకు మరియు ఆగ్రహం ఒక అదృశ్యమైన విషవాయువులా అలముకుంటున్నాయి. చిన్న చిన్న విషయాలకే తీవ్రంగా స్పందించడం, ట్రాఫిక్‌లో కొంచెం ఆలస్యమైతే ఘర్షణకు దిగడం, మాటమాటకు విరుచుకుపడడం, ఓపికను పూర్తిగా కోల్పోవడం ఇవన్నీ ఇప్పుడు మన దైనందిన జీవితంలో సర్వసాధారణ దృశ్యాలుగా మారిపోయాయి. ఒకప్పుడు సహనం, పరస్పర అవగాహన, బతుకు - బతకనివ్వు అనే సహజీవనానికి ప్రసిద్ధి చెందిన మన సమాజంలో, ఇప్పుడు కోపం ఒక అంటువ్యాధిలా వ్యాపిస్తోంది. ఇది కేవలం ఒక వ్యక్తిగత ప్రవర్తనా సమస్య కాదు, ఇది అత్యంత వేగంగా విస్తరిస్తున్న ఒక సామాజిక సంక్షోభం. ఈ కోపపు సుడిగుండం ఎందుకు ఇంతలా ఉధృతమవుతోంది? దీని వెనక ఉన్న చీకటి కోణాలు ఏమిటి? ఈ ప్రశ్నలకు సమాధానం వెతకడమే ఈ వ్యాసం ప్రధాన ఉద్దేశ్యం. కోపానికి మూలకారణాల్లో ఆర్థిక అసమానత అత్యంత శక్తివంతమైనది. ధనవంతులు మరింత ధనవంతులవుతుంటే, మధ్యతరగతి మరియు పేద వర్గాలు తమ ఉనికిని కాపాడుకోవడానికి నిరంతరం పోరాడాల్సి వస్తోంది. రోజురోజుకూ ఆకాశాన్ని తాకుతున్న నిత్యావసర ధరలు, తగ్గని నిరుద్యోగిత, అస్థిరమైన ఉపాధి మార్గాలు ఇవన్నీ సామాన్య మానవుని మనసులో నిరాశను, అసంతృప్తిని నింపుతున్నాయి. ఉదయం లేచినప్పటి నుండి రాత్రి పడుకునే వరకు ఆర్థిక సమస్యలతో మల్లగుల్లాలు పడే వ్యక్తికి చిరాకు సహజం. ఈ ఆర్థిక వ్యత్యాసం సమాజంలో ఒక రకమైన అదృశ్య కోపాన్ని నింపుతోంది. అది ఏ చిన్న సందర్భంలోనైనా, ఎవరి మీదైనా అకస్మాత్తుగా వ్యక్తమవుతుంది.*





మనోవిజ్ఞాన శాస్త్రం ప్రకారం, దీర్ఘకాలిక ఆర్థిక ఒత్తిడి మెదడులోని అమిగ్డాలా (ూఎఎస్త్రఝశ్రీఝ) అనే భాగాన్ని అతిగా క్రియాశీలం చేస్తుంది. ఇది కోపానికి, భయానికి సంబంధించిన కేంద్రం. అందువల్ల, నిరంతర అభద్రతా భావంలో ఉన్న వ్యక్తి, ఎటువంటి బాహ్య ప్రేరణ లేకపోయినా, అత్యంత త్వరగా మరియు తీవ్రంగా స్పందిస్తాడు. గత రెండు దశాబ్దాల్లో స్మార్ట్‌ఫోన్లు మన జీవితాల్లో భాగమయ్యాయి. ఇవి సౌకర్యాలను తెచ్చినప్పటికీ, సమాజంలో కోపాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ వంటి వేదికలు ఔట్రేజ్ అల్గారిథమ్స్ (ూట్‌తీఝస్త్రవ చాశ్రీస్త్రశీతీఱష్ట్రఎం) తో పనిచేస్తాయి. అంటే, మనుషుల ఆగ్రహాన్ని రేకెత్తించే కంటెంట్‌ను ఇవి ఎక్కువగా ప్రదర్శిస్తాయి. ఎందుకంటే, ఒక వ్యక్తి శాంతంగా ఉన్నప్పటి కంటే, కోపంగా ఉన్నప్పుడు ఎక్కువ సమయం ఫోన్‌కు అతుక్కుని ఉంటాడు ఇది సామాజిక మాధ్యమ సంస్థలకు భారీ లాభాలను తెచ్చిపెడుతుంది. ప్రతిరోజూ మనం వందలాది నేరాల వార్తలు, అన్యాయాలు, అవమానాలు చూస్తున్నాం. ఇవి మన మెదడుపై నిరంతర ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తున్నాయి. ఇక్కడ ప్రబలుతున్న అసత్యాల వెల్లువ (ఖీఱతీవష్ట్రశీంవ శీట ఝశ్రీంవష్ట్రశీస) మనుషులను సత్యాన్ని అర్థం చేసుకోలేని స్థితికి నెట్టివేస్తోంది. అనామక వ్యాఖ్యలు, సైబర్ బుల్లీయింగ్ ఇవన్నీ కోపానికి కొత్త రూపాలు. ఆన్‌లైన్‌లో ఒకరిని పదిమంది తిట్టిపోసే సంస్కృతి, తెలియకుండానే నిజ జీవితంలోనూ అదే తరహా కఠినమైన ప్రవర్తనను అలవాటు చేస్తోంది. పట్టణీకరణ వేగంగా జరుగుతోంది. గ్రామీణ జీవనంలో ఉన్న సామాజిక బంధాలు, పొరుగువారితో అనుబంధం ఇప్పుడు కనుమరుగవుతున్నాయి. అపార్ట్‌మెంట్ సంస్కృతిలో మన పక్క ఫ్లాట్‌లో ఎవరుంటారో కూడా తెలియని స్థితికి చేరుకున్నాం. ఈ ఒంటరితనం మనుషుల మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. దీనికి తోడు నగరాల్లో ట్రాఫిక్ జామ్‌లు, శబ్ద కాలుష్యం, వాయు కాలుష్యం ఇవన్నీ మన సహనాన్ని పరీక్షించే అదనపు ఒత్తిళ్ళు. ప్రతిరోజూ గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకున్న వ్యక్తి, ఆఫీసు చేరుకునేటప్పటికే మానసిక ఉద్వేగాలతో నిండిపోతాడు. దీనికి డెడ్‌లైన్‌లు, పని ఒత్తిడి తోడైతే, ఆ కోపం బయటకు రావడానికి ఏదో ఒక చిన్న స్పార్క్ సరిపోతుంది . రాజకీయ వాతావరణం కూడా ప్రజల మధ్య అగాధాన్ని పెంచుతోంది. ఎన్నికల సమయంలో ప్రచారించే విద్వేష ప్రసంగాలు, మనం మరియు వారు అనే విభజన ప్రజల మధ్య శత్రుభావాన్ని రగిలిస్తోంది. రాజకీయ నాయకులు తమ ఓటు బ్యాంకును కాపాడుకోవడానికి కోపాన్ని ఒక ఆయుధంగా వాడుకుంటున్నారు. కోపంతో ఉన్న ఓటరు వివేకంతో ఆలోచించడు,కేవలం భావోద్వేగంతో ఓటు వేస్తాడు. ఇది సమాజంలో పరస్పర అపనమ్మకాన్ని పెంచి, ఏ చిన్న సందర్భంలోనైనా మంటలు రేపేలా చేస్తుంది. మన దేశంలో మానసిక ఆరోగ్యం పట్ల సరైన అవగాహన లేదు. కోపం, నిరాశ, ఆందోళన వంటి సమస్యలకు చికిత్స తీసుకోవడం ఇప్పటికీ బలహీనతగా పరిగణించబడుతోంది. ఫలితంగా, మనుషులు తమ భావాలను లోపలే అణచుకుంటారు,అవి క్రమంగా కోపంగా బయటపడతాయి. ముఖ్యంగా మగవాళ్ళు ఏడవకూడదు 'అనే సామాజిక కట్టుబాట్లు పురుషులలో కోపాన్ని నిరంతరం పెంచుతున్నాయి. అలాగే, నేటి యువతలో నిద్ర లేమి ఒక ప్రధాన సమస్య. రాత్రంతా మొబైల్ చూస్తూ గడపడం వల్ల సెరోటోనిన్, డోపమైన్ వంటి సంతోష హార్మోన్లు తగ్గుతున్నాయి. ఇది చిరాకుకు దారితీస్తుంది. ఇది ఒక దుష్టచక్రం కోపంగా ఉంటే నిద్ర రాదు, నిద్ర లేకపోతే మరింత కోపం వస్తుంది. సంయుక్త కుటుంబ వ్యవస్థ అంతరించడం వల్ల పిల్లలకు భావోద్వేగ నియంత్రణ నేర్పించే వారు కరువయ్యారు. గతంలో తాతయ్య, నానమ్మల ఒడిలో పెరిగే పిల్లలకు ఓర్పు, సహనం అలవడేవి. నేడు తల్లిదండ్రులు ఇద్దరూ పనిలో బిజీగా ఉండటం వల్ల, పిల్లలు ఒంటరితనంతో, గ్యాడ్జెట్స్‌తో పెరుగుతున్నారు. చిన్నప్పటి నుండే నిరాశను, ఓటమిని తట్టుకోవడం నేర్చుకోని పిల్లలు, పెద్దయ్యాక ప్రతి అడ్డంకినీ కోపంతోనే ఎదుర్కొంటున్నారు. దంపతుల మధ్య ఘర్షణలు, విడాకులు పెరగడం వల్ల పిల్లల్లో ఇంటర్‌జనరేషనల్ ట్రామా (తరతరాల మానసిక గాయాలు) ఏర్పడుతున్నాయి. విచిత్రంగా, సాంకేతికత పెరిగే కొద్దీ మనుషులలో నాకు అన్నీ వెంటనే కావాలి అనే వైఖరి పెరిగింది. ఫాస్ట్ ఫుడ్ నుండి హై-స్పీడ్ ఇంటర్నెట్ వరకు అన్నీ క్షణాల్లో కావాలనుకునే మనం, ఎదుటి మనిషి నుంచి లేదా పరిస్థితుల నుంచి వచ్చే జాప్యాన్ని భరించలేకపోతున్నాం. ఈ తక్షణ సంతృప్తి (×అర్ఝత్ +తీథ్‌ఱటఱఎథ్‌ఱశీఅ) సంస్కృతి మన ఓపికను పూర్తిగా హరించేసింది. కోపం పెరగడానికి కారణాలు అనేకం కావచ్చు, కానీ పరిష్కారాలు మన చేతుల్లోనే ఉన్నాయి . ధ్యానం, యోగా, మరియు మైండ్‌ఫుల్‌నెస్ (ప్రస్తుత క్షణంలో జీవించడం) సాధన చేయాలి. ప్రకృతితో సమయం గడపడం, పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలి.విద్యార్థులకు పాఠశాల స్థాయి నుండే ఎమోషనల్ ఇంటెలిజెన్స్ (భావోద్వేగ తెలివితేటలు) బోధించాలి. మీడియా బాధ్యతాయుతంగా వ్యవహరించి, ద్వేషాన్ని తగ్గించే కంటెంట్‌ను ప్రోత్సహించాలి.ఒంటరితనం తగ్గించుకోవడానికి కుటుంబసభ్యులు, స్నేహితులతో సమయం గడపాలి. కమ్యూనిటీ అనే భావనను తిరిగి నిర్మించుకోవాలి. ఇతరుల బాధను అర్థం చేసుకోగలిగే ఎంపతీ ని పెంచుకోవాలి

సమాజంలో పెరుగుతున్న కోపం ఒక హెచ్చరిక. ఇది మన జీవనశైలిలో ఏదో తప్పు జరుగుతోందని చెప్పే ఒక సూచిక మాత్రమే. కోపం అనేది ఒక సహజమైన భావన, అది తప్పు కాదు. కానీ, అది నిరంతర జీవన విధానంగా మారినప్పుడు అది వినాశనానికి దారితీస్తుంది. ప్రతి వ్యక్తీ తన కోపానికి గల అసలు కారణాలను విశ్లేషించుకుని, దాన్ని నిర్మాణాత్మకంగా వ్యక్తం చేయడం నేర్చుకోవాలి. కోపంతో కాలిన మనసుల స్థానంలో, ప్రేమ మరియు సహనంతో కూడిన హృదయాలను నిర్మించుకోవడమే మన ముందున్న ప్రధాన లక్ష్యం. రేపటి సమాజం శాంతితో ఉండాలంటే, ఈరోజే మనలో మనం మార్పును ప్రారంభించాలి.

# దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాలకు పెద్దపీట

- **ఏకంగా రూ. 8.8 లక్షల కోట్లతో ఆరు భారీ ప్రాజెక్టులు**
- **జల్ జీవన్ మిషన్ పొడింపునకు మరో రూ.8.7 లక్షల కోట్ల**
- **అంతర్జాతీయ విమానాశ్రయంగా మధురై ఎయిర్‌పోర్టు**
- **రూ.2,905 కోట్లతో సంత్రాగచ్చి-ఖరగ్‌పూర్ ఫోర్‌లేన్ రోడ్డు**
- **రూ.3,839 కోట్లతో బద్నావర్-థాండియా-తిమర్వానీ మధ్య 5 లైన్ల రహదారి**
- **రూ.3,631 కోట్లతో జెవార్ విమానాశ్రయం- ఫరీదాబాద్ మధ్య 6 లైన్ల ఎలివేటెడ్ రోడ్డు**
- **కేంద్ర కేబినేట్ వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్**



**న్యూఢిల్లీ,మార్చి10 వెలుతురు:**
ప్రధాని మోడీ అధ్యక్షతన మంగళవారం జరిగిన కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తూ ఏకంగా రూ. 8.8 లక్షల కోట్ల విలువైన ఆరు భారీ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఇక జల్ జీవన్ మిషన్ పొడింపు కోసం మరో రూ.8.7 లక్షల కోట్లను కేటాయించింది. మధురై ఎయిర్‌పోర్టును అంతర్జాతీయ విమానాశ్రయంగా ప్రకటించేందుకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇక సంత్రాగాచ్చి-ఖరగ్‌పూర్ మధ్య రూ.2,905 కోట్లతో నాలుగు లైన్ల రహదారి, రూ.3,839 కోట్లతో బద్నావర్-థాండియా-తిమర్వానీ మధ్య 5 లైన్ల రహదారి నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపింది. రూ.3,631 కోట్లతో జెవార్ విమానాశ్రయం-ఫరీదాబాద్ సెక్షన్‌ను కలిపే 6 లైన్ల ఎలివేటెడ్ రోడ్డు నిర్మాణానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న ఈ నిర్ణయాలు దేశ ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించడమే కాకుండా, సామాన్యుల జీవన ప్రమాణాలను గణనీయంగా పెంచనున్నాయి. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ వివరాలను మీడియాకు వెల్లడిస్తూ, ప్రభుత్వం చేపడుతున్న ఈ సంస్కరణలు భవిష్యత్ భారత్ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. కేబినెట్ భేటీలో అత్యంత కీలకమైన నిర్ణయం 'జల జీవన్ మిషన్ 2.0' ప్రారంభం. దీని కోసం ప్రభుత్వం సుమారు రూ. 8.7 లక్షల కోట్లను కేటాయించింది. 2019లో ప్రారంభమైన మొదటి దశలో ఇప్పటికే 81 శాతం గ్రామీణ గృహాలకు కుళాయి కనెక్షన్లు అందగా, ఇప్పుడు రెండో దశ ద్వారా మిగిలిన ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడమే కాకుండా, మౌలిక సదుపాయాల బలోపేతంపై దృష్టి సారించనున్నారు. అదనంగా లక్షల కోట్ల రూపాయల కేంద్ర సాయాన్ని పెంచడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నీటి ఎద్దడిని శాశ్వతంగా పరిష్కరించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. తమిళనాడులోని ఆధ్యాత్మిక, చారిత్రక నగరమైన మధురైకి కేంద్రం అంతర్జాతీయ స్థాయి గుర్తింపునిచ్చింది. మధురై విమానాశ్రయాన్ని అంతర్జాతీయ విమానాశ్రయంగా ప్రకటిస్తూ తీసుకున్న నిర్ణయం దక్షిణ తమిళనాడు అభివృద్ధికి సరికొత్త రెక్కలు తొడిగింది. దీనివల్ల మీనాక్షి అమ్మన్ ఆలయం, రామేశ్వరం వంటి పుణ్యక్షేత్రాలకు వచ్చే విదేశీ పర్యాటకుల సంఖ్య పెరుగుతుంది. అంతేకాకుండా, మధురై చుట్టుపక్కల ఉన్న పారిశ్రామిక, విద్యా , వైద్య హబ్‌లకు అంతర్జాతీయ స్థాయి అనుసంధానం లభించి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి. ÷శిశవ్యాప్తంగా రైళ్ల రద్దీని తగ్గించి, రవాణా సామర్థ్యాన్ని పెంచేందుకు రూ. 4,474 కోట్ల వ్యయంతో రెండు ప్రధాన రైల్వే ప్రాజెక్టులను ప్రభుత్వం ఆమోదించింది. పశ్చిమ బెంగాల్, జార్ఖండ్ రాష్ట్రాల్లోని సాయింతియా-పాకూర్ , సంత్రాగచి-ఖరగ్‌పూర్ విభాగాల్లో నాలుగో రైల్వే లైన్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ లభించింది. ఈ అదనపు లైన్ల వల్ల కేవలం ప్రయాణికులకు మాత్రమే కాకుండా, బొగ్గు , ఇతర సరుకు రవాణా కూడా వేగవంతం కానుంది. ఇది భారతీయ రైల్వేల నిర్వహణ సామర్థ్యాన్ని పెంచడంలో ఒక మైలురాయిగా నిలవనుంది. రవాణా రంగాన్ని బలోపేతం చేసే క్రమంలో మధ్యప్రదేశ్‌లో కొత్తగా ఫోర్ లేన్ కారిడార్ నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఎన్‌హెచ్-752డి పరిధిలో బద్నావర్ నుండి తిమర్వానీ వరకు 80 కిలోమీటర్ల మేర నిర్మించబోయే ఈ రహదారి ఉజ్జయిని నగరాన్ని ఢిల్లీ-ముంబై ఎక్స్‌ప్రెస్‌వేతో నేరుగా అనుసంధానిస్తుంది. దీనితో పాటు, ఉత్తరప్రదేశ్‌లోని జెవార్ విమానాశ్రయాన్ని ఫరీదాబాద్‌తో కలిపే ఎలివేటెడ్ రోడ్డు ప్రాజెక్టును కూడా ఆమోదించారు. ఈ నిర్ణయాలన్నీ కలిపి దేశంలోని వివిధ ప్రాంతాల మధ్య ప్రయాణ సమయాన్ని తగ్గించడమే కాకుండా ఆర్థిక కార్యకలాపాలను వేగవంతం చేస్తాయని అశ్వినీ వైష్ణవ్ అన్నారు.

# టిటిడికి పది లక్షల విరాళం

**తిరుపతి, మార్చి10( వెలుతురు):**

టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీ బాలాజీ వర ప్రసాదిని స్కీంకు రూ.10 లక్షల విరాళం అందింది. హైదరాబాద్ కు చెందిన కియోరా ఇఫ్రా కన్‌స్ట్రక్షన్ కంపెనీ ఎండీ డా. కోడెల శివరామకృష్ణ తన కుటుంబ సభ్యులతో కలిసి ఈ విరాళాన్ని అందించారు. తిరుపతి టిటిడి పరిపాలనా భవనంలోని ఈవో ఛాంబర్‌లో టిటిడి ఈవో శ్రీ ముద్దాడ రవిచంద్రకు దాత విరాళం డీడీని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా డా. కోడెల శివరామకృష్ణను టిటిడి ఈవో అభినందించారు. టిటిడి ప్రధాన ప్రజా సంబంధాల అధికారిచే విడుదల చేయబడినది.

# ప్రత్యేకాధికారుల పాలనలోకి మున్సిపాలిటీలు, కార్పోరేషన్లు

**- ఎపి ప్రభుత్వం ఆదేశాలు జారీ**

**అమరావతి, మార్చి10( వెలుతురు):**

ఏపీ వ్యాప్తంగా 11 మున్సిపల్ కార్పొరేషన్లు, 75 మున్సిపాలిటీలు, నగరపంచాయతీలకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. 6 నెలలు లేదా ప్రజాప్రతినిధులు ఎన్నికయ్యేవరకు ప్రత్యేక అధికారులు పాలన సాగించనున్నారు. ఈ నిర్ణయం వెంటనే అమల్లోకి రానుంది. విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, తిరుపతి, కడప, కర్నూలు, అనంతపురం, ఒంగోలు, విజయనగరం, మచిలీపట్నం, చిత్తూరు కార్పొరేషన్లలో ప్రత్యేక అధికారుల పాలన సాగనుంది. ఈ మేరకు పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్‌కుమార్ నోటిఫికేషన్ జారీ చేశారు.

# ఎపిలో పెరుగుతున్న ఎండల తీవ్రత

**- ముందస్తు చర్యలపై ప్రభుత్వం అప్రమత్తం**

**- అధికారులతో సమీక్షించిన హోంమంత్రి అనిత**



**అమరావతి, మార్చి10( వెలుతురు):**

రాష్ట్రంలో ఎండల తీవ్రత క్రమంగా పెరుగుతోంది. దీంతో ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. ముందస్తు చర్యలపై సమీక్షించింది. ఎండల తీవ్రత, వడగాల్పుల పరిస్థితులపై హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏపీఎస్‌డీఎంఏ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో కలెక్టర్లు, లైన్ డిపార్ట్‌మెంట్ల అధికారులు, విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'హీట్ వేవ్ యాక్షన్ ఎ÷-లాన్-2026'ను హోంమంత్రి ఆవిష్కరించారు. అధికారులందరూ ఈ ఎ÷-లాన్‌ను అనుసరించి ముందుకు సాగాలని ఆదేశించారు. సెంట్రల్ ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని ఏపీఎస్‌డీఎంఏ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగి వడగాల్పులు ఎక్కువగా వీచే అవకాశం ఉందని మంత్రి అనిత హెచ్చరించారు. అధికారులు నిరంతరం అప్రమత్తంగా పనిచేయాలని.. వడదెబ్బ కారణంగా ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా చూడాలని హోంమంత్రి ఆదేశాలు జారీ చేశారు. పశువుల రక్షణకు సంబంధించి సూచనలు జారీ చేయాలని సూచించారు. వడదెబ్బ బారిన పడిన వారి చికిత్స కోసం బెడ్లు, మందులు, అంబులెన్సులు సిద్ధం చేయాలని వైద్యశాఖను ఆదేశించారు. విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్లు.. ఎండ తీవ్రత జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. వృద్ధులు, పిల్లలు, బహిరంగ ప్రాంతాల్లో పనిచేసే కార్మికులపై ప్రత్యేక దృష్టి సారించాలని హోంమంత్రి తెలిపారు. నిరంతరాయంగా తాగునీటి సరఫరా ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులను హోంమంత్రి ఆదేశించారు. తాత్కాలిక చలువ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. మార్కెట్లు, బస్టాండ్లు, కూడళ్లు వంటి జనసమూహ ప్రాంతాల్లో తప్పనిసరిగా చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎన్జీవోలు, కమ్యూనిటీ గ్రూపుల ద్వారా మంచినీరు, మజ్జిగ వంటి పంపిణీ కార్యక్రమాలు చేపట్టాలని హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి అనిత సూచించారు.

# పక్కాగా రైతుల భూ హక్కుల నమోదు

**- భూభారతి రీ సర్వేపై అదనపు కలెక్టర్**



**మెదక్, మార్చి10( వెలుతురు):**

రైతుల భూ హక్కులను పక్కాగా నమోదు చేసి భూ వివాదాలకు ముగింపు పలికే లక్ష్యంతో భూ రీ సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. మంగళవారం రామాయంపేట మండలంలోని అక్కన్నపేట గ్రామంలో నిర్వహించిన భూభారతి రీ సర్వే అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. సుమారు వందేళ్ల క్రితం నిజాం ప్రభుత్వ కాలంలో 35 నుంచి 40 సంవత్సరాలపాటు శ్రమించి భూముల నక్షాలను రూపొందించారని తెలిపారు. అప్పటి నుంచి కొన్ని గ్రామాల్లో భూ నక్షాలలో సమస్యలు తలెత్తాయని పేర్కొన్నారు. వాటిని పరిశీలించి పరిష్కరించేందుకే భూ రీ సర్వే కార్యక్రమాన్ని శాస్త్రీయంగా అమలు చేస్తున్నామని చెప్పారు. రీ సర్వే ద్వారా ప్రతీ భూ కమతాన్ని ఆన్‌లైన్ డిజిటలైజేషన్‌లో నమోదు చేసి భూధార్ కార్డులను అందజేస్తామని తెలిపారు. భూమి ప్రతీ రైతుకు ఒక సెంటిమెంట్ అని, భూమి కోసం రైతులు ఎంతగానో కష్టపడుతుంటారని పేర్కొన్నారు. భూ సమస్యలు లేకుండా చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. మెదక్ జిల్లాలో 24 గ్రామాల్లో భూ రీ సర్వేను శాస్త్రీయంగా నిర్వహించి రైతుల భూ హక్కులను పరిరక్షిస్తామని తెలిపారు. రీ సర్వే పూర్తయ్యాక విదేశాల్లో ఉన్న వారు సైతం తమ భూములను అ÷-లనైన్ ద్వారా సులభంగా పరిశీలించుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీఓ రమాదేవి, ఏడీ ల్యాండ్ సర్వే కిషన్, డీపీఆర్వో రామచంద్రరాజు, తహసీల్దార్ రజినీ, ఎంపీడీవో, గ్రామ సర్పంచ్ అనిల్, ఉప సర్పంచ్ ప్రసాద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎపిలో పర్యాటక అభివృద్ధికి అవకాశాలు

**- విస్తారమైన సముద్రతీరం, సహజ వనరులు ఉన్నాయి**

**- పెట్టుబడులు పెట్టడానికి రండి**

**- ముంబైలో జరిగిన ఎక్స్‌పోలో మంత్రి కందుల దుర్గేశ్ పిలుపు**




**ముంబై, మార్చి10( వెలుతురు):**

ఏపీ పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఉందని, 2024-29 నూతన పర్యాటక పాలసీ ద్వారా ఇన్వెస్టర్లకు రాయితీలు కల్పిస్తున్నామని మంత్రి వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయి థీమ్ పార్క్‌లు, వాటర్ ఫ్రంట్ అట్రాక్షన్స్, అడ్వెంచర్ జోన్‌ల ఏర్పాటుకు రాష్ట్రంలో అపార అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. సుదీర్ఘ తీరప్రాంతం, గొప్ప సాంస్కృతిక వారసత్వం కలిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.. పర్యాటక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. ముంబైలో 24వ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ అమ్యూజ్ మెంట్ పార్క్స్ అండ్ ఇండస్ట్రీస్(ఐఏఏపీఐ) ఎక్స్ పోలో పర్యటకశాక మంత్రి కందుల దుర్గేశ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఏపీలో అమ్యూజ్‌మెంట్, థీమ్ పార్క్‌లు, వాటర్ పార్క్‌లు, అడ్వెంచర్ జోన్‌ల ఏర్పాటుకు ఇన్వెస్టర్లను ఆహ్వానించారు. ఏపీలో వినోద రంగాన్ని అభివృద్ధి చేయడానికి అనువైన వాతావరణం ఉందన్నారు. విమానాశ్రయాల విస్తరణ, మెరుగైన రవాణా సౌకర్యాలు, పెరుగుతున్న పట్టణీకరణ వంటివి రాష్ట్రాన్ని పెట్టుబడులకు అత్యంత అనువైన ప్రాంతంగా మార్చాయని ఆయన వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దార్శనికతతో 'స్వర్ణాంధ్ర పర్యాటక విజన్ 2047'ను రూపొందించామని మంత్రి దుర్గేశ్ చెప్పారు. హోటళ్లు, థీమ్ పార్క్‌లు, రిసార్టుల కోసం భూమి కేటాయింపు ప్రక్రియను సరళతరం చేస్తూ.. దేశంలోనే మొదటిసారిగా ఈ విధానాన్ని తీసుకొచ్చామని ఆయన ప్రకటించారు. రూ.50 కోట్ల కంటే ఎక్కువ పెట్టుబడి పెట్టే వారికి ఎస్‌ఐపీబీ ద్వారా భూమి కేటాయింపులు జరుగుతాయని మంత్రి దుర్గేశ్ తెలిపారు. గత ఏడాది 102 ఒప్పందాల ద్వారా రూ.18,448 కోట్ల పర్యాటక పెట్టుబడులను ఆకర్షించామని వెల్లడించారు. అమరావతి, విశాఖపట్నం, తిరుపతి నగరాల్లో భారీ మెగా అమ్యూజ్‌మెంట్ పార్క్‌ల పెట్టుబడులకు ఆహ్వానిస్తున్నామని ఆయన తెలిపారు. అమరావతి గ్రీన్‌ఫీల్డ్ రాజధానిగా అద్భుత అవకాశాలను కలిగి ఉందన్నారు. విశాఖపట్నం ప్రీమియర్ కోస్టల్ టూరిజం హబ్‌గా అభివృద్ధి చెందుతోందని చెప్పారు. తిరుపతిలో భక్తుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్‌కు అనువైన ప్రాంతమని మంత్రి వివరించారు. టైర్-2, టైర్-3 నగరాల్లో చిన్న తరహా అమ్యూజ్‌మెంట్ పార్క్‌లు తక్కువ పెట్టుబడితో త్వరగా పూర్తయ్యే అవకాశం ఉందని, త్వరితగతిన రాబడిని అందిస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఏపీ పర్యాటక రంగం కొత్త శకంలోకి ప్రవేశిస్తోందని అన్నారు. కూటమి ప్రభుత్వ సంస్కరణలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడిదారుల అనుకూల విధానాలు విజయానికి బాటలు వేస్తాయని ఇన్వెస్టర్లకు మంత్రి దుర్గేశ్ పిలుపునిచ్చారు. వినోద రంగంలో నూతన ఆవిష్కరణలు, వేలాది ఉద్యోగాల సృష్టికి రాష్ట్రం అండగా ఉంటుందన్నారు. రేపటి ఉజ్వల పర్యాటక భవిష్యత్తును నిర్మించడంలో భాగస్వాములు కావాలని ఇన్వెస్టర్లను ఆహ్వానించారు. సృజనాత్మకతకు, ఇంజనీరింగ్ నైపుణ్యానికి నిదర్శనమైన ఈ ప్రతిష్టాత్మక సదస్సులో పాల్గొనడం తన అదృష్టమన్నారు మంత్రి. వినోద రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తున్న దార్శనికులకు ఇది ఒక అద్భుతమైన వేదిక అని చెప్పుకొచ్చారు. ఏపీలో అంతర్జాతీయ స్థాయి థీమ్ పార్క్‌ల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు. ఏపీలో పర్యాటక ప్రాంతాల్లో అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏపీని పర్యాటకుల గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఆధునిక పర్యాటక రంగంలో అమ్యూజ్‌మెంట్, థీమ్ పార్క్‌లు కీలక స్తంభాలుగా ఎదిగాయన్నారు. నేటి కాలంలో కుటుంబాలు వినూత్న అనుభూతుల కోసం, యువత సాహస క్రీడల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. ఐఏఏపీఐ గత కొన్ని





దశాబ్దాలుగా భద్రతా ప్రమాణాలు, వృత్తిపరమైన శిక్షణ, ఆవిష్కరణలలో అగ్రగామిగా ఉంటూ.. ఈ రంగాన్ని ముందుకు నడిపిస్తోందని మంత్రి పేర్కొన్నారు. ÷ారతదేశంలో అమ్యూజ్‌మెంట్ రంగం ఏటా 15శాతం వృద్ధి సాధిస్తోందని మంత్రి తెలిపారు. 2030 నాటికి రూ.25,000 కోట్లకు చేరుకుంటుందని అంచనా వేశారు. ప్రస్తుతం దేశంలో సుమారు 300 అమ్యూజ్‌మెంట్ పార్క్‌లు, 2,500 ఇండోర్ సెంటర్లు ఉన్నాయని తెలిపారు. 'ఏపీ పర్యాటకంలో పెట్టుబడులు పెట్టండి, భరోసా కల్పించే బాధ్యత మాది' అని ముంబై వేదికగా ఇన్వెస్టర్లను మంత్రి కందుల దుర్గేశ్ ఆహ్వానించారు.

# ఇరిగేషన్ రంగానికి ప్రభుత్వం పెద్దపీట

**- ప్రధాన సాగునీటి ప్రాజెక్టులు సత్వరం పూర్తి**

**- ప్రణాళికా బద్ధంగా పనులు సాగుతున్నాయి**


**- పోలవరం పనులు పరిశీలించిన మంత్రి నిమ్మల**



**పోలవరం, మార్చి10( వెలుతురు):**

పోలవరం సహా రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాల్లోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టులను క్రమపద్ధతిలో పూర్తి చేసేలా ప్రభుత్వం యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసిందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. మంగళవారం పోలవరం ప్రాజెక్టు పనులను మంత్రి రామానాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇరిగేషన్ రంగానికి గతంలోనూ, ప్రస్తుతం కూడా కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసి ప్రాజెక్టులు పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ప్రాజెక్టుల నిర్మాణ నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారని ఆయన వెల్లడించారు. గత ప్రభుత్వంలో కీలకమైన డయాఫ్రం వాల్ ధ్వంసం కావడంతో, నాణ్యత, ప్రజా భద్రత దృష్ట్యా కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణాన్ని చేపట్టామన్నారు. సెంట్రల్ వాటర్ కమిషన్ (సిడబ్ల్యుసి) డిజైన్స్ ప్రకారం పోలవరం పనులు జరుగుతున్నాయని, అంతర్జాతీయ నిపుణుల ప్యానల్ సూచనలు పాటిస్తూ నిర్మాణం కొనసాగుతోందన్నారు. పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ ప్రతిరోజూ డిజైన్ల ప్రకారం జరుగుతున్న పనులను పర్యవేక్షిస్తోందని, పనుల పురోగతిని కేంద్ర ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నామని చెప్పారు. కొత్త డయాఫ్రం వాల్ మొత్తం 1372 మీటర్లకు గానూ ఇప్పటికే 1300 మీటర్లు పూర్తయ్యాయని, ఈ నెలాఖరుకల్లా పూర్తి అవుతుందని పేర్కొన్నారు. అదే విధంగా ఈసీఆర్‌ఎఫ్ డ్యాం నిర్మాణ ప్రాంతంలో నేలను గట్టిపరచే వైబ్రో కాంప్యాక్షన్ పనులు పూర్తి చేశామని, ఈ ఏడాది జూన్ నాటికి కుడి, ఎడమ కాలువల అనుసంధాన పనులు కూడా పూర్తి చేస్తామని తెలిపారు. నిర్వాసితులకు పరిహారం చెల్లింపుల విషయమై 2016లో చంద్రబాబు ప్రభుత్వం రూ.700 కోట్లు పంపిణీ చేయగా, కూటమి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చిన తరువాత రెండు దఫాలుగా రూ.1900 కోట్లు అందించిందన్నారు. ప్రాజెక్టు నిర్మాణంపై వస్తున్న సూచనలు, సలహాలు, విమర్శలను ప్రభుత్వం స్వాగతిస్తుందని మంత్రి చెప్పారు. అయితే ప్రాజెక్టు నిర్మాణ నాణ్యత, భద్రతా ప్రమాణాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడే ప్రసక్తే లేదని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.

# ట్రెండింగ్ బ్రిడ్జిగా సంతోషనగర్ స్టీల్ బ్రిడ్జి



**హైదరబాద్, మార్చి10( వెలుతురు):**

హైదరాబాద్ లోని చంచల్‌గూడ టూ సంతోషన్ నగర్ ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేందుకు నిర్మిస్తున్న సంతోష్ నగర్ స్టీల్ బ్రిడ్జ్ పూర్తవ్వకముందే తెలుగు రాష్ట్రాల్లో ట్రెండింగ్ బ్రిడ్జిగా వార్తల్లో నిలిచింది. ఒళ్లు గగుర్పొడిచేలా, అత్యంత ప్రమాదకరంగా సాగుతున్న బ్రిడ్జ్ నిర్మాణ పనులు, సేఫ్టీ లేకుండా బ్రిడ్జ్ పై కార్మికులు చేస్తున్న విన్యాసాలు, అత్యంత బరువైె గిడ్డర్లును బ్రిడ్జిపై తీసుకెళ్తున్న వీడియోలు పెను దుమారం రేపాయి. కార్మికుల ప్రాణాలతోపాటు తేడా వస్తే బ్రిడ్జి క్రింద ప్రయాణిస్తున్న వాహనదారులు తలలు కూడా పుచ్చకాయల్లా పగిలేలా ఉన్నాయంటూ వీడియోలు వైరల్ అయ్యాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సైతం ట్విట్టర్ వేదికగా స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణ పనులపై తీవ్ర విమర్శలు చేశారు. సీన్ కట్ చేస్తే ఇప్పుడు బ్రిడ్జ్ నిర్మాణ పనులు నిలిచిపోయాయి. ముఖ్యంగా గిడ్డర్లు వంటి అత్యంత బరువైన ఇనుప పిల్లర్ల అమరిక రాత్రి వేళల్లో ఎవరి కంట పడకుండా చేసేందుకు నిర్మాణ సంస్థ సిద్ధమైయ్యింది.ఇంతలా వార్తల్లో చక్కర్లు కొట్టిన సంతోష్ నగర్ స్టీల్ బ్రిడ్జి, ఇక్కడ స్దానికులకు మాత్రం దశాబ్దాల నాటి కల. సంతోష్ నగర్ టూ సైదాబాద్ మీదుగా చంచల్ గూడ వెళ్లాలంటే కేవలం 3 కిలోమీటర్ల దూరం 30 నుండి 40 నిమిషాలకు పైగా సమయం పట్టేది. అంతలా ట్రాఫిక్ కష్టాలతో ఇక్కడ వాహనదారులు పట్టపగలే చుక్కలు చూసేవారు. ఈ స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణం పూర్తయితే కేవలం ఐదే ఐదు నిమిషాల్లో రివ్వుమంటూ దూసుకుపోవచ్చంటూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్ సిటీలో సంతోష్ నగర్ స్టీల్ బ్రిడ్జ్ రెండవ అతి పెద్ద స్టీల్ బ్రిడ్జి కావడం మరో ప్రత్యేకతగా చెప్పవచ్చు. సంతోష్ నగర్, యాదగిరి సినిమా థియేటర్ వద్ద నుండి మొదలై, చంచల్ గూడ జైలు దాటే వరకూ 3.8 కిలోమీటర్ల మేర ఈ బ్రిడ్జి నిర్మాణం, మూడు ట్రాఫిక్ సిగ్నల్స్ దాటి, చంచల్ గూడ జంక్షన్ మీదుగా వెళుతుంది. అత్యంత రద్దీగా ఉంటే నల్గొండ ఎక్స్ రోడ్ మీదుగా సంతోష్ నగర్ వైపు వచ్చే వాహనదారులకు ఈ నిర్మాణం పూర్తయితే ట్రాఫిక్ కష్టాలకు మోక్షం లభించినట్లే..650 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ స్టీల్ బ్రిడ్జ్ కు గత బీఆర్ఎస్ హయాంలోనే శంకుస్దాపన చేశారు. నాలుగేళ్ల క్రితమే పనులు ప్రారంభమైనా తీవ్ర జాప్యం జరుగుతోంది. అతి కష్టం మీద నిర్మాణ పనులు ఓ కొలిక్కి వచ్చాయనుకుంటున్న సమయంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో వార్తల్లోకెక్కింది సంతోష్ నగర్ స్టీల్ బ్రిడ్జ్. ఈ స్టీల్ బ్రిడ్జ్ పూర్తయితే సైదాబాద్ నుండి సంతోషనగర్ వైపు వచ్చే వాళు,, ఇక్కడి నుండి చంపాపేట్, సైదాబాద్ వెళ్లాలన్నా మూడు ప్రధాన మార్గాలకు పెద్ద జంక్షన్ కావడంతో ఈ బ్రిడ్జ్ వల్ల ఎంతో ఉపయోగం ఉంటుంది. ఇబ్రహీంపట్నం బస్సులు మిధాని వెళ్లాలన్నా, కోటి వెళ్లాలన్నా ఇదే ప్రధాన రహదారి.సైదాబాద్ లో ఇరుకు రోడ్లు, ఇక్కడ మార్కెట్ కూడా నిత్యం రద్దీగా ఉంటం వల్ల , ఈ బ్రిడ్జి పూర్తయితే 90శాతం ఈ ప్రాంతంలో ట్రాఫిక్ తగ్గిపోతుంది. సంతోష్ నగర్ టూ మలక్ పేట్ ఇప్పుడు 5నిమిషాల్లో వెళ్లిపోతారు. గతంలో గంట సమయం పట్టేది. - విజయేంద్ర రెడ్డి, సంతోష్ నగర్..ఆర్టీసీ బస్సులు, నల్గొండ వెళ్లే వాహనాలు ఈ రహదారి మీదుగా వెళుతుండటంతో ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య విపరీతంగా ఉంది. రోడ్ క్రాస్ చేసేవాళ్లు అనేసార్లు ప్రమాదాలకు గురవుతున్నారు. స్టీల్ బ్రిడ్జ్ పూర్తయితే చాల ఉపయోగం ఉంటుంది. మలక్ పేట్ , చాధర్ ఘాట్ మార్గాల్లో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టినట్లవుతుంది. వివిధ జిల్లాల నుండి వచ్చేవాళ్లకు సైదాబాద్ మార్కెట్ కు రావాలంటే నరకం చూసేవాళ్లు. ఇప్పుడు ఆ పరిస్దితి మారుతుంది. - ఎం.ఏ. రజాక్, సైదాబాద్..మాధన్నపేట వద్ద విపరీతంగా ట్రాఫిక్ జామ్ అవుతుంది.స్కూల్స్, ఇంజరీరింగ్ కాలేజీలు ఉండటంతో ట్రాఫిక్ సమస్య మరింత ఎక్కువగా ఉంటుంది. ఈ స్టీల్ బ్రిడ్జ్ పూర్తయితే చాలా ఉపయోగం ఉంటుంది. ముఖ్యంగా సంతోష్ నగర్ నుండి మలక్ పేట్ వెళ్లాలంటే ఉదయం, సాయంత్రం వేళల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎప్పుడో పూర్తవ్వాల్సిన ఈ బ్రిడ్జ్ నిర్మాణం ఇన్నాళ్లు పట్టింది. సాధ్యమైనంత త్వరగా రాకపోకలు ప్రారంభించాలని కోరుకుంటున్నాము.

# ప్రతి ఇంట్లో సూర్యఘర్ వెలుగులు

**- పథకంపై ప్రజల్లో అవగాహన పెంచాలి**

**- సూర్యాంధ్ర ప్రగతి శకటాల ద్వారా జనజాగృతి**

**- ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**విజయవాడ,ఒమార్చి10( వెలుతురు):**

సౌరశక్తి వినియోగంపై ప్రజలను ప్రోత్సహిస్తూ ప్రతి ఇంట్లో సూర్యఘర్ వెలుగులు నింపుదామని.. పీఎం సూర్యఘర్ పథకంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు సూర్యాంధ్ర ప్రగతి శకటాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. నేషనల్ సోలార్ ఎనర్జీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌ఎస్‌ఈఎఫ్‌ఐ) - సూర్యాంధ్ర ప్రగతి రథ శకటాలను కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మంగళవారం కలెక్టరేట్‌లో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ విద్యుత్ బిల్లుల నుంచి విముక్తి లభించడంతో పాటు పర్యావరణ హిత జీవితానికి ఈ పథకం దోహదం చేస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చేయూతతో అమల్లో ఉన్న పీఎం సూర్యఘర్ - ముఫ్త్ బిజ్లీ యోజన పథకం ద్వారా 60 శాతం వరకు రాయితీతో సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేసుకొని విద్యుత్ వినియోగదారులు ఉత్పత్తిదారులుగా మారొచ్చన్నారు. ఇంటి అవసరాలకు ఉపయోగించుకోగా మిగిలిన విద్యుత్‌ను గ్రిడ్‌కు అమ్మడం ద్వారా అదనపు ఆదాయం కూడా పొందవచ్చని పేర్కొన్నారు. విద్యుత్ స్వయం సమృద్ధితో విద్యుత్ కొనుగోలుపై ఆధారపడాల్సిన అవసరం లేదన్నారు. ఇంటి యజమానులు, అపార్టుమెంట్లు, హౌసింగ్ సొసైటీలు, చిన్న, మధ్యతరహా వ్యాపారస్తులు, రైతులు పథకానికి అర్హులని వివరించారు. పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించేందుకు ఎన్‌ఎస్‌ఈఎఫ్‌ఐ - సూర్యాంధ్ర ప్రగతి రథాల ద్వారా గ్రామాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ రథం ద్వారా పీఎం సూర్యఘర్ పథకం ప్రయోజనాలు, దరఖాస్తు విధానం, సబ్సిడీ వివరాలు ప్రజలకు తెలియజేయడం జరుగుతుందని, ఎన్‌ఎస్‌ఈఎఫ్‌ఐ సీఈవో సుబ్రహ్మణ్యం పులిపాక మార్గనిర్దేశనరతో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషిచేస్తున్నట్లు సంస్థ ప్రతినిధి సీహెచ్ ఉదయ్ తెలిపారు.

## ప్రభాస్ స్పిరిట్ కోసం అభిమానుల ఎదురుచూపు

### యాక్షన్ డ్రామాతో పోటీ లవ సెంటిమెంట్స్





రాజాసాబ్ డిజాస్టర్‌తో ఇప్పుడు ప్రభాస్ అభిమానులు ఆయన తదుపరి సినిమా స్పిరిట్ కోసం తెగ ఎదురుచూస్తున్నారు. ప్రభాస్ నటిస్తున్న భారీ ప్రాజెక్ట్‌లలో ప్రేక్షకులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా స్పిరిట్ అభిమానుల అంచనాలకు తగ్గట్లుగా రూపొందించడంలో దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ప్రయత్నిస్తున్నారు. ఈ చిత్రం ఒక పవర్‌ఫుల్ కాప్ యాక్షన్ డ్రామాగా రూపొందుతోంది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ ప్రకటించినప్పటి నుంచే సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాలో హీరోయిన్‌గా బాలీవుడ్ నటి తృప్తి డిమ్రి నటిస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. ప్రస్తుత షెడ్యూల్‌లో భారీ యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరణ జరుగుతుండగా, అది పూర్తయ్యిన వెంటనే ఒక గ్రాండ్ సాంగ్‌ను షూట్ చేయాలని చిత్రబృందం ఎ÷-లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఈ పాట సినిమాలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందని టాక్ వినిపిస్తోంది. ముఖ్యంగా ఈ సాంగ్‌లో ప్రభాస్ మాస్ స్టెప్స్‌తో పాటు తృప్తి డిమ్రి గ్లామర్ కూడా హైలైట్‌గా ఉండనుందని చెబుతున్నారు. భారీ సెట్స్, గ్రాండ్ విజువల్స్‌తో ఈ పాటను తెరకెక్కించేందుకు మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నారని సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఇక 'స్పిరిట్' సినిమా మొత్తంగా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది. ఇందులో ప్రభాస్ ఒక పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్ ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని రేకెత్తించింది. ముఖ్యంగా ప్రభాస్ లుక్ పూర్తిగా వైల్డ్ అండ్ మాస్ అవతార్‌లో ఉండటంతో అభిమానుల్లో ఈ సినిమాపై హైప్ మరింత పెరిగింది. కథలోని ఎమోషన్, యాక్షన్‌కు తగ్గట్టుగా బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కూడా ప్రత్యేకంగా ఉండబోతుందని సమాచారం. భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాను టి-సిరీస్‌తో పాటు భద్రకాళి పిక్చర్స్ బ్యానర్‌లు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. సాంకేతికంగా కూడా ఈ సినిమా అత్యున్నత ప్రమాణాలతో రూపొందించేందుకు మేకర్స్ ప్రత్యేకంగా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇక కథ విషయానికి వస్తే, 'స్పిరిట్' మెయిన్ కాన్సెప్ట్ పూర్తిగా కొత్తగా ఉండబోతుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తన స్టైల్‌కు తగ్గట్టుగా రియలిస్టిక్ యాక్షన్‌తో పాటు గట్టి ఎమోషనల్ ఎలిమెంట్స్ కూడా ఈ సినిమాలో చూపించనున్నారని టాక్ వినిపిస్తోంది.

## నెట్టింట రామాయణం ఫోటోలు

### అవి నకిలీవంటూ చిత్రబృందం కామెంట్

భారీ బడ్జెట్‌తో బాలీవుడ్ నుంచి రాబోతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'రామాయణం'కు సంబంధించి సోషల్ మీడియాలో ఒక ఫొటో తెగ వైరలవుతున్నాయి. ఈ సినిమా షూటింగ్ సెట్స్ నుంచి రాముడిగా నటిస్తున్న రణబీర్‌తో పాటు సీతగా నటిస్తున్న సాయి పల్లవిల ఫొటోలు లీక్ అయ్యాయంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుంది. అయితే ఈ ప్రచారంపై చిత్రబృందం స్పందిస్తూ.. ఆ ఫొటోలు నకిలివని.. అవి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతతో సృష్టించిన ఫేస్-స్వాప్ చిత్రాలని చిత్రబృందం తెలిపింది. 2015లో ప్రసారమైన 'సియా కే రామ్' సీరియల్‌లోని స్టిల్స్‌ను తీసుకుని, అందులోని నటీనటుల ముఖాలకు బదులుగా రణబీర్, సాయి పల్లవి ముఖాలను ఆకతాయిలు ఎడిట్ చేసినట్లు చిత్రబృందం తెలిపింది.నితీష్ తివారీ దర్శకత్వంలో రాబోతున్న ఈ చిత్రంలో రణబీర్ కపూర్, సాయి పల్లవితో పాటు రావణుడిగా యశ్, హనుమంతుడిగా సన్నీ డియోల్ నటిస్తున్నారు. ఈ భారీ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది. ఇందులో మొదటి భాగం 2026 దీపావళికి ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉండగా అధికారిక పోస్టర్లు త్వరలోనే విడుదల కానున్నాయి.






## రామ్‌చరణ్ కోసం రెండు వర్షన్లలో కథ

### దర్శకుడు సుకుమార్ స్పష్టీకరణ



రామ్‌చరణ్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో ఓ సినిమా రానున్న విషయం తెలిసిందే. 'ఆర్సీ 17'గా ఇది ప్రచారంలో ఉంది. ఇటీవల ఈ సినిమా గురించి సుకుమార్ అసిస్టెంట్, దర్శకుడు హుస్సేన్ షా కిరణ్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ చేసిన కామెంట్స్ అభిమానులను గందరగోళానికి గురిచేశాయి. తాజాగా ఆయన తన కామెంట్స్‌పై క్లారిటీ ఇచ్చారు. రామ్ చరణ్ సినిమా కోసం రెండు కథలు రాస్తున్నట్లు హుస్సేన్ షా చెప్పారు. దీంతో కథ ఇంకా ÷నైల్ కాలేదని, సినిమా సెట్స్ పైకి వెళ్లడానికి చాలా సమయం పడుతుందేమోనని మెగా అభిమానులు ఆందోళన చెందారు. తాజాగా ఆ కామెంట్స్‌పై ఆయన క్లారిటీ ఇచ్చారు. రెండు కథలు కాదని.. ఒకే కథ రెండు వెర్షన్‌లు సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. వాటిలో అత్యుత్తమమైన దాన్ని ఎంపిక చేసుకుంటారని ఆయన స్పష్టం చేశారు. ఆర్సీ17 చిత్రానికి సంబంధించిన కథ ఇప్పటికే పూర్తిగా లాక్ అయిందని, సినిమా ఆలస్యం అవుతుందన్న వార్తల్లో వాస్తవం లేదని అన్నారు. 'రంగస్థలం' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత సుకుమార్ - రామ్‌చరణ్ కాంబినేషన్‌లో రానుండడంతో దీనిపై అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం చరణ్ 'పెద్ది'తో బిజీగా ఉన్నారు. బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతోన్న ఈ చిత్రం ఏప్రిల్ 30న విడుదల కానుంది.




## గోపీచంద్ మూవీలో రీతూవర్మ


హీరో గోపీచంద్ మరో ప్రతిష్టాత్మక చిత్రంతో అలరించేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. సంకల్ప్‌రెడ్డి దర్శకత్వంలో ఓ సినిమాలో నటిస్తున్నారు. గోపీచంద్ 33వ చిత్రంగా ఇది ప్రచారంలో ఉంది. భారీ బ్జడెట్‌తో రానున్న ఈ సినిమాలో రీతు వర్మను హీరోయిన్‌గా ఎంపిక చేశారు. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ ఆమె పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో రీతూ 'సత్యవతి' అనే పాత్రలో కనిపించనున్నట్లు తెలిపారు. పోస్టర్‌లో ఆమె లుక్ పవర్‌ఫుల్‌గా, పాత్రకు తగ్గట్టుగా వైవిధ్యంగా కనిపిస్తోంది. 7వ శతాబ్దానికి చెందిన, చరిత్రలో పెద్దగా వెలుగులోకి రాని ఓ యదార్థ సంఘటన నేపథ్యంలో ఈ పీరియడ్ యాక్షన్ డ్రామా తెరకెక్కుతుండటం విశేషం. మరింత సమాచారం, ఇతర నటీనటుల వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని మేకర్స్ తెలిపారు. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.


## సుస్మిత బర్త్‌డే...

## చిరు ఎమోషనల్ పోస్ట్

మెగాస్టార్ చిరంజీవి కేవలం వెండితెరపైనే కాదు, నిజ జీవితంలోనూ ఒక గొప్ప తండ్రిగా తన బాధ్యతలను, ప్రేమని ఎప్పుడూ చాటుకుంటూనే ఉంటారు. తాజాగా తన పెద్ద కుమార్తె, నిర్మాత సుస్మిత కొణిదెల పుట్టినరోజును పురస్కరించుకుని చిరు ఎమోషనల్ నోట్‌ని అభిమానులతో పంచుకున్నాడు. నా వేలు పట్టుకుని నడకలు నేర్చుకున్న ఆ చిన్నారి నుంచి.. ఈరోజు ఎంతో









బాధ్యతాయుతమైన, హుందాతనమున్న స్త్రీగా ఎదిగిన నిన్ను చూస్తుంటే గర్వంగా ఉంది. ఒకప్పుడు తన సినిమాలను చూస్తూ మురిసిపోయిన నా కూతురు, ఈరోజు నా సినిమాకే నిర్మాతగా మారి, తనకు ఒక మెమరబుల్ బ్లాక్‌బస్టర్‌ను అందించడం ఒక తండ్రిగా తనకు దక్కిన అత్యంత ప్రత్యేకమైన గౌరవమని చిరు కొనియాడారు. నా ప్రియమైన హనీ పాపా.. నువ్వు చేసే ప్రతి పనిలోనూ విజయం సాధించాలని, ఎప్పుడూ ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నాను. నీ కీర్తి ఇలాగే వెలుగులీనాలి అంటూ మెగాస్టార్ ఎక్స్ వేదికగా రాసుకోచ్చాడు. ఈ పోస్ట్‌కి చిరంజీవి తన కూతురిని చిన్నప్పుడు ఎత్తుకున్న ఫోటోతో పాటు, ప్రస్తుత ఫోటోను కూడా జత చేశాడు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి.

## దివ్యాంగురాలికి పుష్ప అండ


### జీవితాంతం నెలకు రూ. 7,500 సాయం ప్రకటన



కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలో గత నెల 28న జరిగిన బాణసంచా తయారీ కేంద్రం అగ్నిప్రమాదం అనేక కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపిన సంగతి తెలిసిందే. ఈ ఘోర ప్రమాదంలో తన తండ్రిని కోల్పోయి అనాథగా మిగిలిన మానసిక దివ్యాంగురాలు కడింపల్లి దుర్గ దీనస్థితి సోషల్ మీడియా ద్వారా వెలుగులోకి వచ్చింది. అయితే ఈ హృదయ విదారక గాథపై స్పందించిన టాలీవుడ్ స్టార్ హీరో అల్లు అర్జున్, ఆమెకు అండగా ఉంటానని మాట ఇచ్చారు. దుర్గ పోషణ కోసం తన వంతు సహాయంగా జీవితాంతం ప్రతి నెలా రూ. 7,500 ఆమె బ్యాంకు ఖాతాలో జమ చేయనున్నట్లు అల్లు అర్జున్ ప్రకటించారు. బన్నీ వాసు పర్యవేక్షణలో అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రతినిధులు నేరుగా దుర్గ నివాసానికి వెళ్లి, ఆమె కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు, భవిష్యత్తులోనూ ఆమెకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూస్తామని భరోసా ఇచ్చారు. ఆపదలో ఉన్న ఒక దివ్యాంగురాలికి అండగా నిలిచి అల్లు అర్జున్ తన గొప్ప మనసును చాటుకోవడంతో అభిమానులు మరియు స్థానికులు ఆయనపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

## మార్చి 27న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రానున్న ప్రియదర్శి 'సుయోధన'

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో తనదైన నటనతో అలరిస్తున్న యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'సుయోధన'. ఈ సినిమాకు సంబంధించి తాజాగా మేకర్స్ ఒక ఆసక్తికరమైన అప్‌డేట్‌ను ప్రకటించారు. ఈ చిత్రాన్ని మార్చి 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్లు అధికారికంగా వెల్లడించారు. ఈ సందర్భంగా చిత్ర బృందం విడుదల చేసిన రిలీజ్ డేట్ పోస్టర్ ప్రస్తుతం సినీ సర్కిల్స్‌లో వైరల్ అవుతోంది. ప్రజ్వల లైన్ క్రియేషన్స్ బ్యానర్‌పై బోసుబాబు నిడుమోలు నిర్మిస్తున్న ఈ చిత్రానికి, వై.ఎస్. మాధవ్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాలో ప్రియదర్శి సరసన ద్రిషిక చందర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇక ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా 'డైలాగ్ కింగ్' సాయికుమార్ మరియు సీనియర్ నటి ప్రేమ కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. ఈ సందర్భంగా నిర్మాత బోసుబాబు నిడుమోలు మాట్లాడుతూ, "ఒక మంచి కథ, కథనాలతో అత్యుత్తమ నిర్మాణ




విలువలతో 'సుయోధన' చిత్రాన్ని రూపొందించాము. ప్రియదర్శి, సాయికుమార్ గారి నటన సినిమాకు ప్రాణం పోశాయి. సంగీత దర్శకుడు జై క్రిష్ అందించిన స్వరాలు, రామజోగయ్య శాస్త్రి గారి సాహిత్యం ప్రేక్షకులను తప్పకుండా అలరిస్తాయి. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని మార్చి 27న ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సిద్ధమయ్యాము. త్వరలోనే టీజర్, ట్రైలర్ మరియు పాటలను విడుదల చేస్తాము" అని తెలిపారు.

**చిత్ర బృందం:**

నటీనటులు: ప్రియదర్శి, ద్రిషిక చందర్, సాయి కుమార్, ప్రేమ, విష్ణు (లడ్డు), దేవి ప్రసాద్, రాజశ్రీ నాయర్ తదితరులు. నిర్మాత: బోసుబాబు నిడుమోలు దర్శకత్వం: వై.ఎస్. మాధవ్ రెడ్డి సంగీతం: జై క్రిష్ సినిమాటోగ్రఫీ: కార్తీక్ కొప్పెర ఎడిటింగ్: ఛోటా కె. ప్రసాద్ ఆర్ట్: బ్రహ్మ కడలి సాహిత్యం: రామజోగయ్య శాస్త్రి

# ఇరాన్ యుద్ధ ప్రభావంతో ధరల మోత

**- గ్యాస్ ధరలు పెరగడంతో పెట్రో ధరలపై ఆందోళన**

**- ఇప్పటికిప్పుడు ప్రమాదం లేదని వెల్లడించిన కేంద్రం**




**న్యూఢిల్లీ,మార్చి10( వెలుతురు):**
పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మనదేశ నిత్యావసరాలపై తీవ్ర ప్రభావం చూపించబోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. ముఖ్యంగా పెట్రోల్, గ్యాస్, ఎరువుల దిగుమతులకు ఆటంకం ఏర్పడడంతో, అతి త్వరలోనే వీటి నిల్వలు నిండుకుంటాయని భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇదే సంర్భంలో గ్యాస్ ధరలు పెరిగాయి. అలాగే పెట్రో ధరలు పెరుగాయని అంటున్నారు. వీటి ప్రభావంతో నిత్యాసవరాలు కూడా పెరగక తప్పేలా లేదు. ఈ నేపథ్యంలో కేంద్రం స్పందించింది. ముఖ్యంగా పెట్రోల్ ధరలు పెరుగుతాయనే వార్తలను ఖండించింది. కొంతపాలం పాటు నష్టాలను చమురు కంపెనీలు భరిస్తాయని వెల్లడించింది. రాబోయే 6 నుంచి 8 వారాల వరకు ముడి చమురు, శుద్ధి చేసిన పెట్రోల్ నిల్వలు ఉన్నాయని కేంద్రం వెల్లడించింది. అలాగే ఎల్పీజీ సిలిండర్ల నిల్వలు కూడా ప్రస్తుతానికి సరిపోతాయని పేర్కొంది. అయితే గ్యాస్ సిలిండర్ల బుకింగ్ వ్యవధిని 25 రోజులకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఇంతకు ముందు ఈ వ్యవధి 21 రోజులు ఉండేది. మనదేశంలో సగటున ఒక కుటుంబం ఏడాదికి 7 నుంచి 8 సిలిండర్లను మాత్రమే వినియోగిస్తున్నట్టు కేంద్రం పేర్కొంది. లాగే రాబోయే ఖరీఫ్ సీజన్‌కు సరిపడా ఎరువులు కూడా అందుబాటులో ఉన్నాయని ఫెర్టిలైజర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వెల్లడించింది. ప్రస్తుత భౌగోళిక ఉద్రిక్తతలు, గ్యాస్ సరఫరాలో కోత యూరియా ఉత్పత్తులపై ప్రభావం చూపించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. ప్రస్తుతం 177.31 లక్షల టన్నుల ఎరువులు నిల్వలున్నట్టు తెలిపింది. వాటిల్లో 59.30 లక్షల టన్నుల యూరియా, 25.13 లక్షల టన్నుల డీఏపీ, 55.87 లక్షల టన్నుల ఎన్‌పీకేఎస్ నిల్వలున్నాయని పేర్కొంది.

# ఇంధన ధరలు దిగి వస్తాయి

**- త్వరలోనే ఇరాన్ యుద్ధం ముగుస్తుంది**

**- ట్రంప్ సంచలన ప్రకటన**



**వాషింగ్టన్,మార్చి10( వెలుతురు):**
ఇరాన్‌పై యుద్ధం కొనసాగుతుందని, వెనక్కి తగ్గేది లేదన్న ట్రంప్ కొంత మెత్త బడ్డారు. వెనక్కి తగ్గుతున్నట్లుగా కనిపిస్తున్నారు. ఇరాన్ కూడా గట్టి హెచ్చరికలు చేయడంతోనో ఏమో యుద్ధానికి త్వరలోనే ముగింపు దొరుకుతుందని అన్నారు. ఇరాన్ యుద్ధం త్వరలోనే ముగుస్తుందని, చమురు ధరలు కిందకు దిగి వస్తాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్ విషయంలో తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించడానికి చేరువలో ఉన్నామని, ఇరాన్‌పై దాడిని, మధ్యప్రాచ్యంలోని చెడును వదిలించడానికి అమెరికా చేసిన విహారయాత్రగా ట్రంప్ అభివర్ణించారు. ఆ విహారయాత్ర స్వల్పకాలికంగానే ఉంటుందని తెలిపారు. మియామి గోల్ఫ్ క్లబ్‌లో రిపబ్లికన్ చట్ట సభ్యులతో జరిగిన సమావేశంలో ట్రంప్ ప్రసంగించారు. 'ఇరాన్ యుద్ధం ఈ వారంలోనే ముగుస్తుందా' అనే ప్రశ్నకు ట్రంప్ స్పందిస్తూ.. 'లేదు. కానీ త్వరలోనే ముగుస్తుంది' అని జవాబిచ్చారు. 'మా సైనిక లక్ష్యాన్ని పూర్తి చేసే దిశగా పెద్ద అడుగులు వేస్తున్నాం. ఇరాన్‌లోని బలగాలను పూర్తిగా తుడిచిపెట్టేశాం. అంతర్జాతీయ చమురు సరఫరాకు అంతరాయం కలిగిస్తే ఉపేక్షించేది లేదు. అలా చేస్తే ఇరాన్‌ను పూర్తిగా ధ్వంసం చేస్తాం' అని ట్రంప్ హెచ్చరించారు. మెరికా, ఇజ్రాయెల్‌పై దాడిని పొడిగించేందుకు ఇరాన్‌కు తగినంత సామర్థ్యం లేదు కాబట్టి, యుద్ధం త్వరలోనే ముగిసిపోతుందని ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా-ఇజ్రాయెల్ దాడిలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణించడంతో ఆయన వారసుడిగా మొజ్తాబా ఖమేనీ ఎంపికైనట్టు వార్తలు వస్తున్నాయి. ఇరాన్ నూతన సుప్రీం లీడర్‌గా మొజ్తాబాను ఎంపిక చేయడం పట్ల తాను చాలా నిరాశ చెందానని, అయితే కొత్త సుప్రీం లీడర్‌పై దాడి చేసే ఉద్దేశం తనకు లేదని ట్రంప్ తెలిపారు.

# డ్రైనేజీలో పడి ఊపిరాడక వ్యక్తి మృతి

**కాకినాడ,మార్చి10( వెలుతురు):**
గుర్తు తెలియని వ్యక్తి డ్రైనేజీలో పడి ఊపిరాడక మరణించినట్లు తుని పట్టణ పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తుని సీతారామ పురం వైయస్సార్ విగ్రహం వద్ద ఉన్న డ్రైనేజ్‌లో వ్యక్తి పడి ఊపిరాడక మరణించినట్లు నిర్ధారించారు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకున్నారు. మృతదేహాన్ని తుని ఏరియా ఆసుపత్రిలో భద్రపరిచినట్లు సీఐ తెలిపారు. మృతుడి ఒంటిపై మెరూన్ కలర్ పువ్వులు కలవి ఫుల్ హ్యాండ్ షర్ట్, లైట్ కలర్ జీన్స్ ఫాంట్ ధరించి ఉన్నాడు. వయస్సు 45 నుండి 50 సంవత్సరాల వయస్సు కలిగి ఉన్నాడు. మృతుల ఆచూకీ తెలిసినవారు ఫోన్ నెంబర్స్ .9440796572, 6281500904 సమాచారం ఇవ్వాలని పోలీసులు తెలిపారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# గురుగ్రామ్‌లో ఘోర ప్రమాదం

**- నిర్మాణంలో ఉన్న గోడ కూలి ఏడుగురు మృతి**



**గురుగ్రామ్,మార్చి10( వెలుతురు):**
గురుగ్రామ్‌లో నిర్మాణంలో ఉన్న గోడ కూలడంతో ఏడుగురు మరణించారు. మరో నలుగురు గాయపడినట్లు అధికారులు తెలిపారు. హర్యానాలోని గురుగ్రామ్ సిధ్రావాలి ప్రాంతంలోని సిగేచర్ గ్లోబల్ సొసైటీలో సోమవారం రాత్రి ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు అందించిన వివరాల ప్రకారం.. సోమవారం రాత్రి పెద్ద శబ్దంతో గోడకూలిపోయింది. సుమారు 15మంది కార్మికులు శిథిలాల కింద చిక్కుకుపోయారు. సమాచారం అందిన వెంటనే స్థానిక పోలీసులు, ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యలు చేపట్టాయి. యంత్రాల సాయంతో శిథిలాలను తొలగించారు. గంటపాటు కొనసాగిన సహాయక చర్యల తర్వాత, కార్మికులను బయటకు తీసి సమీపంలోని ఆస్పత్రికి తరలించామని అధికారులు తెలిపారు. ఏడుగరు కార్మికులు మరణించారని వైద్యులు నిర్ధారించాని అన్నారు. తీవ్రంగా గాయపడిన మరో నలుగురు కార్మికులు చికిత్స పొందుతున్నారని అన్నారు. నిర్మాణ సంస్థ అధికారులెవరూ స్పందించలేదని, ఫిర్యాదులు వినలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

# హామీ మేరకు అంగన్‌వాడీలను ఆదుకోవాలి

**- జీతాలు పెంచి వెంటనే అమలు చేయాలి**

**- అంగన్‌వాడీ ప్రతినిధుల డిమాండ్**




**విజయవాడ, మార్చి10( వెలుతురు):**
ఇటీవల అంగన్‌వాడీ ఉద్యోగులు మరోమారు కదం తొక్కారు. వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. అయితే వారి సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రకటించారు. నిజానికి వేతనాలు పెంచుతామని, వారి సమస్యలు పరిష్కరిస్తామని ప్రతిపక్షంలో ఉండగా టిడిపి హామీలు గుప్పించింది. కానీ కూటమి అధికారంలోకి వచ్చాక నిర్బంధం విధించడం దారుణం. శాంతియుతంగా మహా ధర్నా నిర్వహించి, శిబిరంలోనే నిద్రిస్తున్న వెయ్యిమందికిపైగా మహిళల పట్ల అమానుషంగా వ్యవహరించింది. పిన్నులతో గుచ్చడం, తాళ్లు వేసి, ముసుగుగుడ్డ కప్పి బలవంతంగా వ్యానుల్లో కుక్కడం, బ్యాగులు, సెల్‌ఫోన్లు సైతం తీసుకోనీయకపోవడం, అరెస్టు చేసి వంద కిలోమీటర్లకు పైగా దూరంలోని ప్రాంతాలకు తరలించడం చూశాం. దీనిపై సిఎం చంద్రబాబు ఎక్కడా కనీసం విచారం ప్రకటించలేదు. అంగన్‌వాడీ ఉద్యోగుల నియామకంలో కాంట్రాక్టర్లు, ఏజెంట్లు వంటి మధ్యవర్తులెవరూ ఉండరు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రెగ్యులర్ ఉద్యోగుల్లో చిట్టచివర ఉన్న వారికి చెల్లించే కనీస వేతనం, డిఎ, ఇతర అలవెన్సులు కలిపి రూ.26 వేలు ఇవ్వాలి. కార్మికులకు పిఎఫ్, ఇఎస్‌ఐ, పెన్షన్ అమలు చేయడం ప్రభుత్వ బాధ్యత. ఇవేవీ వారికి అమలు చేయడం లేదు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే వేతనం కంటే వెయ్యి రూపాయలు అదనంగా ఇస్తామని నాటి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం మాటమార్చి, అంగన్‌వాడీ ఉద్యమంపై ఎస్మా ప్రయోగించి అప్రతిష్ట పాలైంది. 42 రోజుల సమ్మె అనంతరం సమస్యలపై ఒప్పందం చేసుకుంది. నాటి ఉద్యమానికి మద్దతు ప్రకటించి, మెరుగైన వేతనాలిస్తామని ఊరూవాడా శిబిరాల్లో ప్రకటించిన టిడిపి కూటమి నేతలు ఇప్పటికైనా మాట నిలబెట్టుకోవాలి. చట్టసభా వేదికగా మంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతున్నారు. 2024 జూన్ నుంచి వేతనం పెంచుతామని గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాన్ని సైతం కూటమి ప్రభుత్వం అమలు చేయలేదు. తెలంగాణలో రూ.2,150 అధిక వేతనం ఇస్తున్నారు. మరో రూ.5 వేలు పెంచుతామని ఆ రాష్ట్ర మంత్రి ప్రకటించారు. చాలా రాష్టాల్లో ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారు. ఏడేళ్లుగా వేతనాలు పెరగకపోవడం, ధరలు విపరీతంగా పెరగడంతో జీవనం దుర్భరంగా మారడం, అధికారంలోకి వచ్చి 22 నెలలైన తరువాత కూడా సర్కారులో చలనం లేకపోవడం వల్లే మహాధర్నాకు దిగామరి అంగన్‌వాడీలు అన్నారు. పిల్లలకు, బాలింతలకు, గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందించడం, చిన్నారులకు ప్రీప్రైమరీ విద్యను అందించడం, ప్రభుత్వ పథకాలన్నీ క్షేత్రస్థాయిలో అమలు చేస్తున్న అంగన్‌వాడీలను నిర్లక్ష్యం చేయడం తగదు. ఉమ్మడి ఎపిలో గుర్రాలతో తొక్కించి అప్రతిష్టను మూటగట్టుకున్న గత అనుభవాన్ని టిడిపి కూటమి ప్రభుత్వం మరచిపోరాదు. కార్మికులను, కష్టజీవులను అణచివేయాలని చూస్తే ఉద్యమాలు ఎగసిపడతాయన్నది గుర్తించాలని అంగన్‌వాడీ ప్రతినిధులు అన్నారు.

# భూ ఆక్రమణలపై పిడి యాక్ట్ ఏమయ్యింది

**- దురాక్రమణదారులపై దమ్ముంటే చర్య తీసుకోవాలి**

**- గీతం వర్సిటీ భూ ఆక్రమణలపై చర్యలు తీసుకోవాల్సిందే**

**- సిపిఎం కార్యదర్శి శ్రీనివాసరావు డిమాండ్**



**విజయవాడ, మార్చి10( వెలుతురు):**
అతి పెద్ద భూ దురాక్రణదారు ప్రభుత్వమేనని సిపిఎం విమర్శించింది. ప్రభుత్వ, పేదల భూములాక్రమించిన పెత్తందారులపై చర్యలు తీసుకోవాలని సిపిఐ(యం) డిమాండ్ చేసింది. దీనికి సంబంధించి మంగళవారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఓ ప్రకటనను విడుదల చేశారు. భూ అక్రమాలకు పాల్పడితే పీడీ యాక్ట్ పెడతామని హెచ్చరించిన ముఖ్యమంత్రి భూ దురాక్రమణలకు పాల్పడిన పెత్తందార్లు, కార్పొరేట్లు, ప్రజా ప్రతినిధులపై చర్య తీసుకొని తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నదన్నారు. ' మీ భూమి మీ హక్కు అంటున్న చంద్రబాబు నాయుడు గారు ఆచరణలో 'మీ భూమి మా హక్కు ' అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. అవసరం వున్నా లేకున్నా అభివృద్ధి జపం చేస్తూ వేలాది ఎకరాలను రైతుల నుండి వారి ఇష్టా ఇష్టాలతో నిమిత్తం లేకుండా సర్కార్ బలవంతంగా గుంజుకుంటున్నదని ధ్వజమెత్తారు. ప్రశ్నించిన వారిపై పీడీ యాక్ట్ పెడుతున్నారని అన్నారు. తప్పుడు కేసులు బనాయిస్తున్నారని చెప్పారు. రైతులను, కూలీలను, ఉత్పత్తిదారులను బెదిరిస్తున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వానికి ధైర్యం ఉంటే ? ఈ నిరంకుశ పద్ధతులకు స్వస్తి చెప్పి దురాక్రమణకు పాల్పడుతున్న బడా వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరారు. విశాఖ గీతం యూనివర్సిటీ యాజమాన్యం ప్రభుత్వ భూమిని కబ్జా చేసినా ఏమి చర్యలు తీసుకున్నారు ? అని ప్రశ్నించారు. కానీ రైతుల భూముల కోసం పోరాడుతున్న అప్పలరాజును పిడియాక్టు కింద జైలుకు పంపించిన ఘనత చంద్రబాబు ప్రభుత్వానిది అని మండిపడ్డారు. ఇలాంటివి చాలా ఉదారణలున్నాయని తెలిపారు. పరిశ్రమలు పెట్టి ఉపాధి కల్పిస్తామని నమ్మబలికి ఏళ్ళు గడుస్తున్నా పరిశ్రమలు పెట్టకుండా భూములను తాకట్టు పెట్టి బ్యాంకు రుణాలు తీసుకొని ఎగ్గొట్టినవారు, పరిశ్రమలు పెట్టకుండా రియల్ ఎస్టేటుకు మళ్లించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నదన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతర భూస్వాములు అధికారులతో కుమ్మక్కై అక్రమంగా భూములు తమ స్వాధీనంలో పెట్టుకున్నారని ఆరోపించారు. గిరిజన పేదలకు న్యాయం దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నలభై యాభై సంవత్సరాలుగా దళితులు తదితర నిరుపేదలు సాగు చేసుకుంటున్న అసైన్డ్ భూములను పెత్తందార్లు లాగేసుకున్నారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వం పేదల భూ హక్కులను గుర్తించడం లేదు అని చెప్పారు. రొయ్యలు, చేపల చెరువులకు బినామీగా అసైన్డ్ భూములు మారిపోయాయన్నారు. దీర్ఘకాలంగా 22 ఏ కింద పేద, మధ్య తరగతి రైతుల భూములను వివాదంగా మార్చిన వాటిపై అధికారుల చుట్టూ కాళ్లరిగేటట్లు తిరుగుతున్నా పరిష్కారం కావడం లేదని వివరించారు. ఏడాదిలోగా పరిష్కరిస్తామని వాగ్దానం చేసిన చంద్రబాబు ప్రభుత్వం రెండేండ్లయినా పరిష్కరించడంలో విఫలమైందని, ఇప్పుడు మళ్లీ ఇంకో సంవత్సరం అంటున్నారు? దీనికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి జూన్‌లోగా పరిష్కరించాలని సిపిఐ(యం) కోరుతున్నదని వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# విజయవాడ హైవేపై ప్రమాదంలో ప్రమాదం

**- ఆగివున్న వాహనాలను ఢీకొన్న లారీ**

**- ఇద్దరు డ్రైవర్ల దుర్మరణం..క్లీనరర్‌కు గాయాలు**

**నల్గొండ, మార్చి10( వెలుతురు):**
నార్కట్‌పల్లి వద్ద హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఓవర్‌టేక్ చేస్తున్న సమయంలో బస్సు, లారీ ఢీకొన్నాయి. దీంతో రోడ్డు పక్కన వాహనాలను ఆపి మాట్లాడుకుంటుండగా.. మరో లారీ వచ్చి ఆగివున్న లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు బస్సు డ్రైవర్లు అక్కడికక్కడే మృతిచెందగా.. బస్సు క్లీనర్ తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం తెల్లవారుజామున సుమారు 2.30 గంటల ప్రాంతంలో కాకినాడ వైపు వెళ్తున్న మోజో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, రాజమండ్రి వైపు వెళు న్న లారీని ఓవర్‌టేక్ చేసే క్రమంలో ఒకదానికొకటి స్వల్పంగా తగిలాయి. దీంతో రెండు వాహనాల డ్రైవర్లు పక్కన ఆపి మాట్లాడుకుంటున్నారు. అది గమనించిన మరో ట్రావెల్ బస్సు కూడా అక్కడ ఆపారు. ఆ బస్సు డ్రైవర్లు శ్రీనివాస్, బంగారయ్య వచ్చి గొడవ గురించి చర్చించారు. ఇంతలో హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వస్తున్న లారీ.. అతివేగంతో దూసుకొచ్చి ఆపివున్న లారీని ఢీకొట్టింది. దీంతో నలుగురు వ్యక్తులు రెండు లారీల మధ్య నలిగిపోయారు. ఈ ఘటనలో రెండో బస్సు డ్రైవర్లు శ్రీనివాస్, బంగారయ్య అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మొదటి బస్సు క్లీనర్ సురేశ్ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటన ప్రమాదం గురించి




సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. బస్సు డ్రైవర్ల మృతదేహాలను నల్గొండ ప్రభుత్వ ఆస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. క్షతగాత్రులను చికిత్స కోసం తరలించారు. ఇక మూడు వాహనాలను పోలీసులు స్టేషన్‌కు తరలించి, రహదారిపై ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

# కన్నబిట్టను అమ్ముకున్న దంపతులు

**- కామారెడ్డికి చెందిన దంపతుల కొనుగోలు**

**- ఆరా తీయడంతో వెలుగులోకి అమ్మకం వ్యవహారం**

**మెదక్, మార్చి10( వెలుతురు):**
జిల్లాలో దారుణం జరిగింది. డబ్బుల కోసం పుట్టిన వారం రోజులకే కన్న కొడుకును తల్లిదండ్రులు అమ్ముకున్నారు. హవేలీఘనాపూర్ మండలం లింగసానిపల్లి తండాకు చెందిన ఓ గిరిజన మహిళ గత నెల 10వ తేదీన పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. అయితే డబ్బులు అవసరం కావడంతో వారం రోజులకే ఆ బిడ్డను కామారెడ్డి జిల్లాక చెందిన దంపతులకు అమ్మేశారు. అయితే, అంగన్‌వాడీ కేంద్రం నుంచి గుడ్లు, ఆహారం తీసుకోవడానికి గిరిజన మహిళ వెళ్లకపోవడంతో ఆరా తీసేందుకు అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు వారింటికి వెళ్లింది. అయితే ఇంటికి తాళం వేసి ఉండటంతో అనుమానం వచ్చి ఐసీడీఎస్ అధికారులకు ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలో విచారణ చేపట్టిన ఐసీడీఎస్ అధికారులు.. సదరు గిరిజన దంపతులను వేరే గ్రామంలో గుర్తించారు. వారిని పట్టుకుని బిడ్డ ఏదని ప్రశ్నించగా.. కామారెడ్డికి చెందిన దంపతులకు బిడ్డను రూ.1.7 లక్షలకు అమ్మేసినట్లు వెల్లడించారు. దీంతో వారిని తీసుకెళ్లి హవేలీఘనాపూర్ పోలీసులకు అప్పగించారు.

# భారీగా సోలార్ ఉత్పత్తికి సింగరేణి ప్రణాళికలు

**అదిలాబాద్, మార్చి10( వెలుతురు):**
పర్యావరణహిత గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిలో భాగంగా సింగరేణి సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. కార్మికుల నివాస గృహాలపై రూఫ్ టాప్ సౌర ఫలకాలను ఏర్పాటు చేయాలని డిసైడ్ అయింది. ఈ మేరకు సంస్థ ఏర్పాట్లు చేస్తోంది. సుమారు రూ. 65 కోట్ల వ్యయంతో 15 వేల కిలోవాట్ల విద్యుత్ ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకుంది. దీనివల్ల సంస్థపై ప్రతి నెలా పడుతున్న రూ. 50-60 కోట్ల విద్యుత్ బిల్లుల భారం కొంత మేర తగ్గనుంది.సింగరేణి సంస్థ గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిలో భాగంగా కీలక నిర్ణయం తీసుకుంది. తాజాగా సింగరేణి ఏరియాల్లోని కార్మికుల నివాస గృహాలపై సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేసి విద్యుత్తు ఉత్పత్తి చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇందుకోసం అనువైన నివాస గృహాలను గుర్తించేందుకు ఆరు నెలల క్రితమే సింగరేణి అధికారులు సర్వే నిర్వహించారు. ఎక్కడైతే చెట్లు, నీళ్ల ట్యాంకులు లేకుండా ఖాళీగా నివాస గృహాలు ఉన్నాయో.. వాటిపై ఈ ప్యానళ్లు ఏర్పాటు చేసి సోలార్ విద్యుత్తు ఉత్పత్తి చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇందులో భాగంగా సింగరేణి యాజమాన్యం గతేడాది డిసెంబర్‌లో ఓ సంస్థతో అగ్రిమెంట్ సైతం కుదుర్చుకుంది. పదేళ్లపాటు ఈ సంస్థనే కార్మికుల ఇళ్లపై సోలార్ నిర్వహణ బాధ్యత చేపట్టనుంది.సింగరేణి క్వార్టర్లలో కార్మికుల గృహ విద్యుత్తు వినియోగానికి ప్రస్తుతం నెలకు సుమారుగా రూ.50 నుంచి 60 కోట్ల మేర చెల్లిస్తోంది. రూఫ్ టాప్ సౌర విద్యుత్తుతో సింగరేణికి ఆ భారం చాలా వరకు తగ్గనుంది. అన్ని ఏరియాల వ్యాప్తంగా 15 వేల కిలోవాట్ల మేర సౌర విద్యుత్తును ఉత్పత్తి చేయాలని సంస్థ టార్గెట్‌గా పెట్టుకుంది. ఇందు కోసం రూ.65 కోట్ల ఖర్చు చేయనుంది. ఉద్యోగుల గృహాలకు వినియోగించగా మిగిలిన మొత్తాన్ని గ్రిడ్‌కి అనుసంధానించనున్నారు. ఈ మేరకు 800 మెగావాట్ల సౌర విద్యుత్తు ఉత్పత్తే లక్ష్యంగా ఇప్పటికే పలు ప్లాంట్లను ఏర్పాటు చేశారు. ఈ ప్లా?ంట్ల ద్వారా ప్రస్తుతానికి 500 మెగావాట్ల వరకు లక్ష్యాన్ని సాధించింది. రూఫ్‌టాప్ సౌర విద్యుత్తు పనులు త్వరలో ప్రారంభం అవుతాయని మణుగూరు వర్క్‌షాపు డీజీఎం శ్రీకాంత్ తెలిపారు. సౌర ఫలకలు ఏర్పాటు చేసేందుకు అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నామని అన్నారు.కాగా, సింగరేణి సంస్థ చేపట్టిన ఈ రూఫ్ టాప్ సౌర విద్యుత్ ప్రాజెక్టు వల్ల బహుళ ప్రయోజనాలు ఉన్నాయని పర్యావరణ నిపుణులు చెబుతున్నారు. ప్రధానంగా.. ప్రతి నెలా కార్మికుల గృహ విద్యుత్ వినియోగం కోసం సంస్థ వెచ్చిస్తున్న రూ. 50 నుంచి 60 కోట్ల భారం గణనీయంగా తగ్గుతుందని చెబుతున్నారు. 15 వేల కిలోవాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు ద్వారా సంస్థకు దీర్ఘకాలికంగా ఆర్థిక పొదుపు చేకూరుతుందని అంటున్నారు. పర్యావరణ పరంగా చూస్తే.. బొగ్గు ఆధారిత విద్యుత్తుపై ఆధారపడటం తగ్గి, కార్బన్ ఉద్గారాలు తగ్గుతాయని..ఇది గ్రీన్ ఎనర్జీ లక్ష్యానికి దోహదపడుతుందని వెల్లడిస్తున్నారు. గృహ అవసరాలకు పోగా మిగిలిన విద్యుత్తును గ్రిడ్‌కు అనుసంధానించడం ద్వారా అదనపు శక్తి వనరుగా మారుతుందని చెబుతున్నారు. ఇది సంస్థ ఆర్థికాభివృద్ధికే కాకుండా.. సింగరేణిని పర్యావరణ హితమైన తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తుందని అంటున్నారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com